







నూతన సంవత్సర వేడుకలను ఆదివారం రాత్రి జనం సంబరంగా జరుపుకున్నారు. రోడ్ల మీద, హోటళ్లలో, వివిధ సెంటర్ల వద్ద అర్ధరాత్రి 12 గంటలకు హ్యాపీ న్యూయర్ సందర్భంగా కేకలను కట్ చేశారు. కాకినాడలో సందడి దృశ్యాలివి...

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16

సోమవారం 1 జనవరి 2018



10న జిల్లాకు సీఎం రాక

- కాకినాడలో టీడీపీ జిల్లా కార్యాలయం ప్రారంభం
- సీహెచ్ గున్నేపల్లిలో జన్మభూమి

- 3లో

చెట్టును ఢీకొన్న బైక్

- ఇద్దరు యువకుల మృతి
- మరొకరికి తీవ్ర గాయాలు
- మల్లేపల్లిలో విషాదం

- 7లో

కొత్త సంవత్సరం కొత్త నిర్ణయాలు

- అభిప్రాయ మాలిక

- 2లో

గెలవాలి.. ఈసారి గెలిచితీరాలి! బావుండాలి.. హ్యాపీగా గడపాలి!! మారాలి.. కొన్ని వదిలించుకోవాలి!!!

..కొత్త కేలండర్ చూడగానే మదిలో మెదిలే ఆలోచనలివి. కొత్త డైరీ తెరవగానే మొదటిగా రాసే అక్షరాలివి. న్యూఇయర్ వచ్చిందంటే మనమంతా ఆశావాదంతో ఆహ్వానిస్తాం. గడిచిన ఏడాది జ్ఞాపకాలను తలచుకుంటాం. మంచి చెడులను బేరీజు వేస్తాం. బావుంటే గుడ్ అనుకుంటాం. బాగాలేకపోతే గుడ్‌బై అంటూ నమస్కారం పెడతాం. అప్పుడు కొత్త ఏడాది ఆశలతో ఊరిస్తుంది. సంతోషంగా అడుగుపెడితే ఏడాదంతా ఉత్సాహంగా ఉంటుందని పండగ చేసుకుంటాం. జీవితం పండగలా ఉండాలంటే.. ఆరంభం అదిరిపోవాలి. ఇది ఓ నమ్మకం. 2018 జనవరి ఒకటి.. మనకొక శుభారంభం. ఈ శుభవేళ.. ఆనందమయ జీవితం కోసం ఇలా ఆలోచిస్తే బాగుంటుందేమో..!!!

'కొత్త' జీవితం!



- మంచి సంకల్పంతో స్వాగతం చెబుదాం..
- లక్ష్యాలు నిర్దేశించుకుందాం
- చెడును వదిలేద్దాం.. మంచిని పెంచుదాం..



దేవీచౌక్ (రాజమహేంద్రవరం)

ఆంగ్ల నూతన సంవత్సరానికి మంచి సంకల్పంతో స్వాగతం చెబుదాం... ఈ ఏడాది ఇలా చేయాలి... అలా చేయాలి... అని అనుకుని వదిలేయకుండా వచ్చే ఏడాదికి మేము ఇది చేశాం అని చూపించాలి. అంటే దృఢమైన నిర్ణయం తీసుకోవాల్సిందే. అదెలా ఉండాలంటే మరింత మందికి స్ఫూర్తి కావాలి. అందుకు మనకు మనం ఆలోచించుకోవాలి. మన మనసును చదువుకోవాలి. గతం నేర్పిన పాఠాల నుంచి చేర్చుకున్నది బయటకు తీయాలి. ఏది వదిలేయాలి. ఏది అలవాటు చేసుకోవాలి. జీవిత మార్గం ఎలా ఉండాలి... అనేవి పరిగణలోకి తీసుకోండి. అన్నీ ఒకేసారి చేసేద్దాం అని కాకుండా ఒక్క నిర్ణయమైనా కఠినంగా అమలుచేయాలి అనే దృక్పథంతో ఒకే అడుగుతో మొదలు పెట్టండి. అదే జీవన పరుగుకు ఆసరా అవుతుంది. కొత్త ఏడాదికి నిజమైన నూతన కాంతులతో వెల్‌కం చెప్పండి.

- **సోషల్ మీడియా మాయ నుంచి బయటపడదాం...**

ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్... వీటిని తెలియనివారు ఉండరు. అవి జీవితంలోకి - మిగతా 15లో



పదేళ్లుగా.. సాగుతూనే..

- అక్కరకు రాని ఆధునికీకరణ
- సాగునీటి వ్యవస్థ ఇంకా అస్తవ్యస్థమే
- జిల్లాలో రూ.కోట్లలో పనుల పెండింగ్

పి.గన్నవరం, డిసెంబర్ 31 : ఉభయగోదావరి జిల్లాల్లో సాగునీటి వ్యవస్థ ఏర్పడిన 130 ఏళ్లు కావస్తోంది. కాటన్ హయాంలో కట్టిన కట్టడాలు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుతున్నాయి. దీంతో వాటిస్థానే నూతన కట్టడాలు ఏర్పాటు చేయడంతోపాటు సాగునీటి వ్యవస్థను మరింత ఆధునికీకరించే దిశగా 2007లో ప్రపంచబ్యాంకు ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి సుమారు రూ.3,361 కోట్ల ఆధునికీకరణ నిధులను విడుదల చేసింది. మన జిల్లాకు సంబంధించి రూ.1,697 కోట్లను కేటాయించింది. కానీ ఇప్పటివరకూ రూ.1200 కోట్ల విలువైన పనులు మాత్రమే అభివృద్ధి జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా 2016-17కు సంబంధించి 373 పనులకుగాను రూ.170 కోట్లు విడుదలైనట్టు వెల్లడించారు. వీటిలో 150 పనులకు టెండర్లు ఖరారైనట్టు, మరో 20 పనులు టెండర్ దశలో - మిగతా 15లో

సమాచారం

చికెన్ ధరలు

వెన్‌కాబ్(రూ.)

ఫారం	89
రిటైల్	104
విత్‌స్కిన్	146
స్కిన్‌లెస్	172

నెక్..

కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.65
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.65

విమానాశ్రయ సమాచారం



● జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయలుదేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయలుదేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● స్పైస్‌జెట్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది.
రెండోది: మధురపూడి నుంచి 4.15గంటలకు చెన్నై బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

అన్నవరం సమాచారం



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో ఆదివారం 696 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.9లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.62,000 విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

సత్రంవివరం	గదులు	ఖాళీలు
సీతారామసత్రం	**93**	**19**
ఓల్డ్‌సీసీ	**47**	**11**
న్యూసీసీ	**47**	**8**
ప్రకాశ్ సదన్	**86**	**14**
ఎస్‌జీహెచ్	**59**	**20**
హరిహరసదన్	**140**	**77**
సత్యనికేతన్	**60**	**30**
వనదుర్గ	**12**	**5**

- అన్నవరం

అంతర్వేది సమాచారం



శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదానానికి ఆదివారం 1222మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.1,41,399 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.36,288 వచ్చినట్టు ఆలయ ఇన్‌చార్జి సహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

-అంతర్వేది

కొత్త సంవత్సరం నిర్ణయాలు

కొత్త ఏడాది కొత్త ఆశలు కలిగిస్తోంది. జిల్లాలో విభిన్నవర్గాల ప్రజలు నూతన సంవత్సరం సందర్భంగా కొత్త నిర్ణయాలు తీసుకుని వాటికి కట్టుబడి ఉంటామంటున్నారు. వారి అభిప్రాయాలు..



ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తాం



దివాన్‌చెరువు: సమాజంలో ప్రస్తుతం మితిమీరుతున్న ఆత్మహత్యలు నివారణకు నా వంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నా. ఇందులో భాగంగా స్నేహితులతో కలసి ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి పాఠశాలలకు వెళ్లి చిన్నారులను చైతన్యపరచాలన్న ఆలోచన ఉంది. ప్రస్తుతం ఫోను వినియోగంలో పడి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. అందువల్ల మొబైల్ ఫోను ద్వారా ఆరోగ్య చిట్కాలు తెలుపుతాను.

-ముమ్మిడి సాయి పద్మిని, రాజమహేంద్రవరం

జంక్‌ఫుడ్స్ వద్దని ప్రచారం చేస్తా



అమలాపురం టౌన్: రోడ్లపక్కన జంక్‌ఫుడ్స్‌తో పొంచి ఉన్న ప్రమాదాలపై సహచర విద్యార్థుల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కొత్తగా నిర్ణయించుకున్నా. జంక్‌ఫుడ్స్‌తో తోటి విద్యార్థులే అనారోగ్యాల బారినపడ్డారు. భవిష్యత్‌లో ఎవరూ అనారోగ్యానికి గురి కాకుండా ఉండేలా ఇంటివంటే ముద్దు.. జంక్‌ఫుడ్స్ వద్దు.. అంటూ కొత్త సంవత్సరంలో ప్రచారం చేసి కొందరి ఆరోగ్యాలైనా కాపాడాలని నిర్ణయించుకున్నా.

-సీహెచ్ మోహనకృష్ణ, విద్యార్థి, అమలాపురం

ఔషధ మొక్కల పెంపకంపై దృష్టి సారిస్తా



దివాన్‌చెరువు: సమాజానికి ప్రయోజనం చేకూర్చేలా ఔషధ మొక్కలు పెంపకంపై దృష్టి సారిస్తా. ఉపయోగం లేని పిచ్చిమొక్కలను గుర్తించి వాటి పక్కనే ఇవి నాటుతాం. ఈ మొక్కలు పెరిగి పెద్దయ్యాక పిచ్చి మొక్కలు తొలగిస్తాం. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల సంఖ్య తగ్గించేందుకు మిత్రులతో కలసి కృషి చేస్తా.

-అడ్డా హరిప్రియా ఉమాభారతి, రాజమహేంద్రవరం

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఉంది



దివాన్‌చెరువు: నూతన సంవత్సరంలో విశ్వ విద్యాలయం తరపున జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొని రాణించాలని లక్ష్యం. ఇందుకోసం ఇప్పటినుంచే కృషి ప్రారంభించా. క్రీడలు ఎక్కువగా ఆడుతున్నాను. విశ్వ విద్యాలయ క్రీడా బృందాలు ఎంపికలు జరుగుతున్నాయి. ఈ ఏడాది ఆ బృందంలో ఎంపికై వచ్చే ఏడాది బాస్కెట్‌బాల్, వాలీబాల్ ఆటల్లో సౌత్ జోన్‌లో ఆడాలని నిర్ణయించా.

-చల్లా రత్నబిషేక్

మహిళలకు అత్యధిక సమయం కేటాయిస్తా



తొండంగి అర్బన్: కొత్తసంవత్సరంలో మహిళలకు అత్యధిక సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నాను. ఇన్నాళ్లూ ఎంపీపీగా మహిళనై ఉండి కూడా మహిళలను నిర్లక్ష్యం చేశానని భావిస్తున్నాను. ఇకపై నా వ్యవహారశైలిని పూర్తిగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాను. కొత్తసంవత్సరంలో నేను చేయబోయే సరికొత్త ఆలోచన ఇదే.

-చిట్టిమూరి సంధ్యరాజశేఖర్, ఎంపీపీ, తొండంగి మండలం

మాంసాహారం మానేస్తున్నాను..



తొండంగి అర్బన్: కొత్తసంవత్సరంలో చేయలేనివి చెప్పదల్చుకోలేదు. అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యుడిగా దేవుడి సేవకోసం కొత్తసంవత్సరం నుంచి మాంసాహారం మానేయాలని నిర్ణయించుకున్నాను. పదవీకాలం మొత్తం మాంసాహారం ముట్టకుండా సత్యదేవుని సేవలో తరించాలని ధృఢసంకల్పంతో ఉన్నాను. దీన్ని ఇప్పట్నుంచే ఆచరణలో పెడుతున్నాను. కొత్త సంవత్సరంలో నా సరికొత్త నిర్ణయం ఇదే.

-యడ్ల బేతాళుడు, అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యుడు, తొండంగి

స్వచ్ఛభారత్‌లో భాగస్వామినవుతా..



అమలాపురం టౌన్: సమాజంలో మార్పు విద్యార్థులతోనే ప్రారంభం కావాలి. స్వచ్ఛభారత్ సాధనలో భాగస్వామిని కావాలని కొత్త సంవత్సరంలో తీసుకున్న నిర్ణయాన్ని అమలుచేస్తా. విద్యార్థుల్లో స్వచ్ఛభారత్‌పై చైతన్యస్ఫూర్తిని నింపేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నా. వాటిని 1నుంచి అమలు చేయనున్నా.

-సునంద, విద్యార్థిని, అమలాపురం

గోల్డ్ మెడల్ సాధించడమే లక్ష్యం



అమలాపురం టౌన్: అంతర్జాతీయ వేదికలపై బ్యాడ్మింటన్ పోటీల్లో పలు మెడల్స్ సాధించా. కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశలతో ఒలింపిక్స్‌లో గోల్డుమెడల్ సాధించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నా. కొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో విజయమే లక్ష్యంగా శ్రమించేందుకు నిర్ణయించుకున్నా. ఏ క్రీడాకారుడైనా అత్యుత్తమ క్రీడావేదికగా భావించే ఒలింపిక్స్ పోటీల్లో మెడల్ కొడితే ఆ మజాయే వేరు.

-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, అమలాపురం

కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటా



అన్నవరం: నేను మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిని. తల్లిదండ్రులు పేదరికంతోనే నన్ను చది వించారు. నాకున్న విద్యార్హతకు ఉద్యోగం రాకపోయినా కొత్త సంవత్సరంలో స్వయం ఉపాధితో నూతనంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటా. ఎంతో కష్టపడి పెంచి పెద్ద చేసిన నా తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడానికి 2018లో కొత్తగా వ్యాపారం ఆలోచించడానికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాను.

-సూతపల్లి అర్జున్, అన్నవరం

సామాజిక మాధ్యమాల్లో మంచిని స్వీకరిస్తా



అమలాపురం టౌన్: ఇంటర్నెట్, ఇతర సామాజిక మాధ్యమాల్లో మంచినే వినియోగించుకునేందుకు కొత్త సంవత్సరంలో కొత్తగా తీసుకున్న నిర్ణయం. సామాజిక మాధ్యమాలను వినియోగించుకుని చదువుతోపాటు కొత్త సంవత్సరంలో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నా.

-బీవీ రమ్యశ్రీ, భట్లపాలెం,
బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని

కొత్త సంవత్సరంలో యోగా ప్రారంభిస్తా



అమలాపురం టౌన్: చదువులో పడి శారీరక వ్యాయామానికి దూరమైపోతున్నాం. కొత్త సంవత్సరం నుంచి జిమ్‌లు వంటి చోట్లకు వెళ్లలేకపోయినా ఆరోగ్యానికి సంబంధించిన ఎక్సర్‌సైజ్ లు చేయాలని నిర్ణయించుకున్నా. ఇప్పటికే కళాశాలలో యోగా, మెడిటేషన్‌పై ఇచ్చిన శిక్షణలతో జనవరి 1నుంచి ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగా చేయాలని నిర్ణయించుకున్నా.

-మరువాడ సూర్యఇందు, ఇంజనీరింగ్
విద్యార్థిని, అమలాపురం

టీవీ సీరియల్స్ చూడొద్దని ప్రచారం చేస్తా



అమలాపురం టౌన్: ఆధునిక మహిళలు ఎందరో టీవీ సీరియల్స్‌కు బానిసలై పోతున్నారు. ఇది మంచి పరిణామం కాదు. సీరియల్స్‌లో పడిపోయి పిల్లలను నిర్లక్ష్యం చేస్తే వారి బంగారు భవిష్యత్ దెబ్బతింటుంది. ఇప్పటికే నాతో చదువుకున్న సహచరులందరికీ సీరియల్స్ చూడొద్దని చెప్పా. కొత్త సంవత్సరంలో మహిళలందరికీ తెలిసేలా ప్రచారం చేసేందుకు నిర్ణయించుకున్నా. ఇందుకోసం సహచర మిత్రుల సహకారం తీసుకుంటున్నా.

-పి.ఎల్లారి, గృహిణి, అమలాపురం

జాతీయస్థాయి క్రీడాకారుడిగా రాణిస్తా



అమలాపురం టౌన్: కొత్త సంవత్సరంలో జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కింది. జనవరి 4నుంచి హర్యానాలోని రోహతక్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటున్నా. కొత్త సంవత్సరంలో జాతీయస్థాయి క్రీడాకారునికి క్రీడాపోటీల్లో విజేతగా నిలవాలన్నదే లక్ష్యం. షటిల్ బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయి క్రీడాకారునిగా గుర్తింపు పొందాలని నిర్ణయించుకున్నా.

-జైసాయిసునీల్, షటిల్ బ్యాడ్మింటన్
క్రీడాకారుడు, అమలాపురం

సమాచారం

4న మత్స్యకారుల జిల్లా కలెక్టరేట్ల ముట్టడి



కోడ వెంకటరమణ

తొండంగి అర్బన్ డిసెంబరు 31: జనవరి 4న మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు జిల్లా కలెక్టరేటన్లు ముట్టడించాలని నిర్ణయించినట్లు జాతీయ మత్స్యకారుల హక్కుల పరిరక్షణ సమితి చైర్మన్ కోడ వెంకటరమణ తెలిపారు. ఆదివారం జరిగిన జిల్లా మత్స్యకారుల సంఘాల సమావేశంలో తామంతా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. మత్స్యకారులను ఎస్టీల జాబితాలో చేర్చాలని ఎంతో కాలంగా పోరాడుతున్నామన్నారు. తమ డిమాండ్లను పక్కనబెట్టి ఇటీవల కొన్ని వర్గాల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమన్నారు. గతనెలలో జరిగిన సమావేశంలో డిసెంబరు 25న కలెక్టరేట్లను ముట్టడించాలని నిర్ణయించినప్పటికీ తదుపరి వాయిదా వేశామన్నారు. తమను ఎస్టీల జాబితాలో చేర్చడమే తమకు ముఖ్యమన్నారు. దీనిపై శ్రీకాకుళంలో గత కొన్ని రోజులుగా మత్స్యకారులు రిలేదీక్షలు చేస్తున్నారన్నారు. వారికి మత్స్యకారులంతా సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు. సూరాడ రాంబాబు, రమణ, చవ్వాకుల దేవుడు, చొక్కా గోవిందు, మడదా పరమేషు, హేమంత్ కుమార్, గంగిరి అడివయ్య, సత్యం, గోసల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

10న జిల్లాకు సీఎం రాక

కాకినాడలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

ముమ్మిడివరంలో జన్మభూమి

రాజమహేంద్రవరం, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు జనవరి 10న జిల్లాకు రానున్నారు. ఈనెల 2వతేదీనుంచి 11వరకూ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆయన ముమ్మిడివరంలో పాల్గొంటారు. కాకినాడలో నిర్మించిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని కూడా ఆయన ప్రారంభిస్తారు. ఇంకా కార్యక్రమాలేమైనా ఏర్పాటు చేయాలా లేదా అనే విషయం మీద జిల్లా యంత్రాంగం చర్చిస్తోంది. ఇక ఎన్నికల సీజన్ మొదలు. మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు ఒకదాని తర్వాత ఒకటిరానున్నాయి. తర్వాత 2019 అర్ధసంవత్సరంలోపే సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.ఈనేపథ్యంలో ఇక అంతా రాజకీయ సందడే.అందువల్ల జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు.ఈ జన్మభూమిలో నియోజకవర్గానికి 2వేలకు పైగా పింఛన్లతోపాటు కొత్త రేషన్‌కార్డులు కూడా ఇవ్వనున్నారు. అభివృద్ధి పనులు కూడా ముమ్మరం చేయనున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో సీసీరోడ్లతోపాటు డ్రైన్లు కూడా బాగుపడ్డాయి. రాష్ట్ర విభజన తర్వాత అనేక సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ముందుకు పోతోంది. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కూడా జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 10న ముఖ్యమంత్రి పాల్గొనడానికి మరే కార్యక్రమాలైనా ఏర్పాటు చేసే ప్రయత్నం జిల్లా యంత్రాంగం ఉంది. రేపోమాపో పూర్తి షెడ్యూల్ ఖరారవుతోంది.

ట్రెజరీ నూతన భవంతులకు రూ.80 కోట్లు

ఏపీలో 66 సబ్ ట్రెజరీలకు నూతన సొబగులు: మంత్రి యనమల రామకృష్ణుడు

కాకినాడ,డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ఏపీలో రూ.80 కోట్లతో అన్ని జిల్లా కేంద్రాల్లో ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే అన్ని కార్యాలయాలను ఆధునికీకరిస్తున్నామని మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 66 సబ్ ట్రజరీ కార్యాలయాలకు నూతన సొబగులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాకినాడ కోర్టు కాంపౌండు ఆవరణలో ఉన్న జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయానికి నూతన నిర్మాణం నిమిత్తం రూ. 10 కోట్లు కేటాయించారు. దీనికి ఆదివారం ఆయన శంఖుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం, సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కాకినాడ నగర మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.రవిచంద్ర, కలెక్టరు కార్తికేయమిశ్రా, ఖజానా, లెక్కలశాఖ సంచాలకుడు ఎన్.మోహనరావు పాల్గొన్నారు. మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ కాకినాడలో నిర్మిస్తున్న ఈ భవనసముదాయంలో జిల్లా ట్రజరీ, ఆడిట్, ఏపీజీఎల్ఐ, అసిస్టెంటు పీఏవో కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణం చేపడుతున్నామన్నారు. నిర్మాణం ఏడాదిలో పూర్తి చేయాలన్నారు.

40 వేల పోస్టులు ఖాళీ

రాష్ట్రంలో ఆర్థిక శాఖ కార్యాలయాల్లో 40వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

ఆదాయ వనరులు తగ్గాయి

రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో ఆదాయ వనరులు తగ్గాయని, భూముల రిజిస్ట్రేషన్‌లు లేకపోవడంతో ప్రభుత్వానికి ఆదాయం తగ్గిందన్నారు.

సీఎఫ్ఎంఎస్ విధానం

ఏప్రిల్ 1నుంచి రాష్ట్రంలో సీఎఫ్ఎంఎస్ విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. తద్వారా ఉద్యోగుల జీతభత్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌ల బిల్లులు అన్నింటిని ట్రెజరీల ద్వారా కాకుండా నేరుగా ఆయా వ్యక్తులకు చెల్లించే విధానం అమల్లోకి వస్తుందన్నారు.

28 ఇరిగేషన్ ప్రాజెక్టులు

రాష్ట్రంలో 28 ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మించడానికి సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని, ఇందులో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అదనంగా రూ. 1250 కోట్లు , పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకానికి రూ. 1600 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు.

పీఆర్‌సీ బకాయిలు, డీఏ బకాయిలు చెల్లింపునకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సీ బకాయిలు చెల్లించవలసి ఉందని, అలాగే రెండు విడతలు డీఏ బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి రామకృష్ణుడు తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, ఫింఛన్‌దారులకు నిరంతరాయంగా జీతాలు, ఫించన్లు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర ఎన్జీవో నాయకులు తమను కలిశారని, పీఆర్‌సీ, డీఏ బకాయిలు చెల్లించాలని కోరారన్నారు. ఈ మేరకు త్వరలో సమావేశం నిర్వహిస్తామని, అధికారులతో చర్చించి బకాయిలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఒక విడత డీఏ చెల్లిస్తామన్నారు. ఆర్థిక లోటు వల్ల పీఆర్‌సీ బకాయిలు చెల్లింపులపై నిర్ణయం తీసుకోవాలన్నారు. జేసీ 2 రాధాకృష్ణమూర్తి, జిల్లా ట్రెజరీ ఉపసంచాలకులు పి. వెంకట బోగారావు (కాకినాడ), సుధాకర్ (విశాఖపట్నం), ఏపీఈడబ్లూఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. ప్రతాప్ రెడ్డి, కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు, ఏటీఓలు, ఎస్‌టీఓలు, ట్రెజరీ ఉద్యోగులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యనమల, తదితరులు

మూడు తాటాకిళ్లు దగ్ధం

రూ.5 లక్షల ఆస్తినష్టం



విశ్వేశ్వరాయపురంలో అగ్నిప్రమాదం

మలికిపురం, డిసెంబరు 31: విశ్వేశ్వరాయపురంలో ఆదివారం ఉదయం షార్ట్‌సర్క్యూట్ వలన మూడు గృహాలు దగ్ధమయ్యాయి. సుమారు రూ.5 లక్షల ఆస్తినష్టం జరిగింది. రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు బాధితులను పరామర్శించి అన్నివిధాలా ఆదుకుంటామని హామీనిచ్చారు. ప్రమాదంలో సాకా మునలయ్య, సాకా వెంకటేశ్వరరావు, మల్లిపూడి సత్యనారాయణ, ఎం.నాగేశ్వరరావు, అడబాల ఏసులకు చెందిన మూడు తాటాకిళ్లు, ఒక బడ్డీ ఈప్రమాదంలో దగ్ధమయ్యా యి. బాధితులను పరామర్శించినవారిలో చెల్లుబోయిన పెద్దిరాజు, ఎంపీటీసీ రాయుడు ఈశ్వరి, గెడ్డం సింహా, బత్తుల రాము, ఎం.విష్ణుమూర్తిరాజు, మట్టా రాజబాబు, మంగం ప్రసాద్ తదితరులున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

విద్యార్థులకు రూ.14.50లక్షల స్కాలర్‌షిప్పులు పంపిణీ ఎమ్మెల్సీ వీవీవీఎస్ చౌదరి

సర్పవరంజంక్షన్(కాకినాడ), డిసెంబరు 31: సామాజిక సేవా కార్యక్రమాలతో కమ్మ సంఘం ఆదర్శంగా నిలువడం అభినందనీయమని ఎమ్మెల్సీ వీవీఎస్ చౌదరి, గుడా చైర్మన్ గన్ని కృష్ణ పేర్కొన్నారు. స్థానిక సిద్ధార్థనగర్‌లోని శ్రీమతి కంటిపూడి సుబ్బమ్మ కమ్మ మహాజన సంఘం కమ్యూనిటీ హాల్లో తూర్పుగోదావరి కమ్మ మహాజన సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షుడు గోలి శ్రీరాములు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. పేదల ఉపాధి కల్పన కోసం రూ.5వేల కోట్లతో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు కాకతీయ సమైక్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు తెలిపారు. జనవరి మొదటి వారంలో అమరావతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పాలకవర్గ సభ్యుల సమావేశంలో ఈ అంశంపై చర్చిస్తామన్నారు. రాష్ట్ర స్థాయి సంఘం ద్వారా వెబ్‌సైట్‌ను ప్రారంభించామని, సభ్యుల సమగ్ర వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వివరించారు. ఇప్పటి వరకు 1,200 మంది విద్యార్థులకు రూ.1.18కోట్లను స్కాలర్‌షిప్పులుగా అందజేసినట్లు జిల్లా సంఘాధ్యక్షుడు గోలి శ్రీరాములు తెలిపారు. 145 మంది విద్యార్థులకు రూ. 14.50 లక్షల స్కాలర్‌షిప్పులను ఎమ్మెల్సీ వీవీవీఎస్ చౌదరి, గుడా చైర్మన్ గన్ని కృష్ణ పంపిణీ చేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చౌదరి, గుడా ఛైర్మెన్ గన్ని కృష్ణలను పూలల మాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, జిల్లా కమ్మ మహాజన సంఘం కార్యదర్శి గోళ్లమూడి అజయ్‌కుమార్, డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం, నెక్కంటి శ్రీనివాస్, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షుడు రెడ్డి గోవిందరావు, దొరబాబు, ఎన్.సూర్యనారాయణ, రామచంద్రరావు, కృష్ణమూర్తి, పలువురు ట్రస్టీలతో పాటూ రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

'సంస్థానం ఉద్యోగులను కొనసాగిస్తాం'

పిఠాపురం, డిసెంబరు 31: పట్టణంలోని శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం, సేవాసంఘ్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరిని కొనసాగిస్తామని దేవాదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనరు వేంద్ర త్రినాథరావు తెలిపారు. ఆయన ఆదివారం సంస్థానాన్ని సందర్శించారు. శ్రీపాదశ్రీవల్లభులను దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం సంస్థానం, సంఘ్‌లకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటికే స్వాధీనం చేసుకుని లాకర్లలో భద్రపరిచిన వెండి, బంగారు ఆభరణాలను పరిశీలించారు. పీఠాధిపతి సజ్జనగడ రామస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ వారి జీతభత్యాలు పూర్వం మాదిరిగా చెల్లిస్తామని తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. గత సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా పూజలు, సేవలు, అన్నదానం ఇతర కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. అనంతరం సంస్థానం, సంఘ్‌ల తరపున కొనుగోలు చేసిన వాహానానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆర్‌జేసీ వెంట పాదగయ ఈవో చందక దారబాబు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి 4
రంపచోడవరం
నియోజకవర్గం
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

ప్రజా సమస్యలపై అధికారులను ప్రశ్నించాలి

రంపచోడవరం, డిసెంబర్ 31: జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ప్రజా సమస్యలపై ఆదివాసీలు అధికారులను నిలదీసి ప్రశ్నించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మార్క్స్ ఏంజెల్స్ భవన్‌లో ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు కె.బాలుదొర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత గ్రామసభల్లో ఇచ్చిన దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం చూపలేదన్నారు. ఏఐకేఎంఎస్ నాయకులు కె.దోలయ్య, పి.లచ్చిరెడ్డి, ఐ.రమణ, కె.బాలురెడ్డి, పల్లాల అశోక్, మురళి పాల్గొన్నారు.

సీపీఐ లిబరేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అడ్డతీగల, డిసెంబరు 31: మండలంలోని పింజరుకొండలో ఆదివారం సీపీఐ ఎంఎల్ లిబరేషన్, ఆంధ్రప్రదేశ్ జనసాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ చిన్నిబిల్లి సత్యన్నారాయణ 2,14 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమలో సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సందడిగా డిసెంబరు 31 వేడుకలు

వై.రామవరం, డిసెంబరు 31: 2017 సంవత్సరం డిసెంబరు 31 వేడుకలు మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు అడ్వాన్స్‌డ్ హ్యాపీన్యూయర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వై.రామవరంలో హోటల్స్ కిటకిటలాడాయి. పలు రాజకీయ పార్టీ నాయకులు, ఉద్యోగులు, యువతీ, యువకులు వేడుకల్లో పాల్గొన్నారు.

మన్యంలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులు

ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్



రంపచోడవరం, డిసెంబరు 31: మన్యంలో రూ.250 కోట్లతో రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, 2018లో వీటి ఫలితాలు అందుతాయని ప్రాజెక్టు అధికారి ఎ.దినేష్‌కుమార్ అన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఆయన ఐటీడీఏ అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి కోసం రూ.149 కోట్లతో 518 కిలోమీటర్ల మేర 202 పనులు చేపట్టామని, 2018 నాటికి వీటిని పూర్తి చేస్తామన్నారు. రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించే దిశగా 88 గ్రామాలలో రూ.10 కోట్లతో పనులు చేపట్టామన్నారు. ఈపనులు 2018 ఫిబ్రవరికి పూర్తవుతాయన్నారు. మైక్రో ఇరిగేషన్ క్రింద రూ.95.73 కోట్లతో 4,698 ఎకరాలకు నీటిని అందించే సమగ్ర ప్రణాళిక అమలు అవుతుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ క్రింద 1,164 మంది నిరుద్యోగులకు 5యువజన శిక్షణ కేంద్రాల ద్వారా శిక్షణ ఇచ్చామని, వారిలో 268 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. 522మందికి మూడు మెగా జాబ్‌మేళాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. గిరిజన నిరుద్యోగ యువత 15మందికి మినీ బస్సులు అందించి, బస్‌సౌకర్యం లేని రూట్లలో రవాణా సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. మన్యంలో రూ.12 కోట్లతో పర్యాటక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అనేక మౌలిక రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. విద్య, వైద్య రంగాల్లో గిరిజనులకు మరిన్ని మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు.

ఆదివాసీ నాయకుల అత్యవసర సమావేశం



ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసీ నాయకులు

అడ్డతీగల, డిసెంబరు 31: స్థానిక ఆదివాసీ భవనంలో ఆదివాసీ నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివాసీల సమస్యలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా గిరిజన రిజర్వేషన్‌లో బోయలు, వాల్మీకులను చేర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న ర్యాలీకి అధిక సంఖ్యలో జనసమీకరణ చేయాలని సంఘం తీర్మానించింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే వంతల రాజేశ్వరిని ఆదివాసీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సమావేసానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఆదివాసీ నాయకులు సుండం వెంకన్నదొర, ఆదివాసీ జిల్లా ఉద్యోగ సంఘ అధ్యక్షుడు పురసం పకీరుదొర మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఆదివాసీ నాయకులు కడబాల రాంబాబు, మద్దేటి జగన్నాశరెడ్డి, ఎస్.కృష్ణ, చెక్కా సత్యన్నారాయణ, బొబ్బిలి కృష్ణారెడ్డి, పల్లాల బాలరెడ్డి, చక్కా వెంటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా సహాయం అందజేత



ఎటపాక, డిసెంబరు 31: మండలంలోని రాయనపేట పంచాయతీ పాటిమాల గూడెంకు చెందిన కుచ్చేల భాస్కరరావు శనివారం రాత్రి ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి చంద్రన్న బీమా పథకం ద్వారా రూ.5 వేలు తక్షణ సహాయంగా టీడీపీ జిల్లా కమిటీ కార్యదర్శి మాదిరెడ్డి కృష్ణబాబు అందజేశారు. మిగిలిన రూ.1.95 లక్షలు పది రోజుల్లో బాధిత కుటుంబ సభ్యులకు అందిస్తామని బీమా మిత్రలు సావిత్రి, ధనలక్ష్మీ తెలిపారు.

8 నుంచి అల్లూరి మెమోరియల్ సీసీ టోర్నమెంట్

అడ్డతీగల, డిసెంబరు 31: మకర సంక్రాంతిని పురస్కరించుకుని అడ్డతీగల అల్లూరి యూత్ ఆధ్వర్యంలో అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల యువకులు ఈనెల 6వ తేదీలోపు టీమ్ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9490875474, 9494476718 నెంబర్లను సంప్రదించాలన్నారు.

అంబేద్కర్ ఆటో యూనియన్‌ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుబ్బారావు

గంగవరం, డిసెంబరు 31: మండలంలోని నెల్లిపూడిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ముచ్చకర్ల సుబ్బారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ఆర్.మల్లయ్య, కార్యదర్శిగా గొల్లపల్లి సుందరయ్య, కార్యదర్శిగా భాస్కరరావు, 19మంది సభ్యులతో అసోసియేషన్ ఏర్పడింది ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ ఆటో ఓనర్స్, డ్రైవర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ ఏర్పాటుకు సహరించిన గంగవరం ఎస్ఐ రామలింగేశ్వరరావు, పోలీస్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

రేపటి నుంచి జన్మభూమి--మావూరు గ్రామసభలు

వరరామచంద్రాపురం, డిసెంబర్ 31: మండలంలోని జన్మభూమి మావూరు కార్యక్రమం మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.రామ లింగేశ్వరరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి మావూరు కార్యక్రమం జనవరి రెండో తేదీ నుంచి ఆరో తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. 2న కుందులూరు పంచాయతీ కార్యాలయంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ములకపల్లి పంచాయతీ కార్యాలయంలో 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు, 3న ఉదయం రామవరం, మధ్యాహ్నం చిన్నమట్టపల్లి, 4న ఉదయం రాజుపేట, మధ్యాహ్నం పెద్దమట్టపల్లి, 5న ఉదయం జీడిగుప్ప, మధ్యాహ్నం తుమ్మిలేరు రచ్చబండ దగ్గర, 3 గంటలకు శ్రీరామగిరి, 6న ఉదయం విఆర్‌పురంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో, మధ్యాహ్నం రేఖపల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు సిర్వహించనున్నట్లు తెలిపారు.

గంగవరంలో జన్మభూమి గ్రామసభలు

గంగవరం, డిసెంబరు 31: జనవరి రెండో తేదీ నుంచి 9వ తేదీ వరకు మండలంలో ఐదో విడత జన్మభూమి మాఊరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుభాషిణి తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్ ఆధ్వర్యంలో రెండు బృందాలుగా అధికారులు గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. 2న నెల్లిపూడి, 3న పిడతమామిడి, పంద్రప్రోలు, మొహనాపురం, 4న కొత్తాడ, సూరంపాలెం, మర్రి పాలెం, ఎండపల్లి, 5న జీఎం.పాలెం, జగ్గంపాలెం, ఆముదాలబంద, దొరమామిడి, 6న లక్కొండ, భయ్యనపల్లి, జడేరు, 8న మొల్లేరు, 9న గంగవరంలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. జన్మభూమి మాఊరి కార్యక్రమానికి మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

'సీనియర్లను విస్మరించడం అన్యాయం'

గంగవరం, డిసెంబరు 31: టీడీపీ సీనియర్ నాయకులను మండల కమిటీ పట్టించుకోక పోవడం అన్యాయమని టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు గోదావరి పాండవులు, రంపచోడవరం డివిజన్‌ ఇన్‌ చార్జి సీహెచ్‌ జాషువా, బీసీ సెల్ కార్యదర్సి రాంబాబు, నామ గంగరాజు అన్నారు. నెల్లిపూడిలో ఎమ్మెల్యే నియోజకవర్గ నాయకులతో భారీ కార్యక్రమాలు నిర్వహించినప్పటికి స్థానిక సీనియర్ నాయకులను మండల కమిటీ పట్టించుకోకుండా, ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ మండల కమిటీ పని తీరుతో గ్రామస్థాయిలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయని, జిల్లా నాయకులు జోక్యం చేసుకుని మండలంలో పార్టీని పటిష్టపర్చాలని కోరుతూ టీడీపీ జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేశామన్నారు.

ఘటన



మృతురాలు దుర్గాభవానీ

విద్యుదాఘాతంతో వివాహిత మృతి

కరప, డిసెంబర్ 31: కరప మండలం గొర్రిపూడిలో ఆదివారం విద్యుదాఘాతానికి గురై ఓ వివాహిత మృతిచెందింది. స్థానిక ఇందిరాకాలనీకి చెందిన దారా దుర్గాభవానీ(23) ఆదివారం నిర్మాణంలో ఉన్న ఇంటి ప్రహరీని తడుపుతుండగా తీగలు తగిలి కరెంట్‌షాక్‌తో అక్కడికక్కడే మృతిచెందింది. భర్త వదిలేయడంతో మృతురాలు తండ్రి సింహాచలం వద్ద ఉంటోంది. విషయం తెలుసుకున్న కరప పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఏఎస్‌ఐ అడబాల గంగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అప్పులభారంతో వ్యక్తి ఆత్మహత్య

మలికిపురం, డిసెంబరు 31: అప్పులపాలై మండలంలోని గూడపల్లికి చెందిన మాదాసు ఏసురత్నం(35) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం కోలానపల్లికి చెందిన ఏసురత్నం కుటుంబం గూడపల్లిలో కూలీపనులు చేసుకుని జీవిస్తోంది. ఏసురత్నానికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. శనివారం రాత్రి పురుగుమందు తాగి ఇంటికి వచ్చి పడుకున్న ఏసురత్నం వద్ద పురుగులమందు వాసన రావడం గమనించిన భార్య చుట్టుపక్కలవారికి తెలిపింది. వారి సహకారంతో రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్టు ఎస్‌ఐ చైతన్యకుమార్ తెలిపారు. భార్య జ్యోతి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

'జన్మభూమి మా ఊరు' పండగలా చేయాలి: రాజప్ప



సామర్లకోట, డిసెంబరు 31: జన్మభూమి మా ఊరు స్థానికులతో మమేకమై పండుగలా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. జిల్లా వ్యాప్తంగాతోపాటు పెద్దాపురం నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా అధికార, పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేశామన్నారు. జన్మభూమి మా ఊరు గ్రామసభలను గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తామన్నారు. అన్ని మండలాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారన్నారు. మండల స్థాయి అధికారులను, నియోజకవర్గ స్థాయిలో సీనియర్ ఐఏఎస్, ఐఆర్ఎస్ అధికారులను నియమించామన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలలో కొత్త రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ చేపడతామన్నారు. కొత్తగా దరఖాస్తులు కూడా స్వీకరిస్తామన్నారు. కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో మెటీరియల్ కిట్‌ను ప్రజా ప్రతినిధులు, ప్రత్యేకాధికారులకు ఇప్పటికే అందజేసినట్టు చెప్పారు. అన్ని గ్రామసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని, వాస్తవ సమాచారంతో దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు హోంమంత్రి చినరాజప్ప సూచించారు.

రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టు ఎంపిక



శిక్షణ పొందుతున్న క్రీడాకారిణులు

సామర్లకోట, డిసెంబరు 31: సామర్లకోట అయోధ్యరామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర మహిళా కబడ్డీ జట్టును ఎంపిక చేశారు. వారిని హైదరాబాదులో జరిగే జాతీయస్థాయి పోటీలకు తరలించినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బోగిళ్ల మురళీ కుమార్, జిల్లా కబడ్డీ కోచ్ పోతుల సాయిప్రసాద్ తెలిపారు. 15 రోజులపాటు సామర్లకోట అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నతపాఠశాల ఆవరణలో మహిళా కబడ్డీ క్రీడాశిక్షణా శిబిరం నిర్వహించారు. రాష్ట్రంలో 13 జిల్లాల నుంచి సుమారు 25 మంది మహిళా కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. శిక్షణా తరగతుల్లో ప్రత్యేక ప్రతిభకనబరచిన వరమాణిక్యం, గాయత్రి, సునీత, కాశీ, గౌరీ, శాంతికుమారి, వెంకటలక్ష్మి, మంగమ్మ, రమణ, గౌతమి, ఎస్.రామలక్ష్మి, ఎస్తేరు రాణిలను ఆంధ్రరాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపిక చేశామని చెప్పారు. ఈ నెల 3 వరకు హైదరాబాదులో జరిగే జాతీయ పోటీలలో వీరు పాల్గొంటారని మురళీకుమార్ తెలిపారు.

రాష్ట్రంలో ముస్లింలకు రక్షణ కరువైంది

కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ బాషా

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: రాష్ట్రంలో ముస్లింలకు రక్షణ కరువైందని కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ బాషా ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగిత్యాల, రాజమహేంద్రవరంలోను ఏకకాలంలో మసీదులపై దాడి జరిగిందని, అక్కడ ఖురాన్‌ను తగులబెడితే రాజమహేంద్రవరంలో మసీదులో మౌజన్‌ను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు ముస్లింలు, దళితుల పట్ల చిన్నచూపుతో ఉన్నాయన్నారు. పుష్కరాల్లో ముఖ్యమంత్రి వల్ల తొక్కిసలాట జరిగి 29మంది చనిపోయిన వారికి భారీ నష్టపరిహారం ప్రకటించిన ప్రభుత్వం ముస్లింల విషయంలో చిన్నచూపు చూసిందనడానికి ఫరూఖ్‌కు ప్రకటించిన నష్టపరిహారమే తేటతెల్లం చేస్తుందన్నారు. ఫరూఖ్ హత్య కేసుపై ఒక ఐపీఎస్‌తో సిట్టింగ్ కమిటీ వేసి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ మసీదులో హత్య జరిగినా సంయమనం కోల్పోకుండా వ్యవహరించిన ముస్లింలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో వాస్తవాలను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గౌసుల్ అజం, జిల్లా మైనార్టీ సెల్ ఛైర్మన్ ఎస్‌పి కరీముల్లా, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ ఆరిఫ్, కడప మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ఎండీ షఫీ, కార్యదర్శి బి.గౌస్ అహ్మద్ ఖాన్, సిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, రాజమహేంద్రవరం నాయకులు నయీం భాయ్, నగర అధ్యక్షుడు సయ్యద్ రబ్బానీ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి షర్మిలారెడ్డి, షేక్ సయ్యద్ గౌస్, జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే అంజాద్ బాషా



లోవలో భక్తుల కోలాహలం

తుని రూరల్, డిసెంబరు 31: లోవ దేవస్థానానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేకువ జామునే అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించిన అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. వేలాదిగా తరలి వచ్చి న భక్తులు ప్రత్యేక క్యూలైన్‌లలో బారులుదీరి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు వసతి గదులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులుపడ్డారు. ఆరు బయట మామిడి తోటల్లో ప్రైవేటు స్థలాలకు అద్దెలు చెల్లించి వంటా వార్పు చేసుకున్నారు. వివిధ విభాగాల ద్వారా 49,485 వేల ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినట్టు ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

న్యాయం కోసం అత్తారింటి ముందు బైఠాయింపు

రాజమహేంద్రవరంరూరల్, డిసెంబరు 31: తనకు న్యాయం చేయాలంటూ అత్త ఇంటిముందు కోడలు బైఠాయించింది. ఈ సంఘటన ఆదివారం రాజమహేంద్రవరం సమీపంలోని కొంతమూరు ఎంప్లాయీస్ కాలనీలో జరిగింది. హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన శ్రీలలితకు రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు గ్రామానికి చెందిన రవీంద్రకు 2016 ఆగస్టు 21న వివాహమైంది. 18 నెలల కాలంలో 3 రోజులే అన్యోన్యంగా ఉన్నట్టు బాధితురాలు శ్రీలలిత తెలిపింది. ఆ తర్వాత ఒకరోజు రవీంద్ర ఫోన్ ఇంటి దగ్గర మర్చిపోయి వెళ్లిపోయాడు. దానికి వాట్సప్ మెసేజ్‌లు వస్తుండగా చూడడంతో రవీంద్రకు వేరే ఆమెతో వివాహేతర పరిచయం ఉన్నట్టు గుర్తించింది. నిలదీయగా ఆమెపై దురుసుగా ప్రవర్తించి ఫోన్ నేలకేసి కొట్టాడని, ఆపై పెద్దలు బాధపడతారని 45 రోజులు కలిసి ఉన్నామని, తర్వాత తనను హైదరాబాద్‌లో తన పుట్టింటి దగ్గర వదిలేసి కొంతమూరు వచ్చేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయం ఇరువురి పెద్దలకు తెలిసి చక్కదిద్దుదామని ప్రయత్నించినా పరిస్థితిలో మార్పు లేదు. అప్పటి నుంచి తనను కాపురానికి తీసుకురాలేదని లలిత తెలిపింది. దీంతో గత్యంతర లేని పరిస్థితుల్లో తనకు న్యాయం చేయాలని అత్తగారి ఇంటి ముందు తల్లిదండ్రులతో కలిసి బైఠాయించినట్టు ఆమె తెలిపారు. తనను వదిలించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, తన కుమారుడికి ఇష్టం లేదు. నువ్వు వెళ్లిపో అని అత్తగారు వేధిస్తున్నారని ఆమె కన్నీటి పర్యంతమైంది. తనకు న్యాయం చేయాలని కోరుతోంది. ప్రస్తుతం ఆమె అత్తగారి ఇంటి ముందు బైఠాయింపు కొనసాగిస్తోంది.



అత్త ఇంటి ముందు బైఠాయించిన శ్రీలలిత

ఏజెన్సీలో 6వేల ఎకరాలకు 'ఏలేరు' సాగునీరు



సదస్సులో మాట్లాడుతున్న ఎస్‌ఈ

ఏలేశ్వరం, డిసెంబరు 31: ఏలేరు ఎత్తిపోతల పథకంలో ఏజెన్సీ లోని వర్షాధార భూములైన 6వేల ఎకరాలకు నీరందించేలా చర్యలు చే పట్టనున్నామని నీటి పారుదల అభి వృద్ధి సంస్థ ఎస్ఈ కె.విజయ భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు వెల్లడించారు. ఆదివారం మండలం లోని లింగంపర్తిలో మర్రివీడు, జె. అన్నవరం, పరింతటక, తిమ్మాపురం తదితర ఏజెన్సీ శివారు గ్రామా ల రైతులతో ఎమ్మెల్యే వరుపుల స్వగృహం వద్ద అధికారులు ప్రత్యేక సమా వేశాన్ని ఏర్పాటుచేశారు. విజయ భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ ఏలేశ్వరం, అడ్డతీగల మండలం పరిధిలోని అడ్డతీగల పరిధిలో బొంగరపాడు వద్ద ఏలేరుపై ఎత్తి పోతల పథకం నిర్మించారు. కార్య క్రమంలో వట్టిగెడ్డ సబ్ డివిజనల్ ఇరిగేషన్ అధికారులు జయరాజ్, శం కర్ నాయక్, కోట్ల రాజారావు తదితరులు పాల్గొన్నారు,

నేడు హోంమంత్రి అచ్చంపేట స్వగృహంలోనే..

సామర్లకోట, డిసెంబరు 31: హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప నూతన సంవత్సర వేడుకలను మండలంలోని అచ్చంపేటలో ఉన్న స్వగృహంలో జరుపుకుంటారని సామర్లకోట టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని రాజప్పను పలువురు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నట్టు వారు చెప్పారు.

మంటల్లో ఇండికా కారు



ఉప్పలగుప్తం, డిసెంబరు 31: అమలాపురం-ఎస్.యానాం ఆర్‌అండ్‌బీ రహదారిపై చల్లపల్లి పంచాయతీ బొండాడిపేట వద్ద ఆదివారం సాయంత్రం ఇండికా కారు దగ్ధమైంది. ఎస్.యానాం వైపు వెళ్తున్న కారునుంచి పొగలు రావడంతో కారులో ఉన్న ఇద్దరు బయటకు వచ్చారు. అనంతరం మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. బయటపడ్డవారు అక్కడి నుంచి జారుకోవడం విశేషం.

సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

- పదో తేదీన సీహెచ్ గున్నేపల్లిలో జన్మభూమి సభ
- హాజరుకానున్న చంద్రబాబునాయుడు
- సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



సభాస్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా, ఎమ్మెల్యే దాట్ల

ముమ్మిడివరం, డిసెంబరు 31: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమిలో కార్యక్రమంలో పాల్గొనేందుకు ముమ్మిడివరం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఏర్పాట్లపై సమీక్షించారు. ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలో జనవరి 10వ తేదీన జరిగే జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. చంద్రబాబు పర్యటనకు సంబంధించి ఐ.పోలవరం, ముమ్మిడివరం మండలాల్లో పలు ప్రదేశాలను పరిశీలించినా చివరకు ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలోని మహిపాలచెరువు-పల్లంకుర్రు రోడ్డులో సత్తెమ్మతల్లి ఆలయం పక్కన ఉన్న చేనును సభాస్థలికి ఎంపిక చేశారు. ఆ చేనుకు దగ్గరలో ఓఎన్‌జీసీ సైటులో హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. సత్తెమ్మతల్లిని దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. సుమారు పదివేల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వేదికను విశాలంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా అదనపు జేసీ రాధాకృష్ణమూర్తిని ఆదేశించారు. హెలికాప్టర్ ల్యాండింగ్ అయ్యే ప్రదేశం నుంచి బహిరంగ సభకు వచ్చే రోడ్డును వెడల్పు చేసి బీటీ రోడ్డుగా ఆధునికీకరించాలని ఓఎన్‌జీసీ చీఫ్ ఇంజనీర్ కైలాసపతి, జనరల్ మేనేజర్ పాండే, ఆర్‌అండ్‌బీ డీఈ వైవీ రావును ఆదేశించారు. బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని, రోడ్డ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు సూచించారు. రోడ్డుకిరువైపులా బ్యానర్లు, ఫ్లెక్సీలు, కౌటౌట్లు కాన్వాయ్‌కు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెన్షన్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు, చంద్రన్నబీమా పంపిణీకి సంబంధించి ఏర్పాట్లపై ఆర్డీవో బి.వెంకటరమణ, ఎంపీడీవో డి.రాంబాబును అడిగి తెలుసుకున్నారు. శిలాఫలకాల ఆవిష్కరణలో ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎంసీ చైర్మన్, స్థానిక సర్పంచ్ గొలకోటి దొరబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావుకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు జేసీ ఎ.రాధాకృష్ణమూర్తి, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన తహసీల్దార్లు ఎం.వీర్రాజు, శివరామకృష్ణ, రమేష్, సీఐ కేటీటీవీ రమణారావుతో పాటు వివిధశాఖల అధికారులు ఉన్నారు.

చెట్టును ఢీకొన్న బైక్

- ఇద్దరు యువకుల మృతి ● మరొకరికి తీవ్రగాయాలు
- మల్లేపల్లిలో విషాదం



మార్చురీలో కిశోర్ మృతదేహం



ఆదిత్య మృతదేహం

గోకవరం, గండేపల్లి,డిసెంబరు 31: గోకవరం మండలం మల్లవరం సమీపంలో బైక్ చెట్టును ఢీకొనడంతో మల్లేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతిచెందారు. మరో యువకుడికి తీవ్రగాయాలయ్యాయి. మల్లేపల్లికి చెందిన ఆదిత్య (చింటి) (19), గెడ్డం కిశోర్ (నాని) (17), మందా రవి బైక్‌పై శనివారం సాయంత్రం జగ్గంపేట వెళ్లారు. అక్కడ కొద్దిసేపు గడిపి జగ్గంపేట మీదుగా గోకవరం మండలం వైపు అతివేగంగా వస్తూ మల్లవరం గ్రామ సమీపంలోని సింగారమ్మ చింత వద్ద చెట్టును బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న రవికి తీవ్రగాయాలు కాగా, వెనుక కూర్చున్న కిశోర్, ఆదిత్య అక్కడికక్కడే మృతి చెందారు. రవిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చనిపోయిన ఇద్దరు యువకులు జగ్గంపేటలో ఇంటర్‌మీడియట్ చదువుతున్నారు. గాయాలపాలైన రవి పెయింటర్‌గా పనిచేస్తున్నాడు.

రాజమహేంద్రవరంలో క్షతగాత్రునికి చికిత్స





కిశోర్, ఆదిత్య(ఫైల్‌ఫొటోలు)

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: గోకవరం సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మందా రవికి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. స్థానికులు రవిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన ఆదిత్య, కిశోర్‌కుమార్ మృతదేహాలను కూడా ప్రభుత్వ ఆస్పత్రికి మార్చురీకి తీసుకువచ్చారు.

మల్లేపల్లిలో విషాదఛాయలు

చెట్టును ఢీకొని చనిపోయిన ఇద్దరూ పేద కుటుంబాలకు చెందిన వారే.. సొంత గ్రామంలో ఉపాధి లేక కుటుంబం గడవని పరిస్థితుల్లో మూడు నెలల కిందట కిశోర్ (నాని) తల్లి కువైత్ వెళ్లింది. చెల్లితో పాటు కిశోర్ ఉంటున్నాడు. అతని మరణవార్త తెలుసుకున్న తల్లి భోరున విలిపించింది. ఆసరాగా నిలుస్తాడనుకున్న కొడుకు అర్థాంతరంగా చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. అలాగే ఆదిత్యది కూడా రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం.. ఉన్నత చదువులు చదువుతాడని ఆశించిన తల్లిదండ్రుల వేదన వర్ణనాతీతంగా ఉంది.

కోటికాంతులు, కొంగొత్త వెలుగులు, మధుర జ్ఞాపకాలు, మరెన్నో మలుపులు, మరపురాని స్మృతులను నూతన సంవత్సరం ఆరంభం నుంచి లిఖించుకోవాలని ప్రజలు ఎదురుచూస్తు న్నారు. 2017 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి కొత్త ఆశలతో 2018లోకి అడుగుపెడుతున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి వేడుకలు ఆరంభ మయ్యాయి. చీకటిపడిన దగ్గర నుంచి ప్రారం భమై జిల్లాలోని మార్కెట్లలో, పలు ప్రధాన రహ దారుల్లో సందడి వాతావరణం నెలకొంది. కల్చర ల్ కొత్త పోకడలను అందుకొంది. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పూలు, పండ్లు, చికెన్ , బిర్యానీ, మద్యం, రంగులు వంటి వాటికి మంచి డిమాండ్ ఏర్పడింది. మోతాదును బట్టి వాటి ధరలు అంబరాన్ని తాకాయి. నాన్ విజ టేరియన్ వంటకాలు రుచి చూడడానికి జనం ఆసక్తి కనబరిచారు.











కోటి ఆశల కొత్త ఏడాది..


- కళకళలాడిన మార్కెట్లు
- నూతన సంవత్సరం వేడుకల్లో వీటికి విపరీత డిమాండ్..

● బిర్యానీ.. భలే పసంద్

బిర్యానీ.. వేడి వేడి బిర్యానీ.. గుమగుమలాడే రుచి.. మైమరిపించే సువాసన. న్యూఇయర్ వే డుకల్లో ఎక్కువగా స్వీకరించే ఆహారపదార్థం ఇది. శాఖాహారులకు విజిటేరియన్, మంసాహా రులకు వివిధ రకాల రెసిపీలతో కూడిన బిర్యా నీలు పెద్దఎత్తున సిద్ధం చేసి అమ్మకాలు చేశారు. రెస్టారెంట్‌లతోపాటు రోడ్డుసైడ్ బిర్యానీ సెంటర్ల వరకు జోరుగా అమ్మకాలు చేశారు. 1 ప్లస్ 1 ఆఫర్లతో ఊదరగొట్టేశారు. సామన్య, మధ్య తరగతి ప్రజలు న్యూఇయర్ రోజు బి ర్యానీ కొనుగోలు ఎక్కువ చేస్తారు.

● కోకో.. కోడి బాగుంది..

నూతన సంవత్సరం పాపం కోళ్లకు పెద్ద చిక్కే తెచ్చిపెట్టింది. ఆదివారం చికెన్ షాపులన్నీ హోటళ్ల నిర్వాహకులు, మాంసప్రియులతో నిండిపోయాయి. కొన్నిచోట్ల నో స్టాకు బోర్డులు కూడా పెట్టేశారంటే కోళ్లకు ఎంత డిమాండ్ ఏర్పడిందో తెలుస్తోంది. న్యూఇయర్ తాకిడికి కోళ్లన్నీ చికెన్ బిర్యానీల్లోకి, దమ్ బిర్యానీల్లోకి, చికెన్ కబాబ్‌లు, చికెన్ -65లు వంటి రెస్పీలు, చికెన్ కర్రీలుగా మారిపోయాయి.











● హాట్ కేక్‌లు.. నోరూరించే స్వీట్లు..

నలుగురితో ఆనందాన్ని పంచుకునేటప్పుడు అందరికీ గుర్తుకువచ్చేవి స్వీట్లు. జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం సహా ఇతర ప్రాంతల్లో న్యూఇయర్ వేడుకల్లో స్వీట్లు, కేక్‌లు ముఖ్య భూమిక పోషించాయి. రకరకాల కేకులు వివిధ డిజైన్లలో బేకరీ నిర్వాహకులు తయారు చేశారు. రాజమహేంద్రవరంలో ఒక్క ఆదివా రమే లక్షకు పైబడి కేక్‌లు అమ్మకాలు జరిగాయి. నగరంలో 200 రకాల స్వీట్లు మాధుర్యాన్ని పంచుతు న్నాయి. నగరంలోని అన్ని స్వీట్ల దుకాణాల్లో న్యూఇయర్ సందడి కనిపించింది. వివిధ రకాల స్వీట్లు అమ్మకాలు జోరందుకున్నాయి. అదే స్థాయిలో పండ్లు పూల బోకేల అమ్మకాలు జరిగాయి.

● కుర్రకారు బైక్‌ల హల్‌చల్...

నూతన సంతవ్సరం యువతకు నూతనోత్తేజం కలిగించింది. నగరాలు, గ్రామాల్లో కూడా కొత్త సంవత్సరం వేడుకల్లో కుర్రకారు బైక్‌లదే హడావుడి. యువకులు బైక్‌లపై తిరుగుతూ కికీక్.. మని హారన్లు వాయిస్తూ హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి వరకు కేరింతలు కొడుతూ రోడ్లపై తిరుగుతూ కనిపించారు.

● బొకేలు.. గ్రీటింగ్‌లతో విషెస్..

హ్యాపీ న్యూఇయర్.. ఇలా విష్ చేయడం మామూలే.. ఓ గ్రీటింగ్, ఓ బొకే ఇవ్వడం.. స్పెషల్. అవును. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా చాలా మంది పూల బొకేలు, గ్రీటింగ్స్ కొనడానికి మక్కువ చూపారు. తమకు కావాల్సినవారికి, తమకు స్పెషల్ అనిపించేవారికి వీటి ఇవ్వడానికి కొనుగోలు చేశారు.

● ..మాకు మేమే మహారాజులం..

కొత్త ఏడాది మందుబాబులకు భలేగా కుదిరింది. అసలే మద్యం ప్రియులు ఏ సందర్భం దొరుకుతుం దా.. పార్టీ చేసుకుందామా అని చూస్తుంటారు. ఇంకేముంది న్యూఇయర్ రానేవచ్చింది. వారికి సందర్భం కుదిరేసింది. 31రాత్రి మద్యం ప్రియులం తా.. మందుబాబులం మేము.. మందుబాబులం.. మందు కొడితె మాకు మేమే మహారాజులం.. అంటూ పార్టీ చేసుకున్నారు. జిల్లాలో ఏ బ్రాందీషాపు చూసినా జనంతో కళకళలాడింది.

● కలర్ ఫుల్ ఇయర్..

రంగులు జీవితంలో ఎప్పుడూ ప్రత్యేకమే. జీవితం రంగులమయం కావాలని అందరూ కోరుకుంటారు. కంటికి ఇంపుగా.. చూడ్డానికి ఆనందం కలిగించేవి ఇవే. ఇలాంటి రంగులు రంగువలుల్లో మరింత అందంగా కనిపిస్తాయి. జిల్లాలో మహిళలు ఈ రంగులు కొనుగోలుకు ఆసక్తి కనబరిచారు.

-సామర్లకోట/రాజమహేంద్రవరం సిటీ

'సత్యదేవ'లో నూతన సంవత్సర వేడుకలు



కడియం నర్సరీల్లో పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం-2018ని స్వాగతిస్తూ కడియ పులంక సత్యదేవనర్సరీలో విరివనాలతో నూతన సంవత్సర కూర్పులు చేశారు. -కడియం

పల్ల వెంకన్న నర్సరీలో విరివనాల కూర్పులు



2018ను స్వాగతిస్తూ కడియపులంక పల్లవెంకన్న నర్సరీలో ఏర్పాటు చేసిన విరివనాల కూర్పులు అలరిస్తున్నాయి. అమరావతి ప్రాధాన్యాన్ని తెలుపుతూ 2018 బిగిన్స్, మేకిన్ ఇండియా 2018 స్టార్ట్ ఆకర్షణగా నిలిచాయి. -కడియం

ముమ్మరంగా వ్యవసాయ పనులు

మండపేట, డిసెంబర్ 31: నియోజకవర్గంలో దాళ్వా వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే అధికశాతం రైతులు వెదజల్లే విధానంలో నాట్లు వేస్తుండగా 30 శాతం మంది నాట్లు పనులు చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు బోండాలు రకాన్ని అధికంగా సాగు చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో వున్న మండపేట అర్బన్, మండపేట రూరల్, కపిలేశ్వపురం, రాయవరం మండలాల్లో వున్న పొలాల్లో వ్యవసాయ పనులు పూర్తవుతాయిని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. 80 శాతం మేర నాట్లు పూర్తి కావటంతో నెలఖరుకు పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నా రు. రైతులు కూలీల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళకు రూ.350 నుంచి 450 వరకు ఉండగా పురుషులకు రూ.500 నుంచి 550 వరకు ఉంది. దానితో పాటు శీతాకాలం కూలీల కొరత ఉండటం వల్ల కూడా రైతులకు పాట్లు తప్పటం లేదు. మండపేట మండలంలో మెట్ట ప్రాంతాలైన ద్వారపూడి కేశవరం గ్రామాల్లో బోర్లుపై నాట్లు జోరుగా సాగుతున్నాయి. కేశవరంలో పలువురు రైతులు నాట్ల కోసం భూమిని చదును చేస్తుండగా కూలీలు నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మండలంలో చాలా చోట్ల వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. పెట్టుబడులు అధికం కావటంతో చేతికి వచ్చే ఆదాయం తక్కువగా ఉండటం వల్ల గిట్టుబాటు కాని పరిస్థితులు నెలకొన్నాయని రైతు యు.రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు.



పొలాన్ని చదును చేస్తున్న రైతు

నూతన సంవత్సర వేడుకలకు ఏర్పాట్లు

తుని, డిసెంబరు31: నూతన సంవత్సర వేడుకలకు స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్ యనమల కృష్ణుడు నివాసం వద్ద ఏర్పాట్లుచేస్తున్నారు. కార్య కర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా భారీ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ప్రతి సంవత్సరం లాగే ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ఈవేడుకల్లో పాల్గొని నియోజకవర్గం ప్రజలు కలుసుకునేందుకు అందు బాటులో ఉంటారు. ఇప్పటికే వేదికతోపాటు బారికేడ్లను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కిం గ్‌కు స్థానిక రాజాగ్రౌండ్ సిద్ధం చేశారు. ఏర్పాట్లను కృష్ణుడు పరిశీలించారు. ఏరియాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పోల్నాటి శేషగిరిరావు, తాండవ షుగర్స్ ఛైర్మన్ సుర్ల లోవరాజు, మున్సిపల్ ఛైర్మన్ యినుగంటి సత్యనారాయణ, యనమల శివరామకృష్ణన్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న యనమల కృష్ణుడు

కడియం పూలమార్కెట్‌కు కొత్త సంవత్సర శోభ

కడియం, డిసెంబరు 31: కడియపులంక పువ్వుల మార్కెట్‌కు కొత్త సంవత్సర శోభ కనిపిస్తోంది. కొత్త సంవత్సరం రాక, మరోవైపు నూతన సం వత్సరం పరమశివునికి ప్రీతికరమైన సోమవారం మొదలు కావడంతో అటు దేవాలయాలకు, ఇటు గృహాలంకరణలకు పూలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు. పూల ధరలు మా త్రం సాధారణంగానే ఉన్నాయని పూలవ్యాపారులు అంటు న్నారు. జిల్లా నలుమూలల నుంచి కడియపులంక మార్కెట్ నుంచి పూలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో పూల మార్కెట్‌లో సందడి నెలకొంది. కొత్త సంవత్సరం ప్రారంభం రోజు అధికారులకు, ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందజేయడం, యాపిల్ ఫలాలు అందజేసి హేపీ న్యూయర్ అంటూ ఆయా శాఖల బాస్‌లకు, ప్రజాప్రతినిధులకు పలు శాఖల అధికారులు, తోటి ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు చెప్పడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథంలో పుష్పగుచ్ఛాల తయారీలో పువ్వుల డెకరేటర్లు బిజీగా ఉన్నారు. రూ.100నుంచి రూ.వె య్యి ఆపైబడి పుష్పగుచ్ఛాలను పువ్వుల డెకరేటర్లు తయా రు చేస్తున్నారు.

విజయదుర్గా నర్సరీలో విరివనాలతో కూర్పు

కడియపులంక విజయదుర్గా నర్సరీ రైతులు నూతన సంవత్సరం 2018ని స్వాగతిస్తూ మొక్కలతో నూతన సంవత్సరం కూర్పును చేశారు. వేలాది రకాల మొక్కలతో మొక్కలను పెంచుదాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఈ కూర్పును చేశారు. నర్సరీలను తిలకించడానికి వచ్చే సందర్శకుల కోసం ఈ విధంగా మొక్కలతో నూతన సంవత్సర కూర్పును తీర్చిదిద్దామని విజయదుర్గా నర్సరీరైతులు రావిపాటి ఆదినారాయణ, రావిపాటి రామకృష్ణ, రావిపాటి వెంకటేశ్వరరావులు తెలిపారు. ఈ కూర్పు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పలువురు సందర్శకులు ఈ కూర్పు వద్ద ఫోటోలకు ఫోజులిచ్చారు.

జోరుగా పుష్పగుచ్ఛాల తయారీ

సత్యదేవ నర్సరీలో..

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ కడియపులంక సత్యదేవనర్సరీలో విరివనాలతో నూతన సంవత్సర కూర్పులు చేశారు. పర్యాటకుల కోసం ప్రతిఏటా కొత్తఏడాదిలో కూర్పులు తీర్చిదిద్దుతామని సత్యదేవ నర్సరీ ఛైర్మన్ పుల్లా సత్యనారాయణ, ఐఎన్‌ఏ ప్రధాన కార్యదర్శి పుల్లా వీరవెంకట్రావులు తెలిపారు.

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు



ఎస్సీ మత్స్యకారులకు వాహనాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

అంతర్వేది, డిసెంబరు 31: ప్రజలకు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు కార్పొరేషన్ రుణాలు ఎంతో ఉపయోగకరమైనవని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. వీవీ మెరక ప్రగతి నగర్‌లో జరిగిన సమావేశంలో ఎస్సీ మత్స్యకారులకు రూ.20లక్షలతో తొమ్మిది యూనిట్లు తొమ్మిది మందికి పంపిణీ చేశారు. 90శాతం రాయితీ, 10 శాతం లబ్ధిదారులు చెల్లించిన మొత్తాన్ని టూవీలర్ ఎక్స్‌ఎల్ వాహనాలు నాలుగు, త్రీవీలర్ అప్పే ఆటోలు మూడు, ఫోర్‌వీలర్ టాటాఏస్‌లు రెండింటిని ఎమ్మెల్యే లబ్ధిదారులకు ఆదివారం అందించారు. ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన ప్రతి ఒక్కరినీ ఆదుకోవడంలో ముందుంటుందని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకే ఇటువంటి ఎస్సీ మత్స్యకార పథకాలు అమలులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో బౌద్ధాచార్యులు పూజ్య దమ్మదజ దంతేజీ, మత్స్యశాఖ ఏడీ కృష్ణారావు, ఎఫ్‌డీవో సంజీవరావు,ఎస్‌ఐ పవన్‌కుమార్, చొప్పల విజయకుమారి, శశికుమార్ పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు

అంతర్వేది, డిసెంబరు 31: సఖినేటిపల్లి మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పవన్‌కుమార్ అన్నారు. డిసెంబరు 31, జనవరి 1, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని పేకాట, గుండాట, కోడిపందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యంసేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పవన్‌కుమార్ హెచ్చరించారు.

అబాకస్ పోటీల్లో 'భాష్యం' విద్యార్థులకు అవార్డులు

మలికిపురం, డిసెంబరు 31: మలికిపురం భాష్యం పాఠశాల విద్యార్థులు అబాకస్ జోనల్ లెవెల్ కాంపిటీషన్‌లో అవార్డులు పొందారు. 5వ తరగతి చదువుతున్న ఎ.సాయి కృష్ణ, ఎస్.అమీర్‌అహ్మద్, వై.సింధుజ, ఎ.సాయికృష్ణ అవార్డులు పొందినట్టు ప్రిన్సిపాల్ విజయశాంతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గోవిందరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి - వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు" అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే.
కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్ రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

Jr. Inter Botany

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



Y.Somaprasad Reddy
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generaly confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEEexamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

న్యూయర్ వేడుకలకు సిద్ధం

ప్రత్తిపాడు,డిసెంబరు 31:నూతన సంవత్సరం వేడుకలకు మండలంలోని గ్రామాలు సన్నద్ధమయ్యాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు రంగుల పౌడర్ అమ్మకాలు ముమ్మరంగా సాగాయి.. పూవ్వుల దుకాణాల వద్ద సందడి నెలకొంది. మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.







పొదురుపాకవద్ద దెబ్బతిన్న ఏలేరుకాలువ వంతెన,: పెద్దిపాలెం సమీపంలో దెబ్బతిన్న వంతెన రక్షణగోడలు

ఏలేరు కాలువపై వంతెనలు శిథిలం

ప్రత్తిపాడు: మండలంలో ఏలేరు కాలువపై వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం ఏలేరు కాలువపై నిర్మించిన వంతెనలు ప్రస్తుతం అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యంగా పెదశంకర్లపూడి రౌతుపాలెం పెద్దిపాలెం, పొదురుపాక, గజ్జనపూడి శాంతి ఆశ్రమం,యూజేపురం, తోటపల్లి వద్ద ఉన్న వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ వంతెనల రక్షణ గోడలు అనేక చోట్ల కూలిపోయాయి.దీంతో ఈ వంతెనలపై రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. తరచూ శిథిలమైన వంతెన వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జన్మభూమి
అధికారుల నియామకం

రౌతులపూడి, డిసెంబరు 31: ఈ నెల 2 నుంచి జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేని చోట ఇన్‌చార్జి అధికారులను నియమించినట్లు ఎంపీడీవో శ్రీను తెలిపారు. అధికారులు 2నుంచి 11 వరకు జరిగే జన్మభూమికి అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. దిగిశివాడ- యం.విజయకుమార్, గంగవరం- కేవీ సుబ్బారావు, రాజవరం- యం. శివబాబు, ఎం.కొత్తూరు-యం.గోవింద్ కుమార్, ములగపూడి గ్రామానికి వి.చక్రవర్తి, బలరామపురానికి కె.దేవత, ఎన్ఎన్‌పట్నం-ఎన్. జగపతిరావు, ఎల్ఆర్‌పాలెం- ఎం. సూరి బాబు, రాఘవ పట్నం- బి.పరమానందరావు, జల్దాం- జీవీ రమణ, గుమ్మరేగుల- పీవీ రమణ మూర్తి, ఎస్ పైడిపాల- టి.మణేశ్వరరావు, రౌతుల పూడి -ఎన్.రామచంద్రరావు, బంగార య్యపేట - ఎన్.నాగేశ్వరరావు,పి.చామవరం- ఆర్. మూర్తిని ఇన్‌చార్జి అధికారులుగా నియమించారు.

సమస్యలపై పోరాటం: వైసీపీ

ఏలేశ్వరం,డిసెంబరు 31: ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుదామని వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వైఎస్ జగన్ నవరత్న పథకాలను అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, శివగం వెంకటేశ్వరరావు, కాశపు సూకాపతిరావు, కొప్పల బాజ్జి, చిక్కాల లక్ష్మణరావు పాల్గొన్నారు.



ప్రజారోగ్యానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

ప్రత్తిపాడు,డిసెంబరు 31: ప్రజారోగ్యానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ ఛైర్మన్ రాజా చెప్పారు. స్థానిక తోటవీధిలోని రాజా స్వగృహంలో ఆదివారం రోడ్డు ప్రమాద బాధితుడు కొండి గణేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా 50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల, ఛైర్మన్ రాజాలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారోగ్యంపట్ల టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవలు, 108,104,తల్లిబిడ్డ వాహనాల సేవలు, హెల్త్‌కార్డులు మంజూరు, కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తేవడం వంటి అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గొంతిన సురేష్ ఏఎంసీ ఛైర్మన్ కొమ్ముల కన్నబాబు, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, బత్తుల నాగార్జున, పిల్లాపద్మరాజు, కొండి శ్రీను, బర్లశ్రీను, బెహరా బద్రరావు, ఇళ్ల అప్పారావు, అంబటి రాంబాబు, ఎంపీడీవోలు మల్లపురెడ్డిశ్రీను, ఎస్.వి.చలం,శంకవరం, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వరుపుల

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

ప్రత్తిపాడు,డిసెంబరు 31: యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని డీసీసీబీ మాజీ డైరక్టర్ ముదునూరి మురళీ కృష్ణంరాజు కోరారు. ధర్మవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను స్థానిక నాయకుడు, జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మి భర్త మురళీకృష్ణంరాజు ఆదివారం ప్రారంభించారు. ప్యాకింగ్ కౌంటర్లను సర్పంచ్ మచ్చర్ల నాగలక్ష్మి, మత్సర్ల దాసు ప్రారంభించారు. కార్యక్రమంలో దెండుకూరి అచ్యుతరామరాజు,అడ్డా అచ్యుతరామరాజు, పుణ్యమంతుల కోటబాబు,జువ్వల సత్యన్నారాయణ,కోలాతాతాబాబు,సానానూకరాజు నాయుడు ముదునూరి సీతారామరాజు,చేపూరి ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.



ప్యాకింగ్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ధృశ్యం

ఆదర్శా విద్యాలయలో ముగ్గుల పోటీలు

ప్రత్తిపాడు,డిసెంబరు 31: మండలంలోని ధర్మవరం ఆదర్శా విద్యాలయ ప్రాంగణంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ముగ్గుల పోటీలు నిర్వహించారు విద్యార్థినులు , యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి మాగంటి శ్వేత, ద్వితీయ బహుమతి కొనమర్తి రమ్య, తృతీయ బహుమతి వానపల్లి అనంతలక్ష్మి పొందారు. జూనియర్స్ విభాగంలో నానిపల్లిరమ, విడుతూరి వీరలక్ష్మి, దాడి నాగతనస్యలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. సబ్ జూనియర్స్ విభాగంలో మట్టాలక్ష్మి, ఎస్‌వి ప్రసన్న, కందా అరవిందాలు విజేతలుగా నిలిచారు. విజేతలకు స్థానిక సర్పంచ్ మత్సర్ల నాగలక్ష్మి బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా దొడ్డిపట సోమన్నదొర, సంధ్యా, నాగలక్ష్మిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ అధినేతలు దాడి చిన్నారావు, దాడి వెంకటరమణ, నీటి సం ఘం అధ్యక్షుడు బొల్లి సీతారామరాజు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో

కత్తిపూడి:

సత్యనారాయణ	హలో

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	ఎంసీఏ



టీడీపీలో చేరుతున్న పెద్దానాపల్లి యువకులు

'టీడీపీలో యువత భాగస్వామ్యం పెంచుదాం'

ఏలేశ్వరం, డిసెంబరు 31: తెలుగుదేశం పార్టీలో యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి నేతృత్వంలో పెద్దనాపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. గొల్లపల్లి సురేష్, శెట్టి వెంకట అప్పారావు, కీర్తి రాజేష్, గొల్లపల్లి రాము, కర్రి బాబి, భీమన వీరబాబు, వెలుగుల దుర్గ తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వానికి, ప్రజలకు, పార్టీకు మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, కొప్పిశెట్టి సూరి బాబు, ఎంపీటీసీ సభ్యులు భీశెట్టి వెంకట రమణ, జువ్విన వీర్రాజు, కె.వీరం శెట్టి, సూరి శెట్టి సత్తిబాబు, గాది దొంగబాబు, గొల్లపల్లి అరవింద్, వీట్టికాయల అప్పారావు పాల్గొన్నారు.

'సమాజహిత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం'

ఏలేశ్వరం,డిసెంబరు31:పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా సమాజహిత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడిషినల్ ట్రైజరల్ వెలగా వెంకట నగేష్, ఇంటర్నేషనల్ డైరక్టర్ కొత్త శ్రీకాంత్‌ అన్నారు. ఆదివారం వాసవీక్లబ్ ప్లాటినమ్ కపుల్స్ ఏలేశ్వరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ జిల్లా గవర్నర్, ఇన్‌ స్టాలేషన్‌ ఆఫీసర్ సీసీ.వీఎన్‌ మూర్తి, కేబినెట్ సెక్రటరీ సీహెచ్‌ వీ దుర గ్గ ప్రసాద్, రీజినల్ ఛైర్మన్‌ వీవీఎస్ ప్రేమకుమార్, జోన్‌ ఛైర్‌పర్సన్‌ బొండా చైతన్య తదితరులతో కలిసి వెంకట నగేష్, శ్రీకాంత్‌ మాట్లాడుతూ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలన్నారు. అనంతరం క్లబ్ నూతన అధ్యక్షుడు అత్తులూరి సతీష్‌కు మార్, కార్యదర్శి పాబోలు పృధ్వీనారాయణ, కోశాధికారి పిరాట్ల విశ్వనాద్, కో-ఆర్డినేటర్ ఏల్చూరి రాజేంద్ర, పీ.సురేష్, రాతికింది సతీష్ వెలంపల్లి మురళి, సీహెచ్‌ సాయి సత్యారాజ్, కాపుగంటి మోహన్‌ , ఎం.కిషోర్, ఉరనాని తెలనాకుల మోహన్‌ తదితర కార్యవర్గ ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు.



కొండయ్యను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొండయ్య సేవలు అభినందనీయం

శంఖవరం, డిసెంబరు 31: కార్యాలయ అటెండెంట్‌గా పదవీ విరమణ చేసిన కొండయ్య సేవలు అభినందనీయమని జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ అన్నారు. కొండయ్య పదవీ విరమణ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కొండయ్య సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వత రాజబాబు, సర్పంచ్ నక్కా అశ్విని, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, బద్ది రామారావు, పగడాల బాబ్జీ, మేకల కృష్ణ, గుద్దాటి నాగేశ్వరరావు, బచ్చల రమణ, ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సత్తెమ్మతల్లి ఉయ్యాల తాళ్ల ఉత్సవం



పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: సత్తెమ్మతల్లి ఉయ్యాల తాళ్ల ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలు, గరగల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఉయ్యాల తాళ్ల ఉత్సవాన్ని ప్రా రంభించారు. ఆచారం ప్రకారం అమ్మవారికి పొన్నువేసి నివాళి ఇచ్చారు. వీధుల్లో గరగల నృత్యాలతో ప్రత్యేక ఊయల వే సేందకు తాటి చెట్టును రెండెడ్ల బండిపై ఊరేగించి ఊయల వేశారు. ఉయ్యాలతాళ్ల ఉత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు బారులుతీరారు. అనంతరం అమ్మవారికి కుంభం వేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎంపీ తోట

కిర్లంపూడి, డిసెంబరు 31: నిరుపేదలను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులందించి బాధితులకు ఆసరాగా నిలుస్తున్నట్టు కాకినాడ ఎంపీ తోట నరసింహం అన్నారు. చిల్లంగికి చెందిన మాక సత్య నారాయణకు ఆపరేషన్ నిమిత్తం రూ 30 వేల చెక్‌ను ఆయన తన స్వగృహం వీరవరంలో అందించారు. కిర్లంపూడి డీసీ చైర్మన్ చదలవాడ బాబి, ఆడారి మహేష్, పలువురు కృషి వల్ల బాధితులను ఆదుకున్నామ న్నారు. టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమంతోపాటు ఆర్థికంగా కూడా ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గణేశుల, లక్ష్మణరావు, కర్రి వెంకటరమణమూర్తి, శ్యామ్, గరగా పెద్ద కాపు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి సర్వం సిద్ధం





జగ్గంపేట, కిర్లంపూడిలో బొకేలు అమ్ముతున్న వ్యాపారులు

జగ్గంపేట/కిర్లంపూడి, డిసెంబరు 31: జగ్గంపేటలో నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధమయ్యాయి. తమ నాయకుల ఫ్లెక్సీలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. నాయకులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేయడానికి పూలబొకేలను వ్యాపారులు సిద్ధం చేశారు. పలు గ్రామాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, తినుబండారాలు వంటివి మార్కెట్‌లో వెలిశాయి. రంగురంగుల గ్రీటింగ్ కార్డులతో వాణిజ్య వ్యాపారాలు కిటకిటలాడు తున్నాయి. వీధులలో మహిళలు వేసిన రంగవల్లులు 2017కు వీడ్కోలు పలికి2018కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆహ్వానం పలికాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీ సులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.ఆలయాలను అర్చకులు ముస్తాబు చేశారు. సోమవారం రావడంతో శివాలయం, విష్ణు ఆలయం, వేంకటేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. అందువల్ల అన్ని ఏర్పాట్లు చేశారు.



వర్ల రామయ్యను కలిసిన ఈది రత్నజ్యోతి

గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు తీసుకోండి

రాష్ట్ర హైసింగ్ బోర్డు చైర్మన్ వర్ల రామయ్యను గోకవరం ఎంపీపీ

గోకవరం, డిశంబరు31: గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసకోవాలని రాష్ట్ర హైసింగ్ బోర్డు చైర్మన్ వర్ల రామయ్యను గోకవరం ఎంపీపీ ఈది రత్నజ్యోతి అశోక్ కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఇటీవల జరిగిన దళిత తేజం-తెలుగుదేశంలో ఆమె రామయ్యను కలిశారు. గతంలో మాదరిగా ఇద్దరు లబ్ధిదారులు కలిసి రెండు పోర్షన్ల ఇల్లును నిర్మించుకునేలా నిబంధనలను సడలించాలని చైర్మన్ రామయ్యను కోరి నట్టు తెలిపారు. ఆమె వెంట ఎంపీటీసీ ఈది అశోక్ ఉన్నారు.

ఘనంగా ‘ కాలేజీ ఫెస్టివల్’

కిర్లంపూడి, డిసెంబరు 31: మండలంలోని గెద్దనాపల్లి గౌతం జూనియర్ కళాశాలలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కాలేజీ ఫెస్టివల్‌ను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కళాశాల విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలతో చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆదివారం జరిగిన కార్యక్రమానికి అఖిల విద్యా సంస్థ డైరెక్టర్ ఏజీ ప్రసాద్, డెట్ విద్యాసంస్థ డైరెక్టర్ జగ న్నాథం, రాజశేఖర్, పలువురు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గురువుల సూచనలను పాటిస్తూవారు చెప్పిన మార్గంలో పయనిస్తే ఎటువంటి విజయాన్నైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో పంతం కృష్ణ, సూరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సూర్య బలిజల సంక్షేమానికి కట్టుబడ్డాం: రాజప్ప



దర్గాపేటలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మాట్లాడుతున్న హోంమంత్రి చినరాజప్ప

పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: సూర్యబలిజ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం తరుపున అం డగా ఉంటామని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణంలోని పలు వార్డులో ఆదివారం నిర్వహించిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డులో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యలిజలకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 లక్షలతో సామాజిక భవన నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. సూర్యబలిజ పిల్లలకు విద్యాపరంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు మంత్రి అన్నారు. అనంత రం పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురా జు మాట్లాడుతూ సూర్యబలిజలకు కమ్యూనిటీ భవనం నిర్మించడానికి అవసరమైన స్థలం అందుబాటులో లేక ఆలస్యమైనట్టు చెప్పారు. సూర్యబలిజల్లో పేదలకు 55 సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేయాలని ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రిని చైర్మన్ కోరారు. తమ సంఘానికి సామాజిక భవనం నిర్మాణం చేపట్టేందుకు హామీ ఇచ్చిన హోం మంత్రికి సంఘం అధ్యక్షుడు అన్నాబత్తుల అంజిబాబు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 4, 11, 12, 23, 24, 25 వార్డుల్లో తిరుగుతూ ప్రజ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మహిళలు పెద్దఎత్తున ఆయ నకు హారతులిచ్చి ఆయనకు స్వాగతం పలికారు. పట్టణానికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, ఏఎంసీ చై ర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి), టీడీపీ ప ట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూ తిక రాజు, ఆత్మా చైర్మన్ కలకపల్లి రాంబాబు (రాము), సూర్యబలిజ జిల్లా కార్యదర్శి రామ్మోహనరావు, యువజన అధ్యక్షుడు ధరణికోట యోహాన్, సత్తిబాబు, మాం తారపు సూరిబాబు, సాలూరి వెంకటేశ్వరరావు, కోటిపల్లి నారీమణి, ధరణికోట పెద్దిరాజు, మద్దుల వీరబా బు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ క్యాలెండర్‌లు, డైరీల ఆవిష్కరణ



సామర్లకోట, డిసెంబరు 31: సామర్లకోట రైల్వే ఎంప్లాయీస్ సం ఘ్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌లు, డైరీలను ఆదివారం సంఘ రాష్ట్ర నాయకులు బి.రామకృష్ణ, కెవివిరావు విడుదల చేసినట్టు ప్రధాన కార్యదర్శి ఎమ్.రమేష్ తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి తుని వరకు రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘ్ 2017లో ఎంతగానో కృషి చేసిందని 2018లో కూడా ఇదే విధంగా పనిచేస్తామని సంఘ్ సలహాదారుడు కెవివి.రావు అన్నారు. సహచర కార్మికులకు సం ఘం తరపున క్యాలెండర్‌లను, డైరీలను అందజేశారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎమ్.సత్యనారాయణ, వైస్‌చైర్మన్ కెవికె.గోపాల్‌రెడ్డి, బిఇసి సభ్యుడు డి.శ్రీధర్, పి.పాపారావు, నారాయణరావు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	ఎంసీఏ
స్క్రీన్ -2	హలో
రాజవేణి	ఆకలిపోరాటం
కృష్ణవేణి	మాతాంగి
వెంకటరత్నం	ఉన్నది ఒకటే జిందగీ
శ్రీ నాగేశ్వరా	ఇఊ

తోట అయ్యన్న వర్గంలో చేరిన పలువురు

కిర్లంపూడి, డిసెంబరు 31: కాకినాడ ఎంపీ తోట నరసింహం సమక్షంలో వీరవరంలో తామరాడకు చెందిన తోట అయ్యన్న వర్గంలోకి తామరాడ పంచాయతీ 8వ వార్డు సభ్యుడు బవవరపు మరిడియ్య చేరారు. ఆయనను పూలమాలతో సత్కరించి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



నేటి నుంచి పింఛన్ల పంపిణీ

జగ్గంపేట, డిసెంబరు 31: మండలంలోని 16 పంచాయ తీలలో సోమవారం వృద్ధాప్య పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం చేశారు. మండల పరిధిలో దాదాపుగా 8,800 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ఆయా గ్రామాలలో ప్రతి నెల ఒకటి నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. సోమవారం ఉదయం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు కార్యదర్శి గణేష్ బాబు తెలిపారు.





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్థకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse


3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ





పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్





పదేళ్లుగా.. సాగుతూనే...

(ఒకటవ పేజీ తరువాయి)

ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. జిల్లాలో ముఖ్యంగా ఆధునికీకరణలో భాగంగా బ్రాంచ్ ఛానల్స్, లాకుల అభివృద్ధి, హెడ్ స్లూయిజ్‌ల ఏర్పాటు, పంట కాలువలపై వంతెనల ఏర్పాటు వంటి పనులను నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా 2007లో ఆధునికీకరణ నిధులు విడుదల సమయంలో రాజోలు నియోజకవర్గ పరిధిలోని సుమారు 2వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకుగాను కేశనపల్లి కెనల్‌లో ఏర్పాటుకు రూ.8 కోట్ల నిధులతో ప్రణాళిక సిద్ధం చేశారు. అయితే అప్పట్లో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. తాజాగా ప్రస్తుత ప్రభుత్వం రూ.22 కోట్ల ఆధునికీకరణ నిధులు మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి ఆమోదం తెలిపింది. వేసవిలో కెనల్ పనులు పూర్తయితే సుమారు 2వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. నిధులు విడుదలైనప్పుడు ప్రతి వేసవిలో పంట కాలువలు అభివృద్ధి చేస్తున్నప్పటికి అక్కడక్కడ బ్రాంచ్ ఛానల్స్ వద్ద అవుట్‌ఫ్లో స్లూయిజ్‌లు, లాకులు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వాటిని పూర్తి స్థాయిలో మరమ్మతులు నిర్వహిస్తే చుక్కనీరు కూడా వృథా కాకుండా శివారు ప్రాంతాలు సైతం సాగునీరు అందుతుందని రైతులు పేర్కొంటున్నారు. పి.గన్నవరం మండలంలోని



కేశనపల్లిలో రూ. 22 కోట్లలో నిర్వహించనున్న కెనల్ డిజైన్

పోతవరం గ్రామంలో గోరింకల డ్రైన్‌పై ఏర్పాటు చేసిన ట్రఫ్ శిథిలావస్థకు చేరుకుంది. దీని స్థానే నూతన ట్రఫ్‌ను ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో సుమారు 800 ఎకరాల ఆయకట్టుకు ఇబ్బంది ఎదురవుతుందని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ తీరూ కారణమే..

ప్రపంచ బ్యాంకు ఆధునికీకరణ నిధులు విడుదల చేసే సమయంలో కొన్ని నియమనిబంధనలను నియమించింది. మంజూరైన రూ.3,361 కోట్ల ఆధునికీకరణ నిధులతో ఐదేళ్ల కాలంలో పనులను నిర్వహించాలని పేర్కొంది.

దీనిలో మొదటి రెండు సంవత్సరాలు పూర్తిగా పంట విరామం ప్రకటించి పనులను జరిపించాలని, మిగతా మూడేళ్ల కాలంలో సంవత్సరానికి 70 రోజులు నీరందించాలని నిబంధన పెట్టింది. అయితే ఈ పదేళ్ల కాలంగా ఈ పనులను కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు చేస్తూనే ఉన్నాయి. ఎందుకంటే రైతుల వద్ద మెప్పు పొందేందుకు రెండు పంటలకు నీరందించేవారు. దీంతో పనుల పూర్తి కావడం జరగడం లేదు. ప్రతి ఏడాది ప్రతిపాదించిన పనులకు మాత్రమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చి నిధులు కేటాయిస్తూ వస్తున్నారు. ఆధునికీకరణ పనులలో అక్కడక్కడ అవకతవకలు జరుగుతున్నట్టు విమర్శలు కూడా ఉన్నాయి. ఏదీఏమైనప్పటికి సాగునీటి వ్యవస్థను మరింత మెరుగుపర్చాలంటే ప్రభుత్వం ఈ పనులపై దృష్టిసారించి రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

'కొత్త' జీవితం!

(ఒకటవ పేజీ తరువాయి)

తెలియకుండానే అంతగా చొచ్చుకుపోయాయి. స్మార్ట్ ఫోన్ల దయవల్ల దేశంలో అత్యల్ప కాలంలో అత్యధికంగా వాడుకలోకి వచ్చాయి. దీనికి ప్రధాన కారణం యువత అని చెప్పవచ్చు. అయితే మంచి కంటే చెడుకే దీనిని అత్యధికంగా వినియోగిస్తున్నారని సర్వేలు చెప్పే చేదు నిజం. గంటల కొలదీ సోషల్ మీడియాతో గడపడం వల్ల వివిధ రకాల మానసిక రుగ్మతలకు స్వాగతం పలుకుతున్నామనే నిజాన్ని యువత యువత తెలుసుకోవలసి ఉంది. సోషల్ మీడియా మానసిక, శారీరక కుంగుబాటుకు కారణం అవుతోంది. యువతీ, యువకులు వ్యాయామం వంటివి కూడా మానేస్తున్నారు. సోషల్ మీడియాలో తెలియకుండానే విలువైన సమయాన్ని వృథా చేస్తున్నాం. మెదడుతో దాదాపుగా పని లేకుండా పోతుందనేది అందరికీ తెలిసిన నిజమే. నిలకడగా ఉన్న నీటిలో నాచు పేరుకున్నట్టుగా మన మెదడులో పాచి పేరుకుంటుంది. చక్కగా కలుసుకుని మాట్లాడుకునే రోజులు.. కష్టసుఖాలు చర్చించుకునే రోజులు పక్కనపెట్టి.. మనం ప్రాచుర్యం పొందాలనే తపనతో ప్రతికూల ప్రభావం ఎక్కువ అవుతుందని విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు. అందుకని... సోషల్ మీడియా మాయ నుంచి బయట పడటానికి ప్రమాణం చేసుకుని పరిమితం చేద్దాం. అవసరమైన మేరకే వినియోగించుకుందాం.. లేకపోతే వదిలేద్దాం.. దానివల్ల చాలా సమయం దొరుకుతుంది.

● ఆరడుగుల బుల్లెట్‌లా లక్ష్యం ఉండాలి...

'ఒక వ్యక్తి ఉన్నతమైన జీవితాన్ని ఊహించుకోవాలి. తాను ఊహించిన జీవితాన్ని సాకారం చేసుకునే దిశగా ప్రయత్నిస్తే విజయం తప్పక దరి చేరి తీరుతుంది' అంటారు హెన్రీ డేవిడ్ థోరే. ఉన్నతమైన లక్ష్యం ఒకటే అత్యున్నతమైన జీవితాన్ని కాళ్ల దగ్గరకు తెస్తుంది. పరీక్షలకు చదివేశాం. అనుకోకుండా స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యం ప్రతీ క్షణం కళ్ల ముందు కదలాడుతూ ఉండాలి. దాని గురించి శ్రమించాలి. ఈ ఏడాది ప్రారంభ క్షణంలోనే ఏదో ఒక లక్ష్యాన్ని మదిలో బలంగా నాటుకోండి. దానిని పెంచి పెద్దదిగా చేయండి. ఏదైనా కావచ్చు. మంచి మార్కులు సాధించాలి.. ఫలానా జాబ్ కొట్టాలి.. ఇలా సెటిల్ అవ్వాలి.. అలా మన జీవితాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకువెళ్లేది ఏదైనా పర్వాలేదు.. అందుకని మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకుందాం... ఆరడుగుల బుల్లెట్‌లా అది ఉండాలి.

● ఆరోగ్యంతోనే ఆనంద జీవనం...

ఆనందమయ జీవితం గడపాలంటే ఆరోగ్యం ముఖ్యం. అసలు మనిషి ఏది చేయాలన్నా అదే అవసరం. 'ఉదయాన్నే లేచి చూడండి. మీ జేబు ఆశ్చర్యకరంగా 24గంటలతో నిండిపోతుంది. ఇది అన్ని సంపదల కంటే చాలా విలువైనది. మీరే విధంగా సద్వినియోగం చేసుకుంటారో మీ ఇష్టం అని అంటాడు అల్‌బర్ట్ బెన్నెట్.. 'మీ నరాల్లో శక్తి నింపండి. మనకి కావలసినవి ఇనుప కండరాలు, ఉక్కు నరాలు. బలమే జీవనం, బలహీనతే మరణ సదృశం' అంటారు స్వామి వివేకానంద. అంటే మీకు ఈ పాటికే ఆరోగ్యం విశిష్టత అర్థమై ఉంటుంది. ప్రతీరోజూ ఉదయమే లేవడం, వ్యాయామం, యోగా చేయడం, శాఖాహారం ఎక్కువగా తీసుకోవడం, జీవన విధానంలో కాస్త మార్పు చేసుకోవడం వంటివి అలవాటుగా చేసుకోవాలి. సమయం లేదు... కుదరడం లేదు అనేవి పక్కన పెట్టేయాలి. దేశంలో మన రాష్ట్రం ఊబకాయం(ఒబేసిటీ)లో ప్రథమ స్థానంలో ఉంది. 90 శాతం వ్యాధులకు ప్రవేశద్వారం ఊబకాయమే. అందుకే బతకడానికే తిందాం.. వచ్చే ఏడాదికి మన స్థానాన్ని ఊబకాయం సూచీలో చివరికి చేర్చే విధంగా ప్రతీ ఒక్కరూ గట్టి సంకల్పం చేద్దాం.

● చెడు వ్యసనాలకు స్వస్తి..

.మనలోని బాహ్య, అంతర చెడు గుణాల్లో ఒక్కదానికైనా స్వస్తి పలుకుదాం. ఏదో ఒక మంచి అలవాటు చేసుకుందాం. చెడు వ్యసనాలు, దుర్గుణాలు ఇల్లును, ఒళ్లును గుల్ల చేస్తాయి. కుటుంబాన్ని రోడ్డుకీడుస్తాయి. అప్పులపాలవుతాం. ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా కుంగిపోతాం. సమాజంలో లోకువవుతాం. భార్య, పిల్లలు అవమానాలపాలు కావలసి వస్తుంది. ఇదంతా అవసరమా. అలోచించండి. సిగరెట్ మానేద్దాం.. మందు ఆపేద్దాం.. పగ, ప్రతీకారాలను పక్కన పెట్టేద్దాం... కోపాన్ని వదిలేద్దాం... అభిమానం, ఆప్యాయతలను పెంచుదాం వంటి ఏదో ఒక బలమైన ముద్రను మనసులో వేసేద్దాం.

● మన కుటుంబం..

'కుటుంబం సమాజానికి పుట్టినిల్లు. ఇంట్లో సంతోషంగా, ప్రశాంతంగా, ఆప్యాయతగా ఉండేవారు అందరి కంటే ఆనందంగా ఉండగలుగుతారనేది' వాస్తవం. ఒక మంచి ఇంట్లో అందరి కుటుంబ సభ్యులకు సమాన ఆదరణ, సమగౌరవం, అభిమానం, బాగోగులపై శ్రద్ధ ఆ కుటుంబంలోని అందరిపైని ప్రభావం చూపిస్తుంది. ఆనందాన్ని, భద్రతా భావాన్ని పెంచుతాయి. ఖాళీ లేదు, సమయం లేదు అనే మాటలను మానేద్దాం. రెండు చేతులా సంపాదించినా ఆనందం లేకపోతే సాధించేది ఏమీ ఉండదు. కాబట్టి కుటుంబానికి రోజులో కొంత సమయం కేటాయించడం నూతన సంవత్సరం నుంచి మొదలు పెట్టండి. కుటుంబంలో అనుకూల, ఆరోగ్యకర పరిస్థితులు, ఆప్యాయత, అనురాగం, అందరూ కూర్చుని మాట్లాడుకోవడం, ఒకరి అభిప్రాయాలకు మరొకరు గౌరవం ఇవ్వకపోవడం వలనే పిల్లలు చెడుదారులు పడుతున్నారని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. సమస్యను, మనసులో మాటలను ఎవరితో పంచుకోవాలో తెలియక చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. ఎవరు సంపాదించినా కుటుంబం, పిల్లల ఆనందం, సౌఖ్యం కోసమే కదా. మరి రోజులో కొద్ది సమయం ఎందకు గడపలేకపోతున్నాం. అందుకే మంచి కుటుంబానికి ద్వారాలు తెరుద్దాం.

● సమాజానికి కొంత...

మనకు సాధ్యమైనంతలో, వెసులుబాటు ఉన్నంతలో మన చుట్టూ ఉన్న సమాజం మేలు గురించి కూడా ఆలోచన చేద్దాం. కనీసం వారంలో ఏదోక రోజైనా సమాజానికి ఏదో ఒకటి చేయాలని సంకల్పించండి. ఎంతో మంది నిరాశ్రయులు, నిరాదరణకు గురైన వారు, తిండిలేని వారు, చదువుకోవాలని కోరిక ఉన్నా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక కుమిలిపోయే వాళ్లు, కుంగిపోయిన వాళ్లు చాలా మందే మన సమాజంలో ఉన్నారు. వారి గురించి ఆలోచించండి. అలాగే పౌర బాధ్యతను కూడా మరువకండి. నిబంధనలు పాటించడం, మన వంతు కర్తవ్యం నెరవేర్చడం, ఆవేశం తగ్గించుకోవడం అలవాటు చేసుకుందాం. ఇవన్నీ చేసి చూడండి. ఈ ఏడాది రంగుల ప్రపంచం, ఆనంద జీవితం మీ కళ్ల ముందు ఆవిష్కృతమవుతుంది.

మసీదును పరిశీలించిన ఇంటెలిజెన్స్, సీఐడీ, ఏడీజీ

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించిన రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో మౌజన్ దారుణ హత్య ఘటనపై దర్యాప్తు వేగవంతమయింది. ఆదివారం రాత్రి ఇంటెలిజెన్స్ అడిషినల్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు, సీఐడీ అడిషినల్ డీజీ ద్వారాకాతిరుమలరావు లాలాచెరువు మసీదును పరిశీలించారు. స్థానిక మసీదు కమిటీ సభ్యులు, ముస్లింలను సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ అంశాలపై చర్చించారు.

సత్యదేవుని సన్నిధిలో సాదాసీదాగానే ఏర్పాట్లు

దేవాదాయశాఖ ఉత్తర్వులతో పువ్వుల అలంకరణకు నోచుకోని ఆలయం

అన్నవరం, డిసెంబరు 31: సత్యదేవుని సన్నిధిలో నూతన సంవత్సర వేడుకలు ఈఏడాది సాదా సీదాగానే జరగనున్నాయి. హిందూ దేవాలయాలలో నూతన సంవత్సర వేడుకలకు ఆర్భాటాలు చేయరాదన్న ఆదేశాల నేపథ్యంలో అలంకరణ పనులు నిలిపివేశారు. ప్రతీయేటా జనవరి 1వ తేదిన ప్రధానాలయంలో విశేషపూజలు నిర్వహించడంతో పాటుగా ఆలయాన్ని అనివేటి మండపం ఎదురుగా పూల అలంకరణలతో పాటుగా ప్రత్యేక కటౌట్ ఏర్పాటు చేసేవారు. అయితే ఈ ఏడాది కేవలం విశేష పూజలు మాత్రమే చేయనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. దీనిపై భక్తుల నుంచి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. తెలుగు పండుగను విస్మరిస్తే తప్పుగా అభివర్ణించవచ్చునని మిగిలిన వాటిలో ఇటువంటి ఆంక్షలు ఎందుకు విదిస్తున్నారో అర్థం కావడం లేదనేది భక్తుల వాదన సంప్రదాయాలను గౌరవించాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని ఈసందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు.

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమిలావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

హేవళంబి నామసంవత్సర 2018 పంచాంగం క్యాలెండర్

2018 జనవరి JANUARY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

2018 ఫిబ్రవరి FEBRUARY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

2018 మార్చి MARCH

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

2018 ఏప్రిల్ APRIL

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

2018 మే MAY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

2018 జూన్ JUNE

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

2018 జూలై JULY

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

2018 ఆగస్టు AUGUST

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

2018 సెప్టెంబరు SEPTEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

2018 అక్టోబరు OCTOBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

2018 నవంబరు NOVEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

2018 డిసెంబరు DECEMBER

ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

నూతన సంవత్సరానికి స్వాగతం

రావులపాలెం రూరల్, డిసెంబరు 31 : నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కు స్వాగతం పలుకుతూ రంగవల్లులు మండలంలో ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల రంగవల్లులను ఇంటి వాకిళ్లముందు వేసి రంగురంగులతో అలంకరించి గొబ్బెమ్మలతో అలంకరించారు.





మార్కెట్‌లో బొకేల సందడి

రావులపాలెం రూరల్, డిసెంబరు 31 : న్యూఇయర్ వేడుకల్లో బొకేలు రావులపాలెం మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. రంగురంగుల బొకేలు, పూల బుట్టలతో, పళ్లతో ఆకర్షణీయంగా తయారుచేసి విక్రయానికి సిద్ధం చేశారు. వీటిని కొనుగోలుచేసేందుకు మండలంలోని ప్రజలు బారులు తీరి కొనుగోలుచేస్తున్నారు. దీంతో రావులపాలెం మార్కెట్‌లో సందడి వాతావరణం నెలకొంది.

నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

కొత్తపేట, డిసెంబరు 31 : 2018 నూతన సంవత్సరానికి ప్రజలంతా స్వాగత ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నగర ముఖ్యకూడళ్లలో తమ అభిమాన నేతలకు విభిన్న రీతులలో శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు నూతన సంవత్సర ఏర్పాట్లు చేశారు. పూలు,పండ్ల దుకాణాలు కిటకిట లాడుతున్నాయి. శుభాకాంక్షలు తెలిపేందుకు చిన్నా పెద్దా తేడా లేకుండా ఆనందోత్సా హాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి సిద్ధమవుతున్నారు.

ఆత్రేయపురం, డిసెంబరు 31 : 2018కు స్వాగతం చెబుతూ ఇళ్లముందు ముత్యాల ముగ్గులతో పాత సంవత్సరానికి గుడ్‌బై చెబుతున్నారు. గ్రామాల్లో తమ అభిమాన నాయకుల ఫొటోలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. యువత ఆనందోత్సాహలతో ఉల్లాసంగా గడిపారు. ఎస్ఐ జేమ్సరత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. బొబ్బర్లంక, లొల్లలాకులు, ఆత్రే యపురం రేవు సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 12 గంటల సమయంలో కేకలు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను శ్రీకారం చుట్టి సంబరాలు చేసుకున్నారు. హ్యాపీ న్యూఇయర్ అంటూ సంతోషంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్‌లను కట్‌చేశారు.



రావులపాలెంలో ఫరూక్ హత్యకు నిరసనగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

దోషులను కఠినంగా శిక్షించాలి

రావులపాలెం రూరల్, డిసెంబరు 31 : రాజమహేంద్రవరంలో మౌజాన్ ఫరూక్‌ను అతికిరాతంగా హత్యచేసిన దోషులను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. దీనికి నిరసనగా రావులపాలెం జాతీయరహదారిపై ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఫరూక్‌ను హత్యచేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయడంతోపాటు కఠినశిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, వైఎస్ఎంపీపీ దండు వెంకటసుబ్రహ్మణ్యవర్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ముస్లిం సంఘసభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులకు ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు, డిసెంబరు 31 : జొన్నాడ ఏటిగట్టుపై జరిగిన అగ్నిప్రమాద బాధితులకు కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా బాధితులు మారిశెట్టి అనంతలక్ష్మి, సుంకర సత్యవతిలకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వారు ఏటిగట్టుపై తిరికి వ్యాపారం చేసుకునేందుకు రూ.15 వేలతో బట్టలను అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మన శ్రీనివాస్, కర్రి నాగిరెడ్డి, ఆనం వెంకన్న, నాంర్ర నాగమోహనరెడ్డి పాల్గొన్నారు.

బిర్యానీ ఆఫర్లతో షాపుల్లో సందడి

రావులపాలెం రూరల్, డిసెంబరు 31 : ఆదివారం రాత్రి డిసెంబరు 31కి బిర్యానీ ప్రియులకోసం హోటల్ నిర్వాహకులు ఆఫర్లకు తెరలేపారు. రహదారుల చెంతన, రెస్టారెంట్లలోను, ఒక్కో రకమైన ఆఫర్లతో బిర్యానీ అమ్మకందారులు ఆకట్టుకుంటున్నారు. కొన్నిప్రాంతాల్లో వన్‌ప్లస్‌వన్ ఆఫర్, ఫ్యాకేజీ ఆఫర్, బిర్యానీకి థమ్సప్ ఆఫర్, వంద నుంచి 300 వరకు రెస్టారెంట్‌ను బట్టి ఫ్యామిలీ ప్యాక్ ఆఫర్ ఇలా ఆఫర్లమీద ఆఫర్లతో బిర్యానీ ప్రియులను ఆకట్టుకుంటున్నారు.

ముమ్మరంగా దాళ్వా వరినాట్లలో రైతులు

ఆత్రేయపురం, డిసెంబరు 31 : దాళ్వా సాగుకు రైతులు సమాయత్తమయ్యారు. నిర్ణీత సమయంలో రెండో పంటను సాగుచేసుకునేందుకు రైతులు చర్యలు చేపట్టారు. మండలంలోని 5,500 ఎకరాల్లో రబీసాగుకు రైతులు ముమ్మరంగా చర్యలు చేపట్టారు. తాము ఎంచుకున్న విత్తనాలను వెదజల్లు సాగుప్రక్రియను పూర్తిచేసుకుంటున్నారు. దమ్ములు చేసుకుని విత్తన మడులను ఏర్పాటుచేసుకున్నారు. ప్రస్తుతం వరినాట్లను వేసుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. 70 శాతం మేర రైతులు విత్తునాట్లను వేసుకుంటున్నారు. నాట్లలో బీజీబీజీగా ఉన్నారు. యంత్రాల ద్వారా నాట్లు వేసే ప్రక్రియ పూర్తిచేస్తున్నారు. ఇరిగేషన్ ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సాగునీ రందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను నిర్వహించారు.

రైతులు విత్తన ఎంపికతోపాటు నాట్లు వేసుకునే ప్రక్రియను వ్యవసాయాధికారిణి సునీత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. జనవరి రెండో వారంలోగా వరినాట్ల ప్రక్రియ పూర్తిచేసుకుంటే రైతులకు మంచి ఫలితాలు సాధిస్తారని సునీత పేర్కొన్నారు. వరినాట్లలో అలసత్వం వైతే ప్రత్యామ్నాయపంటలవైపు రైతులు దృష్టిసారించాలని ఆమె వివరించారు. జిప్సం, బోరాన్, జింకు సల్ఫేట్‌పై రైతులకు అందజేసినట్టు ఆమె వివరించారు. ప్రస్తుతం రైతులు రబీసాగులో బిజీబిజీగా ఉన్నారు. వ్యవసాయశాస్త్రవేత్తలు రైతు సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.



యంత్రాల ద్వారా వరినాట్లు వేస్తున్న రైతులు

రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానికి ప్రదర్శనకు జొన్నాడ విద్యార్థుల ఎంపిక

ఆలమూరు, డిసెంబర్ 31: రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానికి ప్రదర్శనకు ఆలమూరు మండలం జొన్నాడ విద్యార్థులు ఎంపికైయ్యారు. జిల్లాస్థాయిలో కాకినాడలో జరిగిన విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో జొన్నాడ జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు ప్రథమ, తృతీయస్థానాలు లభించాయి. కాకినాడలో ఈనెల 28, 29 తేదీలలో జరిగిన జిల్లాస్థాయి విద్యావైజ్ఞానిక పోటీలలో డిజిటల్ టెక్నాలజీ సోల్యూషన్స్ విభాగంలో జొన్నాడకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సెల్‌ఫోన్ మైక్రో స్కోప్‌కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి లభించినట్టు పాఠశాల హెచ్ఎం వైఆర్‌కె.శాస్త్రి తెలిపారు. అలాగే స్టైడ్ ప్రొజెక్టర్‌కు తృతీయ స్థానం లభించాయని చెప్పారు. దీంతో విద్యార్థులు కొప్పిశెట్టి సురేంద్ర, రొక్కాల వేణులను రాష్ట్రస్థాయిలో జనవరి 3, 4, 5 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు ఆయన చెప్పారు. జిల్లాస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులు కొప్పిశెట్టి సురేంద్ర, రొక్కాల వేణులతోపాటు గైడ్ టీచర్ చింతా శ్రీనివాసరెడ్డి, జెవీ.ధర్మరాజులను ఆదివారం పాఠశాల హెచ్ఎం వైఆర్‌కె.శాస్త్రి, సర్పంచ్ చాపల రూతియ్య, ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ ద్వారంపూడి దొరబాబు అభినందించారు.



ప్రథమ బహుమతి సాధించిన జొన్నాడ విద్యార్థికి బహుమతి అందిస్తున్న దృశ్యం



సంధిపూడిలో టీడీపీ మండల అధ్యక్షుడు సిద్దిరెడ్డిని పరామర్శిస్తున్న సంజీవ్

సిద్దిరెడ్డికి పలువురు నాయకుల పరామర్శ

ఆలమూరు, డిసెంబరు 31 : ఆలమూరు మండల టీడీపీ అధ్యక్షుడు సిద్దిరెడ్డి వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆదివారం పలువురు నాయకులు పరామర్శించారు. సంధిపూడిలోని ఆయన స్వగృహంలో సిద్దిరెడ్డిని నియోజకవర్గ టీడీపీ యువనేత బండారు సంజీవ్, కలవచర్ల సర్పంచ్ గానుగుల అర్జున రావు, టీడీపీ నేత సలాది నాగేశ్వరరావు, రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సూరపరెడ్డి గోపాలకృష్ణ, ఆలమూరు సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు అడపా ఏసు తదితరులు పరామర్శించారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

ఆత్రేయపురం, డిసెంబరు 31 : కోనసీమ తిరుపతిగా ఖ్యాతినార్జిస్తున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తజనంతో కిటకిటలాడింది. వేకువజామునే స్వామికి గోదావరి జలాలతో అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామిని పుష్పాలతో అలంకరించారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. ధనుర్మాస పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి గోదాదేవికి ప్రత్యేకపూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఏడు వారాల నోము ఆచరిస్తున్న భక్తులు అష్టోత్తర పూజలను నిర్వహించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారికి కల్యాణం రమణీయంగా నిర్వహించారు. అర్చకులు ఖండవిల్లి శ్రీనివాస్, వాడపల్లి శేషు ఆధ్వర్యంలో స్వామికి ఆర్జిత సేవలు నిర్వహించారు. భక్తులకు అన్నసమారాధన జరిగింది. సాయంత్రం ద్రవిడ వేద పారాయణం నిర్వహించారు. స్వామి నిత్యాన్నదాన పథకానికి విరాళాలను అందజేశారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లను నిర్వహించారు. భోగి పండుగ రోజున గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా కేశవస్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు ఏర్పాట్లను నిర్వహించారు.



వాడపల్లిలో వేంకటేశ్వరుని కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

జనార్దనస్వామికి శ్రీపుష్పయాగం

కొత్తపేట, డిసెంబరు 31 : కొత్తపేట వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గల శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామికి ఆదివారం శ్రీపుష్పయాగం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసుల రామచంద్రశర్మ ఆధ్వర్యంలో టీటీడీ వేదపండితులు డి.సాంబశివ సిద్ధాంతి, బాబ్జి బ్రహ్మోత్సవంలో పంచామృతాభిషేకాలు, ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం శ్రీపుష్పయాగం, హోమాలు నిర్వహించారు. విశేషంఖ్యలో భక్తులు పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ధర్మప్రచార కార్యదర్శి నాగరాజు, శ్రీకాకోళపు గోపాలకృష్ణ, శ్రీకాకోళపు సూరిబాబు, ఎస్ఎంయూకే లింగేశ్వరరావు పాల్గొన్నారు.



శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామికి శ్రీపుష్పయాగం నిర్వహించిన దృశ్యం

ఆంజనేయస్వామి గ్రామోత్సవం

రావులపాలెం రూరల్, డిసెంబరు 31 : ముక్కోటి సందర్భంగా రావులపాలెం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజల్లో భాగంగా ఆదివారం స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని పల్లకిలో ఉంచి డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో భక్తులు బారులు తీరి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.



పూర్ణాలంకరణలో ఆంజనేయస్వామి

ఘనంగా లక్షతులసి పూజ

ఆలమూరు, డిసెంబరు 31 : ధనుర్మాసం సందర్భంగా ఆలమూరు నవజనార్దనస్వామి ఆలయంలో ఆదివారం లక్షతులసి పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల సత్యవర్ధనరావు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన లక్షతులసి పూజను ఆలయ ప్రధానార్చకులు ఖండవల్లి సూర్యసత్యనారాయణాచార్యులు, ఖండవల్లి సత్యప్రభాకరాచార్యులుల పర్యవేక్షణలో పలువురు పండితులు హోమాలు, లక్షతులసి పూజలను శాస్త్రోక్తంగా జరిగించారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.



లక్షతులసి పూజ చేస్తున్న వేదపండితులు

అమలాపురం
నియోజకవర్గం
ఆంధ్రజ్యోతి 4
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

ప్రజలు సంతోషంగా ఉండాలి



అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31:
నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు నింపాలని అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు ఆకాంక్షించారు. పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో సాధించిన ఘనవిజయంగా కోనసీమ రైల్వేప్రాజెక్టు నిలుస్తుందని అన్నారు.

అమలాపురంలో పూల దుకాణం



అల్లవరంలో పలావు సెంటర్‌లో సందడి





మొదలైన న్యూఇయర్ సందడి

మార్కెట్ కళకళ

అమలాపురం(ఆంధ్రజ్యోతి),డిసెంబరు 31:
విందు, వినోదాలతో నూతన సంవత్సరానికి యువకులు స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఒకటే సందడి.. అమలాపురం పట్టణంలో హడావుడి అంతా ఇంతా కాదు. పూల షాపుల వద్ద ప్రజలు కిటకిటలాడారు. అలాగే స్వీటు షాపుల వద్ద, బేకరీలు వద్ద కేకులు కొనుగోళ్లు కూడా భారీగానే జరిగాయి. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపారులు ధరలు పెంచేశారు. ఇక బార్ల వద్ద మందుబాబులు బారులు తీరారు. నాన్ వెజిటేరియన్ రెస్టారెంట్లు, హోటళ్లు, పుట్‌పాత్‌పై వేసిన ప్రత్యేక స్టాల్స్ వద్ద నాన్ వెజిటేరియన్ వంటకాలకు మంచి డిమాండ్ ఏర్పడింది. అలాగే ప్రతి ఇంట నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగురంగుల ముగ్గులు వేశారు. మార్కెట్‌కు వచ్చిన కొనుగోలుదారులతో గడియారస్తంభం సెంటర్, హైస్కూల్ రోడ్, ముమ్మిడివరం గేట్, సినిమారోడ్ సెంటర్‌లో ట్రాఫిక్ స్తంభించింది. గత యేడాది పెద్దనోట్ల రద్దుతో నూతన సంవత్సర వ్యాపారాలు అంతంతమాత్రంగానే జరిగాయి. ఈ యేడాది వాటన్నింటినీ అధిగమించి అన్నిరకాల వ్యాపారాలు జోరుగా సాగడంతో వ్యాపారుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఉప్పలగుప్తంలో సందడే సందడి

ఉప్పలగుప్తం, డిసెంబరు 31:
గ్రామాల్లో 2018 సంవత్సరానికి స్వాగతం పలికే కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. అనేక గ్రామాల్లో ప్రత్యేకంగా పూల దుకాణాలు ఏర్పాటు చేశారు. మారుమూల ప్రాంతాల్లో సైతం పలావు సెంటర్లు వెలిశాయి. విరివిగా మాంసం విక్రయాలు జరిగాయి. మద్యంషాపుల వద్ద కోలాహలం పెరిగింది. కొన్ని గ్రామాల్లో చిన్నారులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేశారు. మిఠాయిలు పంచి సంబరం జరుపుకున్నారు. మిఠాయి దుకాణాలు సైతం జనంతో కిక్కిరిశాయి. పూల దుకాణాల వద్ద పుష్పగుచ్ఛాల కోసం జనం బారులు తీరారు.

వేడుకల్లో యూత్ బిజీబిజీ

అల్లవరం, డిసెంబరు 31: 2017కు వీడ్కోలు పలుకుతూ యువకులు ఉత్సాహంగా జోష్‌గా గడిపారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ ప్రధాన కూడళ్లలో పలావు సెంటర్లు, ఫాస్ట్‌పుడ్ సెంటర్లు వెలిశాయి. మద్యంషాపుల వద్ద గతంలో కన్నా రెట్టింపు అమ్మకాలు జరిగాయి. దేవగుప్తం, అల్లవరం, బెండమూర్లంక, కొమరగిరిపట్నం, బోడసకుర్రు, మొగళ్లమూరి, ఓడలరేవు తదితర ప్రధాన సెంటర్లలో పలావు సెంటర్ల వద్ద రద్దీ పెరిగింది.

అమలాపురంలో పలావు సెంటర్ కిటకిట



మెహ్రీన్ మ్యాజిక్
స్పీచ్ అదరహో



హీరోయిన్‌లు అంటే అందాల ఆరబోత.. నాలుగు స్టెప్పులు, మూడు డైలాగులే అని అందరూ అనుకుంటారు. కానీ వారిలోను అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఎంతో కష్టపడి సినిమా రంగంలో రాణిస్తారు. రాజాదిగ్రేట్ ఫేం మెహ్రీన్‌కౌర్ కూడా అలా కష్టపడి ఎదిగిన అమ్మాయే..ఆమె మాటల్లో అది తెలుస్తుంది. అమలాపురంలో జరిగిన కిమ్స్ గ్లిట్జ్-2017 వేడుకల్లో పూర్తిగా తెలుగులో సాగిన ఆమె ప్రసంగం ఓ వ్యక్తిత్వ వికాస పాఠంలా సాగింది. విద్యార్థులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేసింది. జీవితంలో గెలుపోటములు.. కష్టసుఖాలు సహజమని లక్ష్యసాధన కోసం ముందడుగు వేస్తే విజయం ఖాయమని చెప్పారు. జీవితంలో ఎత్తుపల్లాలు ఎలా ఉంటాయో సినిమాల్లోను కూడా అలాగే ఉంటాయన్నారు. నష్టం వచ్చిందనో, పరాజయం పొందామనో ఆగిపోకూడదన్నారు. వైద్యవిద్యలో అమ్మాయిలు మాత్రమే ముందుంటే సరిపోదు.. అబ్బాయిలు పోటీపడి చదవాలని సూచించారు. కృష్ణగాడివీరప్రేమగాథ, రాజా ది గ్రేట్ సినిమాల్లో పలు డైలాగ్‌లు ఆమె చెప్పిన విధానం ఆకట్టుకుంది. వైద్యవిద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అయితే మెహ్రీన్‌కౌర్ ప్రసంగం మొత్తం తెలుగులోనే సాగడం ఆశ్చర్యం కలిగించింది. **అమలాపురం టౌన్, డిసెంబర్ 31:**

కళాకారులకు సత్కారాలు

అమలాపురం టౌన్, డిసెంబరు 31: కళారంగంలో విశేష సేవలందించిన ప్రముఖులను మానవతా స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం అమలాపురం సూర్యనగర్‌లోని కార్యాలయం వద్ద వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కవితల పోటీల విజేతలను ప్రకటించారు. పినిపే సత్యనారాయణ(ప్రథమ), గంటి చంద్రశేఖర్(పొన్నమండ) ద్వితీయ, మోకా రత్నరాజు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థి విభాగంలో యలమంచిలికి చెందిన పెద్దింటి శ్రావ్య, సబ్బెళ్ల వెంకటమహాలక్ష్మి ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. కళారంగ నిపుణులు మహ్మద్ ఖాదర్‌వలీ, ఎం.రాంబాబు, వైజాక్ నాగేశ్వరరావు, గుబ్బల గోవిందరావు, వియ్యారి నాగసుబ్రహ్మణ్యం, మాడా రాము, రేలంగి నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, శీలం రాధాకృష్ణ, కడలి సత్యనారాయణతోపాటు వందమంది కళాకారులను సత్కరించారు. అనంతరం ఇమ్మిడివరప్పాడు మదర్‌థెరెసా అనాథ వృద్ధాశ్రమంలో సేవాసంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.



కార్టూనిస్ట్ రాముకు సత్కారం

ఓడలరేవులో కొనసాగుతున్న దీక్షలు

అల్లవరం, డిసెంబరు 31: ఓఎన్‌జీసీ అధికారులు ఓడలరేవు గ్రామాభివృద్ధికి ఇచ్చిన 18హామీలు నెరవేర్చాలని, లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామంటూ ఓడలరేవు గ్రామస్థులు హెచ్చరించారు. ఓడలరేవు ఓఎన్‌జీసీ టెర్మినల్ ప్లాంటు వద్ద, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద హోరాహోరీగా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఓడలరేవు టెర్మినల్ వద్ద వంటా-వార్పు చేసుకుంటూ నిరసన తెలిపారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు కొల్లు బాబ్జీ, ఎంపీటీసీ సభ్యురాలు నాతి వినీల, గుండుమేను శ్రీను, నాతి లెనిన్‌బాబు, వెంకటరామారావు, మల్లాడి ఉమామహేశ్వరరావు, మందపాటి రామకృష్ణతోపాటు పలువురు రిలే నిరాహారదీక్షల్లో కూర్చున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ గునిశెట్టి చినబాబు తదితరులు వారికి సంఘీభావం తెలిపారు. తానికి వెంకటలక్ష్మి, అవనిగడ్డ సత్యనారాయణమ్మ, నల్లి మంగ, బి.లక్ష్మి, పిప్పర రత్నం, మధుర శరత్‌కుమార్, భూపతి రమేష్, పొన్నమండ ధర్మరాజు తోపాటు పలువురు రిలేదీక్ష ద్వారా నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వి.దొరబాబు తదితరులు మద్దతు తెలిపారు.



దీక్షలో కూర్చున్న యువకులు

ఇంటింటికీ టీడీపీతో సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం రూరల్, డిసెంబరు 31: ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలకు అందుతున్నాయో లేదో తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం వల్ల కలుగుతుందని వివరించారు. పేరూరులో ఆదివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టారు. రజకపేట, ఇందిరానగర్ కాలనీల్లో సమావేశాలు ఏర్పాటుచేసి సమస్యలను తెలుసుకున్నారు. ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆత్మ చైర్మన్ లింగోలు వెంకన్న, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, ఎంపీటీసీ సభ్యులు ముత్తాబత్తుల సత్యనారాయణ, పరంశెట్టి సత్యవేణి, చింతపల్లి సరస్వతి, ఆకుమర్తి రమేష్, చింతపల్లి సత్యనారాయణ, నాయకులు మొయిల శివ, విశ్వనాథశర్మ, మంధా పణికుమార్, అవిడి రాములు, ఇళ్ల రాము, నామన దుర్గారావు, పలివెల నరసింహామూర్తి పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

ఉప్పలగుప్తం, డిసెంబరు 31: సరిపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు నిమ్మకాయల తులసమ్మ(101) ఆదివారం మృతిచెందింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మొత్తం 34 మంది మనుమలు, మునిమనుమలు ఉన్నారు. సర్పంచ్ కట్టా సుబ్బారావు, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి విచారం వ్యక్తం చేశారు.



చంద్రబాబు పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



మినీ ట్రాక్టర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, డిసెంబరు 31: చంద్రబాబు పాలనలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సామంతకుర్రులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తీరగ్రామాల్లో తుపాను షెల్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మించామని ఆయన తెలిపారు. ముందుగా పార్టీ స్థూపంపై తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా రూస్సీ లక్ష్మీగౌరి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొలిశెట్టి చిన బాబు, టీడీపీ మండలాధ్యక్షుడు దాట్ల గోపీరాజు, నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, వేగిరాజు వెంకట్రాజు, కాకిలేటి సూరిబాబు, చింతా శ్రీను, గుబ్బల సత్యనారాయణమూర్తి, గుంటూరి సీతారామరాజు, నడింపల్లి సుబ్బరాజు, పోతుల నరసయ్య, పోతుల అప్పారావు, గుంటూరి శ్రీనురాజు, ఈసకోన సాంబ పాల్గొన్నారు.

జన్మభూమి పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా

అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి అమలాపురం డివిజన్ పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారి పాండాను ప్రభుత్వం నియమించినట్టు ఆర్డీవో బి.వెంకటరమణ తెలిపారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు.

నేడు తాగునీటి సరఫరా బంద్

ఉప్పలగుప్తం, డిసెంబరు 31: ఈనెల 1వ తేదీ సోమవారం తాగునీటి సరఫరా ఉండదని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై.శ్రీధర్ ప్రకటించారు. చల్లపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు పరిధిలో గొల్లవిల్లి, సన్నవిల్లి, ఉప్పలగుప్తం గ్రామపంచాయతీలకు సంబంధించి అన్ని ఓవర్‌హెడ్‌ట్యాంకులకు నీటి సరఫరా ఉండదన్నారు. చల్లపల్లి ప్రాజెక్టు సమీపంలో ప్రధాన పైపు ధ్వంసమైన కారణంగా నీటిసరఫరా నిలిచిపోయిందన్నారు.

విజయప్రసాద్ సేవలు అభినందనీయం

అమలాపురం టౌన్, డిసెంబరు 31: విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన అమలాపురం సబ్‌జైలు సూపరింటెండెంట్ గన్నవరపు విజయప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. పోతుల సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షతన విజయప్రసాద్ పదవీ విరమణ సభ ఆదివారం నిర్వహించారు. జిల్లా జైళ్లశాఖ అధికారి కె.చిన్నారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సబ్‌జైలు హెడ్ వార్డర్ ఎన్.వెంకట్రావు, ఎన్.గోపాలకృష్ణ, రమణ, గన్నవరపు రాజేష్, సరస్వతీరాజు, గెల్లా వెంకటేష్, గెల్లా బాబి పాల్గొన్నారు.

బుద్దిస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్, డిసెంబరు 31: బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో ఆదివారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మట్టా వెంకట్రావు, పండు బుల్లెబ్బాయి, బుద్ధవిహార్ చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు, ఆర్.రాజన్ తదితరులు ఆవిష్కరించారు. జి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జి.శ్రీరాములు, కె.జానకి రాముడు, యు.సుదర్శన్, పి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్రీడల్లో ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్

ఆర్డీవో బీవీ రమణకు పలువురు అభినందనలు

అమలాపురం టౌన్, డిసెంబరు 31: మూడ్రోజుల పాటు కాకినాడలో నిర్వహించిన రెవెన్యూ క్రీడాపోటీల్లో అమలాపురం డివిజన్ ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించిందని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా ఎస్.దివాకర్ తెలిపారు. అమలాపురం డివిజన్ జట్టును ముందుండి నడిపించిన ఘనత ఆర్డీవో బీవీ రమణకు దక్కుతుందని వివరించారు. అమలాపురం డివిజన్ క్రీడాకారులు పలు పోటీల్లో విన్నర్స్‌గా నిలిచారు. వారిలో బాల్‌బ్యాడ్మింటన్‌లో అడపా సుబ్రహ్మణ్యం, బి.గోపాలకృష్ణ, మూర్తి, రమేష్, సీహెచ్ భాస్కర్ ఉన్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో ఏవీఎస్ రాజేష్, పి.హరికృష్ణ, సింగిల్స్‌లో



డివిజన్ జట్టుకు సారథ్యం వహించిన ఆర్డీవో బీవీ రమణ



ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించిన జట్టు

పి.హరికృష్ణ విజేతలుగా నిలిచారు. వందమీటర్ల పరుగుపందెంలో ఎలిపే అనిత, వడ్డి సత్యవతి, క్యారమ్స్‌లో రాయుడు, సీహెచ్ రేణుక, ప్రసన్న విజేతలుగా నిలిచారు. 400మీటర్ల రిలే పరుగుపందెంలో ఇ.అనిత, ఎన్.భారతి, మంగాదేవి, పి.నాగపద్మ విజేతలుగా నిలిచారు. ఇక బాస్కెట్‌బాల్‌లో వాసా ఎస్.దివాకర్, కబడ్డీలో ఆర్డీవో బీవీ రమణ రన్నర్స్‌గా నిలిచారు. జావెలిన్ త్రోలో ఆర్.భాస్కరరావు, పరుగుపందెంలో సూర్యనారాయణ విన్నర్స్‌గా నిలిచారు. ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ దక్కించుకున్న అమలాపురం డివిజన్ జట్టు నాయకుడు, ఆర్డీవో బీవీ రమణకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆర్థికశాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రెవెన్యూశాఖ కార్యదర్శి మన్మోహన్‌సింగ్ తదితరులు ఫోన్లు చేసి అభినందించారు.

'మౌజన్ హత్య దారుణం'

అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: రాజమహేంద్రవరం ముస్లిం ప్రార్థనామందిరంలో మౌజన్ మహ్మద్‌ఫరూఖ్ దారుణహత్యను అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎక్కడా మత విద్వేషాలను రెచ్చగొట్టే సంస్కృతి లేదని, ప్రజలంతా శాంతి సామరస్యంతో మెలగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. మౌజన్ హత్యకేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపేందుకు చంద్రబాబు ఆదేశాలు జారీచేశారని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

అమలాపురం టౌన్, డిసెంబరు 31: రాజమహేంద్రవరం మసీదులో మౌజన్‌ను అతికిరాతకంగా హత్యచేసిన వారిని తక్షణం అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ముస్లిం సంఘం నాయకుడు షేక్‌అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. హిందూ, ముస్లింలు ఐక్యంగా జీవిస్తున్న ప్రాంతంలో అలజడి సృష్టించడానికి ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం పెద్దలు రజా అబ్బాస్, షబ్బర్, కర్రార్ హుస్సేన్, మూసా హుస్సేన్, మున్నా, ఇమ్రాన్, అబ్బాస్, అబ్బాస్ అలీ, ఖ్వాజాబాబు తదితరులున్నారు.

కొత్త సంవత్సరాన్ని మంచి పనితో ఆరంభించండి

అమలాపురం రూరల్, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని మద్యం మత్తులో కాకుండా సమాజం గర్వించే ఏ చిన్న మంచిపనితోనైనా స్వాగతించాలని కోరుతూ జనవిజ్ఞానవేదిక జిల్లాశాఖ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. బండారులంక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభమైన మద్యపాన వ్యతిరేక ర్యాలీని సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతా శంకరమూర్తి, ఉప్పుగంటి భాస్కరరావు, మాడా మాధవి, బానిన శివన్నారాయణ, బీఎన్ వెంకటేశ్వరరావు, జి.నాగేంద్రరాజు, జి.పుల్లయ్యశెట్టి, జి.స్వామిప్రసాద్, జి.రాధామాధవ్ పాల్గొన్నారు.



మద్యపాన వ్యతిరేక ర్యాలీ

'ప్రజల అండతో జగన్ సీఎం'

అల్లవరం, డిసెంబరు 31: వైసీపీ నేత జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు అండగా నిలవాలని, వైసీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ కార్యక్రమాలు సాధ్యమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గుండెపూడి గ్రామంలో వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, వైసీపీ నాయకులు కొనుకు బాపూజీ, బొమ్మి ఇజ్రాయిల్, గుంటూరి బాలరాజు, గుంటూరి కృష్ణంరాజు, గ్రామసర్పంచ్ పినిపే ప్రకాశరావు, కలగట ఏసు, కొపనాతి వెంకటేశ్వరరావు, పెనుమాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండలో పాల్గొన్న మాజీ మంత్రి విశ్వరూప్

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

శతాధిక వృద్ధురాలి మృతి



ఉప్పలగుప్తం, డిసెంబరు 31: సరిపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు నిమ్మకాయల తులసమ్మ(101) ఆదివారం మృతిచెందింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మొత్తం 34 మంది మనుమలు, మునిమనుమలు ఉన్నారు. సర్పంచ్ కట్టా సుబ్బారావు, ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి విచారం వ్యక్తం చేశారు.

చంద్రబాబు పాలనలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



మినీ ట్రాక్టర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

అల్లవరం, డిసెంబరు 31: చంద్రబాబు పాలనలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించామని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. సామంతకుర్రులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తీరగ్రామాల్లో తుపాను షెల్టర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మించామని ఆయన తెలిపారు. ముందుగా పార్టీ స్థూపంపై తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింతా ఝాన్సీ లక్ష్మీగౌరి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొలిశెట్టి చినబాబు, టీడీపీ మండలాధ్యక్షుడు దాట్ల గోపీరాజు, నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, వేగిరాజు వెంకట్రాజు, కాకిలేటి సూరిబాబు, చింతా శ్రీను, గుబ్బల సత్యనారాయణమూర్తి, గుంటూరి సీతారామరాజు, నడింపల్లి సుబ్బరాజు, పోతుల నరసయ్య, పోతుల అప్పారావు, గుంటూరి శ్రీనురాజు, ఈసకోన సాంబ పాల్గొన్నారు.

జన్మభూమి పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారి పాండా

అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి అమలాపురం డివిజన్ పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారి పాండాను ప్రభుత్వం నియమించినట్టు ఆర్డీవో బి.వెంకటరమణ తెలిపారు. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

నేడు తాగునీటి సరఫరా బంద్

ఉప్పలగుప్తం, డిసెంబరు 31: ఈనెల 1వ తేదీ సోమవారం తాగునీటి సరఫరా ఉండదని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వై.శ్రీధర్ ప్రకటించారు. చల్లపల్లి ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు పరిధిలో గొల్లవిల్లి, సన్నవిల్లి, ఉప్పలగుప్తం గ్రామపంచాయతీలకు సంబంధించి అన్ని ఓవర్‌హెడ్‌ట్యాంకులకు నీటి సరఫరా ఉండదన్నారు. చల్లపల్లి ప్రాజెక్టు సమీపంలో ప్రధాన పైపు ధ్వంసమైన కారణంగా నీటిసరఫరా నిలిచిపోయిందన్నారు.

విజయప్రసాద్ సేవలు అభినందనీయం

అమలాపురం టౌన్, డిసెంబరు 31: విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన అమలాపురం సబ్‌జైలు సూపరింటెండెంట్ గన్నవరపు విజయప్రసాద్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. పోతుల సుభాష్‌చంద్రబోస్ అధ్యక్షతన విజయప్రసాద్ పదవీ విరమణ సభ ఆదివారం నిర్వహించారు. జిల్లా జైళ్లశాఖ అధికారి కె.చిన్నారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సబ్‌జైలు హెడ్ వార్డర్ ఎన్.వెంకట్రావు, ఎస్.గోపాలకృష్ణ, రమణ, గన్నవరపు రాజేష్, సరస్వతీరాజు, గెల్లా వెంకటేష్, గెల్లా బాబి పాల్గొన్నారు.

బుద్ధిస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్, డిసెంబరు 31: బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో ఆదివారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మట్టా వెంకట్రావు, పండు బుల్లెబ్బాయి, బుద్ధవిహార్ చైర్మన్ నాగాబత్తుల ప్రసాదరావు, ఆర్.రాజన్ తదితరులు ఆవిష్కరించారు. జి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జి.శ్రీరాములు, కె.జానకిరాముడు, యు.సుదర్శన్, పి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్రీడల్లో ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్

ఆర్డీవో బీవీ రమణకు పలువురు అభినందనలు

అమలాపురం టౌన్, డిసెంబరు 31: మూడ్రోజుల పాటు కాకినాడలో నిర్వహించిన రెవెన్యూ క్రీడాపోటీల్లో అమలాపురం డివిజన్ ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించిందని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసా ఎస్.దివాకర్ తెలిపారు. అమలాపురం డివిజన్ జట్టును ముందుండి నడిపించిన ఘనత ఆర్డీవో బీవీ రమణకు దక్కుతుందని వివరించారు. అమలాపురం డివిజన్ క్రీడాకారులు పలు పోటీల్లో విన్నర్స్‌గా నిలిచారు. వారిలో బాల్‌బ్యాడ్మింటన్‌లో అడపా సుబ్రహ్మణ్యం, బి.గోపాలకృష్ణ, మూర్తి, రమేష్, సీహెచ్ భాస్కర్ ఉన్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో ఏవీఎస్ రాజేష్, పి.హరికృష్ణ, సింగిల్స్‌లో పి.హరికృష్ణ విజేతలుగా నిలిచారు. వందమీటర్ల పరుగుపందెంలో ఎలిపే అనిత, వడ్డి సత్యవతి, క్యారమ్స్‌లో రాయుడు, సీహెచ్ రేణుక, ప్రసన్న విజేతలుగా నిలిచారు. 400మీటర్ల రిలే పరుగుపందెంలో ఇ.అనిత, ఎన్.భారతి, మంగాదేవి, పి.నాగపద్మ విజేతలుగా నిలిచారు. ఇక బాస్కెట్‌బాల్‌లో వాసా ఎస్.దివాకర్, కబడ్డీలో ఆర్డీవో బీవీ రమణ రన్నర్స్‌గా నిలిచారు. జావెలిన్ త్రోలో ఆర్.భాస్కరరావు, పరుగుపందెంలో సూర్యనారాయణ విన్నర్స్‌గా నిలిచారు. ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ దక్కించుకున్న అమలాపురం డివిజన్ జట్టు నాయకుడు, ఆర్డీవో బీవీ రమణకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆర్థికశాఖ కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, రెవెన్యూశాఖ కార్యదర్శి మన్మోహన్‌సింగ్ తదితరులు షీల్డును అందుకున్నారు.



డివిజన్ జట్టుకు సారథ్యం వహించిన ఆర్డీవో బీవీ రమణ



ఆల్‌రౌండ్ చాంపియన్‌షిప్ సాధించిన జట్టు

'మౌజన్ హత్య దారుణం'

అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: రాజమహేంద్రవరం ముస్లిం ప్రార్థనామందిరంలో మౌజన్ మహ్మద్‌ఫరూఖ్ దారుణహత్యను అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎక్కడా మత విద్వేషాలను రెచ్చగొట్టే సంస్కృతి లేదని, ప్రజలంతా శాంతి సామరస్యంతో మెలగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. మౌజన్ హత్యకేసులో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపేందుకు చంద్రబాబు ఆదేశాలు జారీచేశారని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని చెప్పారు.

అమలాపురం టౌన్, డిసెంబరు 31: రాజమహేంద్రవరం మసీదులో మౌజన్‌ను అతికిరాతకంగా హత్యచేసిన వారిని తక్షణం అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ముస్లిం సంఘం నాయకుడు షేక్‌అబ్దుల్ ఖాదర్ డిమాండ్ చేశారు. హిందూ, ముస్లింలు ఐక్యంగా జీవిస్తున్న ప్రాంతంలో అలజడి సృష్టించడానికి ఇటువంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘం పెద్దలు రజా అబ్బాస్, షబ్బర్, కర్రార్ హుస్సేన్, మూసా హుస్సేన్, మున్నా, ఇమ్రాన్, అబ్బాస్, అబ్బాస్ అలీ, ఖ్వాజాబాబు తదితరులున్నారు.

కొత్త సంవత్సరాన్ని మంచి పనితో ఆరంభించండి

అమలాపురం రూరల్, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని మద్యం మత్తులో కాకుండా సమాజం గర్వించే ఏ చిన్న మంచిపనితోనైనా స్వాగతించాలని కోరుతూ జనవిజ్ఞానవేదిక జిల్లాశాఖ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. బండారులంక పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభమైన మద్యపాన వ్యతిరేక ర్యాలీని సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతా శంకరమూర్తి, ఉప్పుగంటి భాస్కరరావు, మాడా మాధవి, బాసిన శివన్నారాయణ, బీఎన్ వెంకటేశ్వరరావు, జి.నాగేంద్రరాజు, జి.పుల్లయ్యశెట్టి, జి.స్వామిప్రసాద్, జి.రాధామాధవ్ పాల్గొన్నారు.



మద్యపాన వ్యతిరేక ర్యాలీ

'ప్రజల అండతో జగన్ సీఎం'

అల్లవరం, డిసెంబరు 31: వైసీపీ నేత జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు అండగా నిలవాలని, వైసీపీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ కార్యక్రమాలు సాధ్యమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గుండెపూడి గ్రామంలో వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి, వైసీపీ నాయకులు కొనుకు బాపూజీ, బొమ్మి ఇజ్రాయిల్, గుంటూరి బాలరాజు, గుంటూరి కృష్ణంరాజు, గ్రామసర్పంచ్ పినిపే ప్రకాశరావు, కలగట ఏసు, కొపనాతి వెంకటేశ్వరరావు, పెనుమాల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



రచ్చబండలో పాల్గొన్న మాజీ మంత్రి విశ్వరూప్

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	11000-11500
కొత్తకొబ్బరి (రెండవరకం)	10000
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	8000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12500
గటగట (వెయ్యి)	7,500
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	12000-13000
కొత్త(పచ్చి) (వెయ్యి)	11500-12500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	150	350
చక్రకేళి (తెలుపు)	150	300
ఎర్రచక్కెర కేళి	300	400
అమృతపాణి	250	320
బుషావళి	140	300
అరటి (బొంత)	100	300

- రావులపాలెం

3 నుంచి దశావతార ఉత్సవాలు

రాయవరం, డిసెంబరు 31: రాయవరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 3 నుంచి 12వ తేదీ వరకు 38వ దశావతార ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భక్త సంఘం సభ్యులు ఆదివారం తెలిపారు. ప్రతీరోజు ఉదయం, సాయంత్రం స్వామివారి అవతారాలు అలంకరణ జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.





రామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేక్‌ను కట్ చేస్తున్న కవల జంటలు

నూతన సంవత్సరానికి కవలలతో స్వాగతం

అనపర్తి, డిసెంబరు 31 : సాధారణంగా ఒక పాఠశాలలో ఒకటి లేదా రెండు కవలలు విద్యనభ్యసించడం చూస్తుంటాం. అనపర్తిలోని శ్రీరామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడుగురు కవల విద్యార్థులు విద్యనభ్యసించడం విశేషం. నూతన సంవత్సర వేడుకలు వినూత్నంగా జరపాలన్న ఆలోచనతో ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి వారితో కేక్ కట్ చేయించారు. ఆయన మాట్లాడుతూ ఏడు కవలలు ఇక్కడ విద్యనభ్యసించడం ఆనందంగా ఉందని వీరిలో ఒక కవల మినహా మిగిలిన కవలలందరి పేర్లూ రామలక్ష్మణులు కావడం మరో విశేషమన్నారు. అంతేకాకుండా కవలల్లో నాలుగు కవలలను పోల్చుకోవడం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూడా కష్టతరం కావడం మరో విశేషమని అన్నారు. ఈ సంరదృంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కవల జంటలకు నూతన సంవత్సన శుభాకాంక్షలు తెలిపారు.



తొస్సిపూడిలో సంపద తయారీ పనులను పరిశీలిస్తున్న రిసోర్సుపర్సన్ బాబి

చురుగ్గా సంపద తయారీ పనులు

బిక్కవోలు, డిసెంబరు 31: తొస్సిపూడిలో చెత్త నుంచి సంపద తయారీ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆదివారం జిల్లా రిసోర్సుపర్సన్ ఎంఎస్ఎన్ రెడ్డి వాటిని పరిశీలించారు. సెలవు రోజున కూడా దగ్గరుండి వాటి పనులు చేయిస్తున్న సర్పంచ్ సూరారెడ్డి, కార్యదర్శి సంజీవరెడ్డిని అభినందించారు. గతంలో తడిచెత్తను ప్లాట్‌ఫారమ్‌పై ఆరబెట్టి నిల్వ వుంచేవారన్నారు. అలా కాకుండా తొట్టెలకు రంధ్రాలు చేసి అందులో తడిచెత్త వేస్తే సమయం ఆదా అవుతుందన్నారు. రైతుల వద్ద సేకరించిన పేడతో తయారయ్యే వర్మికంపోస్టులో సగం వారికి ఉచితంగా అందిస్తామన్నారు. ఈ వర్మి కంపోస్టు వినియోగించి తయారైన పంటలు ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు ఇస్తాయని ఆయన పేర్కొన్నారు.



అంగరలో స్వామివారికి విరాళం అందజేస్తున్న వెంకట్రాజు దంపతులు

శ్రీవైభవ వెంకటేశ్వరస్వామికి
లక్ష విరాళం

కపిలేశ్వరపురం, డిసెంబరు 31: మండలంలోని అంగరలో కొలువైయున్న శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామికి దాత రూ.లక్ష విరాళం అందజేశారు. కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన పెంటపాటి వెంకటరాజు దంపతులు ఆలయ అభివృద్ధి నిమిత్తం ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాత వెంకట్రావు దంపతులను కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి పెద్దింశెట్టి రామస్వామి, సభ్యులు వాసా కోటేశ్వర్రావు, గుడిమెట్ల బసవశంకర్రావు, వెల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	**అదిరింది**
సత్యగౌరి	**ఒక్కడు మిగిలాడు**

జన్మభూమి షెడ్యూలు ఖరారు

అనపర్తి, డిసెంబరు 31: మండలంలో జన్మభూమి తేదీలు ఖరారు చేసినట్లు ఎంపీడీవో మాలతి తెలిపారు. ఈనెల 2 నుంచి 7వ తేదీ వరకు జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. 2వ తేదీ ఉదయం పీరా రామచంద్రపురం మధ్యాహ్నం దుప్పలపూడి, 3వ తేదీన ఉదయం ఎల్ఎన్ పురం మధ్యాహ్నానం కొప్పరవం, 4వ తేదీ ఉదయం కుతుకులూరు, మద్యాహ్నం రామవరం, 5వ తేదీ ఉదయం పెడపర్తి, మద్యాహ్నం పులగుర్త, 6వ తేదీ ఉదయం పొలమూరు, మద్యాహ్నం మహేంద్రవాడ గ్రామాలలోను, 7వ తేదీన అనపర్తిలోను జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సభలకు అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు.



జిల్లాయూత్ అధ్యక్షుడిగా సురేష్

బిక్కవోలు, డిసెంబరు 31: యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడిగా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లికి చెందిన యువశక్తి సంఘ అధ్యక్షులు గొల్లపల్లి సూర్యనారాయణ ఎన్నికయ్యారు. బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలోని చైతన్య యూత్ సామాజిక భవనం లో రాష్ట్ర యువజన సంఘాల సమితి సంయుక్త కార్యదర్శి జిఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నికలు జరిగాయి. జిల్లా కార్యదర్శిగా కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన వరణ వీరబాబు, కోశాధికారిగా కాకినాడకు చెందిన సాలిక వేణిబాబు, ఉపాధ్యక్షులుగా సఖిరెడ్డి రాహుల్, సంయుక్త కార్యదర్శిగా తొస్సిపూడికి చెందిన జి.నారాయణరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు పి.బాపిరాజు, మాజీ అధ్యక్షులు నరసింహమూర్తి, ఎన్‌వైకె వలంటీర్ ఎం.సూర్యభాస్కరరెడ్డి, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 105 మంది యువజన సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరు నోడల్ అధికారులు వీరే..

బిక్కవోలు, డిసెంబర్ 31: మండలంలో 2 నుంచి 11 వరకు నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు నోడల్ అధికారులను నియమించినట్లు మండల విద్యాశాఖాధికారి వై.శివరామకృష్ణయ్య తెలిపారు. బిక్కవోలుకు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాఘవరెడ్డి, రంగాపురంకు మెయిన్ పాఠశాల హెచ్‌ఎం సునీత, ఇళ్లపల్లికి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, కాపవరంకు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఇవిఎస్. ప్రసాద్, కొమరిపాలెంకు మెయిన్ పాఠశాల హెచ్‌ఎం అప్పారావు, కొంకుదురుకు ఉన్నతపాఠశాల హెచ్‌ఎం కె.అమ్మిరెడ్డి, తొస్సిపూడి, పందలపాక గ్రామాలకు పందలపాక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణమూర్తి, బలభద్రపురంకు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టి. చెల్లారావు, మెళ్లూరుకు ఉన్నతపాఠశాల హెచ్‌ఎం కె.మూర్తి, ఆరికరేవులకు యూపీ స్కూల్ హెచ్‌ఎం జి. సత్తిరెడ్డి, ఆర్ఎస్. పేటకు మెయిన్ పాఠశాల హెచ్‌ఎం పి. రాజకుమారి, ఊలపల్లికి ఉన్నతపాఠశాల హెచ్‌ఎం చిన్నారావు నియమితులయ్యారని ఆయన వివరించారు.



ప్రాజెక్టరు ద్వారా యోగా చేస్తున్న యోగా సాధకులు

యోగాతో ఆరోగ్యం పదిలం

బిక్కవోలు, డిసెంబరు 31: ప్రతిరోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యం పదిలమని కొమరిపాలెం అరవింద యోగశాల గురువు తాడి అరవిందం పేర్కొన్నారు. ఈయన ఆధ్వర్యంలో ఆదివారం కొమరిపాలెంలో ఉపగురువులు రామకృష్ణారెడ్డి, ఆంజనేయరెడ్డి, రామారెడ్డిల పర్యవేక్షణలో పందలపాక సూరారెడ్డి నర్సింగ్ హోమ్ అధినేత కృష్ణారెడ్డి అంతర అవయవాల పనితీరు పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను ప్రొజెక్టరు ద్వారా వివరించారు. అనంతరం యోగా గురువు ఏయే యోగాసనాల ద్వారా వీటిని పరిరక్షించుకోవచ్చో వివరించారు. కార్యక్రమంలో యోగా సాధకులు బలభద్రపురం నుండి పురుషోత్తమరెడ్డి, గంగరాజు, రాయవరం నుంచి ఫణికృష్ణారెడ్డి, పందలపాక నుండి ముత్యాలరాము సభ్యులు, గొల్లల మామిడాడ నుంచి సాయి సభ్యులు, కొమరిపాలెం వాకింగ్ ట్రాక్ సభ్యులు, జిల్లా పంచాయతీల రిసోర్సుపర్సన్ ఎం.బాబీ, పంచాయతీ కార్యదర్శులు బులివీరన్న, సంజీవరెడ్డి, పార్వతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఆరాధనోత్సవాలలో గాత్ర కచేరి చేస్తున్న గాయని(ఫైల్)

2 నుంచి అనపర్తిలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

అనపర్తి, డిసెంబరు 31: అనపర్తిలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో శ్రీ శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల పాటు త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు సమితి కోశాదికారి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ఆకొండి శ్రీనివాసరాజారావు గాత్ర కచేరితో ఉత్సవాలు ప్రారంభమౌతాయని 3న శాస్త్రీయ కూచిపూడి , జానపద నృత్య ప్రదర్శనలు, 4వ తేదీన గొర్తి సుబ్రహ్మణ్య శర్మచే వామనావతార వైభవం ఆధాత్మిక ప్రసంగం, 5వ తేదీన పురాణం విజయలక్ష్మి భాగవతారిణిచే రుక్మిణి కళ్యాణం హరికథ, 6వ తేదీన యనమండ్ర శ్రీనివాస శర్మచే గాత్ర కచేరి, 7వ తేదీన ఉమారామలింగేశ్వర వేద శాస్త్ర పరిషత్ 25వ వార్షికోత్సవ వేడుకలు, అదే విధంగా గీతా జ్ఞాన యజ్ఞం కార్యక్రమాలు, 8వ తేదీన నాదస్వర కచేరి, 8, 9 తేదీలలో వర్తమాన సమాజంపై రామాయణ ప్రభావం అనే అంశంపై గరికిపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమాలలో సంగీత ప్రియులు, సంగీతాభిమానులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గ్రీటింగ్ దుకాణాలు వెలవెల

కపిలేశ్వరపురం, డిసెంబరు 31: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన గ్రీటింగ్ షాపులు వెలవెలబోయాయి. కపిలేశ్వరపురంలో ఏర్పాటు చేసిన గ్రీటింగ్‌షాపు నిర్వాహకుడు చిట్టూరి చక్రవర్తి మాట్లాడుతూ వేల రూపాయలు వెచ్చించి గ్రీటింగులు కొనుగోలు చేసినప్పటికీ కనీసం పెట్టుబడి కూడా రాక నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేసాడు.

జన్మభూమి గ్రామసభలలో వర్మికంపోస్ట్ స్టాల్స్ ఏర్పాటు

బిక్కవోలు, డిసెంబర్ 31: ఈనెల 2 నుంచి 11 వరకూ జిల్లాలో జరిగే జన్మభూమి-మాఊరు జన్మభూమి గ్రామసభలలో వర్మికంపోస్టు స్టాల్స్ ఏర్పాటు చేయాలని మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీల రిసోర్సుపర్సన్ ఎంఎస్ఎన్. రెడ్డి తెలిపారు. వర్మికంపోస్టు వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించాలని, వీటికి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా ఈ వర్మికంపోస్టు లభ్యమౌతుందని వాటి వివరాలను, వాటిని అందించే పంచాయితీల ఫోన్ నెంబర్లను వారికి అందుబాటులో వుంచాలని ఆయన ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.

2నుంచి క్రీడా జన్మభూమి

కాకినాడస్పోర్ట్స్, డిసెంబరు 31: ఆంధ్ర ప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా క్రీడామండలి ఆధ్వర్యంలో ఈ నెల 2నుంచి క్రీడాజన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో సయ్యద్‌సాహెబ్ ఆదివారం తెలిపారు. 2 నుంచి 11 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా పంచాయతీ, మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తామన్నారు. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్యారమ్స్, అథ్లెటిక్స్, కోతికొమ్మచ్చి, గోలి ఆటలు, బాలికలకు కబడ్డీ, ఖోఖో పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు 0884-2375529, 9985 113210 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



పేదలకు దుస్తులు పంపిణీచేస్తున్న దృశ్యం

కరప, డిసెంబర్ 31: గొడ్డటిపాలెం బీలీవర్స్ చర్చ్‌లో ఆదివారం పాస్టర్ మేడపాటి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అందరికీ మంచి జరగాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పలివెల సత్యనారాయణ మాట్లాడుతూ చర్చ్ ద్వారా పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. అనంతరం వందమంది పేదలకు పలివెల సుధాకర్ సమకూర్చిన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్దలు సింగిసిడి చినబాబు, మేడపాటి కృపావరం, సింగిసిడి నాని, గంజా రాంబాబు, వాసంశెట్టి వెంకట్రావు, నవరపు బాపూజీ, పలివెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వేడుకల సందడి

యానాం, డిసెంబరు 31: యానాం నియోజకవర్గంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు సందడి నెలకొంది. వస్త్ర దుకాణాలు, హోటళ్ళు, స్వీట్ స్టాల్స్, బేకరి షాపులు, పండ్ల దుకాణాలు, గ్రీటింగ్ కార్డుల షాపులు సందడిగా మారాయి. యానాంలోని ఆయా హోటళ్ల ఫుడ్ ఐటమ్స్‌పై పలు ఆఫర్లు ప్రకటించగా, ఆయా స్వీట్ స్టాల్స్‌లో వివిధ రకాల స్వీట్స్‌తో ఆకట్టుకుంటున్నాయి. పలు బేకరీలలో వివిధ ఆకారాల్లో రంగు రంగుల కేకులను సిద్ధం చేశారు. పుదుచ్చేరి పర్యాటక శాఖ ఆధీనంలో యానాంలో నిర్వహిస్తున్న సీగల్స్ రిస్టారెంట్ వద్ద ఫుడ్ కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక సీగల్స్ కెఫే వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ కౌంటర్‌లో ఉదయం నుంచి చికెన్ తందూరీలను సిద్ధం చేశారు. రంగవల్లులకు సంబంధించిన వివిధ రకాల రంగులను తోపుడు బండ్లపై విక్రయించారు.

సీగల్స్ రెస్టారెంట్‌లో..

యానాం, డిసెంబరు 31: పుదుచ్చేరి పర్యాటకశాఖ అధీనంలో ఉన్న యానాం సీగల్స్ రెస్టారెంట్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సీగల్స్ రెస్టారెంట్‌లో పుదుచ్చేరి పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు నేతృత్వంలో ఆదివారం రాత్రి ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. పుదుచ్చేరి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఫీల్ ద బ్రీజ్ -2018 నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, పర్యాటకుల నుంచి మంచి స్పందన రావడంతో ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఈ సందర్భంగా కుర్రకారును ఉర్రూతలూగించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను, సంగీత విభావరిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా స్థానిక ఫెర్రీరోడ్డులో ప్రత్యేకంగా సంగీత విభావరిని నిర్వహించారు. ఈ ఏర్పాట్లను సీగల్స్ యూనిట్ మేనేజర్ మురళీధరణ్ పర్యవేక్షించారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌కు కరప ప్రాజెక్ట్ ఎంపిక


అవార్డు స్వీకరిస్తున్న కరప విద్యార్థులు, గైడ్ టీచర్

కరప, డిసెంబర్ 31: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు కరప జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ ఎంపికైనట్లు హెచ్ఎం డీఎస్ రామకృష్ణ తెలిపారు. కాకినాడలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో కరప హై స్కూల్ ప్రదర్శించిన వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ వాటర్ బాడీ కన్సర్వేషన్‌కు ప్రథమస్థానం లభించిందన్నారు. పాఠశాల విద్యార్థులు సీహెచ్. దొరబాబు, సీహెచ్ఎస్ఎస్ అభిరామ్‌లు కోడి ఈకల నుంచి బయోడీజిల్ తయారుచేయడం అనే అంశంపై గైడ్ టీచర్ కోళింక సుబ్రహ్మణ్యం సూచనలతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కరప విద్యార్థులు, గైడ్ టీచర్ సుబ్రహ్మణ్యంలను కాకినాడ మేయర్ సుంకర పావని, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, డీవైఈవో ఎల్.గణేష్‌బాబులు అభినందించి ప్రశంసాపత్రం, మెమెంటోలను అందజేశారు. సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, ఎమ్ఈవో కొప్పుల బులికృష్ణవేణి, విద్యా కమిటీచైర్మన్ కూనపరెడ్డి సుజాత బుజ్జి అభినందించారు.

జన్మభూమి సభల షెడ్యూల్ విడుదల

కరప, డిసెంబర్ 31: ఈనెల 2నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు గ్రామసభల షెడ్యూల్‌ను ఎంపీడీవో నోరి కామ శాస్త్రి విడుదల చేశారు. ఎంపీడీవో, తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలు రోజుకు రెండు గ్రామాల చొప్పున గ్రామసభలను నిర్వహిస్తారని చెప్పారు. 2న అరట్లకట్ట, గొడ్డటిపాలెం, 3న జడ్.భావారం, పెనుగుదురు, 4న కొరుపల్లి, ఉప్పలంక, 5న నడకుదురు, గురజనాపల్లి, 6న కరప, పాతర్లగడ్డ, 7న గొర్రిపూడి, పెద్దాపురప్పాడు, 8న వేళంగి, కొంగోడు, 9న వలసపాకల, కూరాడ, యండమూరు, 10న వాకాడ, పెదకొత్తూరు, జి.బావారం, 11న వేములవాడ, సిరిపురం, విజయరాయుడుపాలెంలో గ్రామసభలను నిర్వహిస్తామన్నారు. అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో జన్మభూమి గ్రామసభలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీవో నోరి కామ శాస్త్రి తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత


బాధితురాలికి కుట్టుమిషన్ అందిస్తున్న దృశ్యం

కరప, డిసెంబర్ 31: స్థానిక అంబేద్కర్‌నగర్‌లో అగ్నిప్రమాదం జరిగి సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి విశ్రాంత ఉపాధ్యాయుడు పీఎస్ఎన్‌వీ శాస్త్రి కుట్టుమిషన్ అందజేశారు. అగ్నిప్రమాదంలో ద్రోణం శాంతి అనే మహిళ కుట్టుమిషన్ కాలిపోయి ఆమె జీవనాధారం కోల్పోయింది. దీంతో గ్రామసర్పంచ్ పోలిశెట్టి తాతీలు సూచన మేరకు ఈ కుట్టుమిషన్ అందించినట్లు విశ్రాంత ఉపాధ్యాయుడు శాస్త్రి తెలిపారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యానాం సమాచారం





వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

యానాం, డిసెంబరు 31: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి 27 నక్షత్రాలకు 27 సార్లు మంగళద్రవ్యాలతో హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యానాం ప్రజలకు మంచి జరగాలి: మంత్రి మల్లాడి

యానాం, డిసెంబరు 31: యానాం ప్రజలకు 2018లో మంచి జరగాలని స్థానిక ఎమ్మెల్యే, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణా రావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎస్పీ నితిన్ గోహ్వాల్‌లు శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాంను అన్ని రంగాలలోను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.


పూలమొక్కలను పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి, పరిపాలనాధికారి దవులూరి

నర్సరీలో పూలమొక్కలను పరిశీలించిన మంత్రి మల్లాడి

యానాం, డిసెంబరు 31: నియోజకవర్గంలో పూలప్రేమికులను ఆహ్లాదపరిచేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 19వ ఫలపుష్ప ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో గత 18 సంవత్సరాలుగా ఉత్సవాలను జనవరి 6 నుంచి 8 వరకు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో స్థానిక పాలిటెక్నిక్ వెనుక గల నర్సరీలో ఫలపుష్ప ప్రదర్శనకు ఏర్పాటు చేసే మొక్కలను పుదుచ్చేరి పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదివారం పరిశీలించారు. వీరి వెంట వ్యవసాయశాఖ డీడీ శివశంకరమురుగన్, ఏవో జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.


అతిథి గృహాన్ని పరిశీలిస్తున్న మంత్రి మల్లాడి

అతిథి గృహంలో ఏర్పాట్ల పరిశీలన

యానాం, డిసెంబరు 31: నియోజకవర్గంలోని ప్రభుత్వ అతిథి గృహంలో చేస్తున్న ఏర్పాట్లు, మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదివారం పరిశీలించారు. ప్రజా ఉత్సవాలకు యానాం రానున్న ప్రముఖులకు విడిది ఇచ్చేందుకు అతిథి గృహాలను సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అతిథి గృహాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలు తదితర అంశాలపై మంత్రి మల్లాడి స్వయంగా పరిశీలించారు. మంత్రి వెంట పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ప్రజాపనులశాఖ అధికారులు, యానాం ప్రభుత్వ అతిథిగృహ ప్రతినిధి కనకాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టెట్, డీఎస్సీ ఉచిత అవగాహన సదస్సు

కాకినాడ అర్బన్; డిసెంబరు 31: పండిత్ పరిషత్ సౌజన్యంతో టెట్, డీఎస్సీ ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 7న స్థానిక 50బిల్డింగ్ సెంటర్‌లో గల టార్గెట్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు పరిషత్ జిల్లా అధ్యక్షుడు దాడి చంద్రశేఖరరావు తెలిపారు. జిల్లాలోని తెలుగు, హిందీ అభ్యర్థులు ఈ ఉచిత అవగాహన సదస్సును వినియోగించుకోవాలన్నారు. విషయ నిపుణుల ద్వారా ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 83320 84131, 98494 66937 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రజావాణి రద్దు

కాకినాడ, (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదివారం తెలిపారు. జనవరి 2 నుంచి 11వరకు జరగనున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఏర్పాట్లులో అధికారులు నిమగ్నమైనందున ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

• సినిమా గైడ్

ఆనంద్	2 కంట్రీస్
అంజని	ప్రాజెక్టు డెడ్
గీత్	జ్యామాంజి వెల్‌కమ్ టు ద జంగల్
సంగీత్	ఒక్క క్షణం
దేవిశ్రీ్న్ 1	ఎంసిఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
దేవిశ్రీన్ 2	ఒక్కక్షణం
దేవిశ్రీన్ 3	2 కంట్రీస్
శ్రీప్రియ	హలో
పద్మప్రియ	ఎంసిఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సీ1	ఎంసిఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
సీ2	హలో
మయూరి	....
సత్యగౌరి	గృహం
తిరుమల	జ్యామాంజి వెల్‌కమ్ టు ద జంగల్
వీర్‌కమల్	2 కంట్రీస్
లక్ష్మి	2 కంట్రీస్

• కూరగాయల ధరలు

ఉల్లి	38-40
అల్లం	48
బంగాళాదుంప	11-15
నీటి వంకాయ	24
తెల్ల వంగ	30
ముళ్ళ వంకాయ	28
మెట్ట వంకాయ	24
బెండకాయ	36
బీరకాయ	40
దొండకాయ	24
కాకరకాయ	24
ఆకాకరకాయ	60
చిక్కుళ్ళు	20
బొబ్బర్లు	20
గోరుచిక్కుళ్లు	24
దోస	22
క్యారెట్	56
బీట్‌రూట్	30
కంద	30
చేమ	32
చిలగడదుంప	30
క్యాబేజ	20
టమాటా	9
అనబ (ఒకటి)	18-20
అరటి (ఒకటి)	3-5
మునగ (ఒకటి)	5-8
మామిడి (ఒకటి)	20
పొట్లకాయ (ఒకటి)	12-14
కాలిఫ్లవర్ (ఒకటి)	15-18
బరంపురం మిర్చి	34
సన్నాలు మిర్చి	28
బజ్జి మిర్చి	40
క్యాప్సికమ్	46
కీరదోస	20
బీన్స్	76
ముల్లంగి	20
కొత్తిమీర	20
పుదీనా	50
కరివేపాకు	55
దబ్బకాయ	12-14

భానుగుడి

ఎస్టీ జాబితాలో చేర్చేలా జీవో విడుదల చేయాలి

మత్స్యకార ఎస్టీ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కర్రి చిట్టిబాబు డిమాండ్

4న మత్స్యకారుల కలెక్టరేట్ ముట్టడి

భానుగుడి, డిసెంబరు 31: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేలా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 4న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మత్స్యకార ఎస్టీ సాధన సమితి స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మత్స్యకారులకు రూ.1000కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని అయితే గతంలో మత్స్యకారులకు ఉన్న కార్పొరేషన్‌ను రద్దు చేసి ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రతి సంవత్సరం మత్స్యకారులపై రాష్ట్రానికి రూ.16,500కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అయితే బడ్జెట్‌లో మాత్రం



సంఘీభావం తెలుపుతున్న మత్స్యకార నాయకులు

మత్స్యకారుల అభివృద్ధి కోసం రూ.300కోట్ల మాత్రమే కేటాయిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. మరొక నాయకుడు విశ్వనాథపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేఎస్ఈజెడ్‌లో ఏర్పాటు చేసే పరిశ్రమల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అలాగే మత్స్యకారుల ఉపకార వేతనాలను సబ్సిడీలో అందజేయాలన్నారు. ఈ డిమాండ్ల అమలు చేయాలని కోరుతూ చేపట్టే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో 14కులాల నాయకులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మల్లాడి రాజేంద్రప్రసాద్, మల్లాడి హనుమంతురావు, కర్రి నారాయణరావు, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ చక్రవర్తికి ఉత్తమ సేవా ప్రతిభా పురస్కారం

కాకినాడ (ఆంధ్రజ్యోతి) డిసెంబరు 31: మదర్‌థెరిసా, కేటీసీ విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.ప్రవీణ్ చక్రవర్తికి విద్య, వైద్య, సేవా రంగాల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ఏపీ క్రియేటివ్ కల్చరల్ కమిషన్, శ్రీశ్రీ కళావేదిక, తెలుగు రక్షణ వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల కాకినాడ తిలక్ వీధి గోల్డ్ డైమండ్స్ వర్తక అసోసియేషన్ హాలులో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 25 మందికి ప్రతిభా పురస్కార అవార్డులు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌చక్రవర్తి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో సుమారు రెండువేల మంది ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారన్నారు. మరో వెయ్యి మంది కళాశాల స్థాయి విద్యార్థులు అతి తక్కువ ఫీజుతో చదువు కుంటున్నారన్నారు. పేద వ్యాధిగ్రస్తులకు వైద్యం నిమిత్తం ప్రతిఏటా కొంత బడ్జెట్ కేటాయిస్తున్నామన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, అనాథలను చేరదీసి వారికి అవసరమైన వసతులు కల్పిస్తున్నామన్నారు. సేవా రంగంలో తనకు అవార్డు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు.


ప్రవీణ్ చక్రవర్తిని సత్కరిస్తున్న సినీ హాస్య నటుడు గౌతంరాజు

'సమకాలీన పరిస్థితులను అధ్యయనం చేయాలి'

కాకినాడ అర్బన్, డిసెంబరు 31: ఉపాధ్యాయులు సమకాలీన పరిస్థితులను అధ్యయనం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేఎస్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక యూటీఎఫ్ హోంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్టడీ సర్కిల్ నిర్వాహకుల, టీచర్ల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌నకు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సమావేశంలో జిల్లా ఆఫీసు బేరర్స్ జోగా అప్పారావు, ఎం.విజయగిరి, టీవీసీఎస్‌ఆర్ చక్రవర్తి, పెంకే వెంకటేశ్వరరావు, ఎంఆర్‌ఎల్ మోహన్, ఎ.షరీఫ్, టీజీ వాషింగ్టన్, ఎస్‌ఎస్‌వీ చలపతి, జీవి రమణ, కేవీవీ నాగేశ్వరరావు, ఎంవీ సాయిరామ్, ఎస్.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేత మల్లేశ్వరరావు


సర్టిఫికెట్లు, బహుమతులతో చెస్ క్రీడాకారులు

నాగమల్లితోట జంక్షన్, డిసెంబరు 31: జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయ్ చెస్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో విజేతగా జె.మల్లేశ్వరరావు నిలిచాడు. కాకినాడ డీమార్ట్ సమీపంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి 160మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో మొత్తం 8రౌండ్లు నిర్వహించగా 7.5 పాయింట్లతో మల్లేశ్వరరావు విజేతగా నిలిచాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ దీపక్‌రెడ్డి, టూటౌన్ సీఐ ఎండీ ఉమర్ పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రతి ఏడాది నిర్వహిస్తామని రాయ్‌చెస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ కె.రాజశేఖర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలు జె.మల్లేశ్వరరావు, కె.మహేష్‌కుమార్, ఎం.జ్ఞాన సాయిసంతోష్, ఎం.నిరంజన్, డి.లక్ష్మణరావు, అతిథులు చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాయ్‌చెస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ డి.లీలాకుమార్, చీఫ్ అడ్వయిజర్ ఎన్.శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరం అందరికీ శుభాలను కలిగించాలి

కాకినాడరూరల్, డిసెంబరు31: 2018 నూతన సంవత్సరం అందరికీ శుభాలను కలిగించాలని స్థానిక ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ఆకాంక్షించారు. అచ్చంపేట జంక్షన్ సమీపంలోగల సత్తెమ్మతల్లి అమ్మవారిని ఆదివారం ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు. అనంతరం వలసపాకల గ్రామంలో సాయిబాబా గుడిదగ్గర రూ.18లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్ల నిర్మాణపనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, కాకినాడ కార్పొరేషన్ మేయర్ సుంకర పావని, తిరుమలకుమార్, ఎంపీపీ పుల్లసుధాచందు, తిమ్మాపురం ఉపసర్పంచ్ బెజవాడ వీరవెంకటసత్యనారాయణ, ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడికి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


సత్తెమ్మ తల్లి సన్నిధిలో ఎమ్మెల్యే అనంతలక్ష్మి

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం

కాకినాడరూరల్, డిసెంబరు31: ప్రతిఒక్కరూ ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని న్యాయవాది అరుణ పేర్కొన్నారు. స్థానిక వీఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఉత్పత్తిదారుడికి, వినియోగదారుడికి మధ్యవర్తిత్వం జరపడాన్ని ఆన్‌లైన్ షాపింగ్ అంటారన్నారు. ప్రముఖ కంపెనీలను పోలిన కంపెనీలు ఒక అక్షరంతేడాతో నకిలీ వ్యాపారాలు చేస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, రత్నప్రసాదరావు, అప్పారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రులు

నాగమల్లితోట జంక్షన్, డిసెంబరు 31: కాకినాడ కచేరిపేటలో నిర్మిస్తున్న టీడీపీ జిల్లా కార్యాలయాన్ని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ రెడ్డిసుబ్రహ్మణ్యం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు ఆదివారం పరిశీలించారు. కార్యాలయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ

కాకినాడరూరల్, డిసెంబరు31: మోహన్ జూనియర్, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా పండూరు గ్రామంలో ఆదివారం వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. మోహన్ డిగ్రీ విద్యార్థులు నిర్వహించిన ఈ ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ ఎం.మోహన్‌రావు ప్రారంభించారు. అలాగే జూనియర్ కళాశాల విద్యార్థులు తమ్మవరం గ్రామంలో దోమలపై దండయాత్ర కార్యక్రమం నిర్వహించారు. దోమ కాటువల్ల కలిగే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోహన్ విద్యాసంస్థల కార్యదర్శి ఎం.వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాంబాబు, పీడీలు కుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా సలాది

భానుగుడి, డిసెంబరు 31: రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో ప్రథమశ్రేణి గ్రంథ పాలకుడిగా పని చేస్తున్న సలాది సాయిసత్యనారాయణను నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు కోన దేవదాసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సలాదిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జీవీఆర్ఎస్‌హెచ్‌కే వర్మ, రాష్ట్ర ప్రాంతీయ కార్యదర్శి ములంపాక శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.

'అధిక బరువుతో గుండెపోటు'

కాకినాడరూరల్,డిసెంబరు 31: అధికరక్తపోటు, మధుమేహంతోపాటు అధికబరువు ఉన్నా గుండెపోటు వచ్చే అవకాశముందని డాక్టర్ గౌరీశంకర్ తెలిపారు. బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రక్తనాళాల మధ్య కొవ్వు పేరుకుపోవడంవల్ల గుండెపోటు వస్తుందన్నారు. ఛాతిలో ఎక్కువగా ఒత్తిడి, అజీర్తి, వికారం, గుండెమంట, గొంతులో నొప్పి, చెమటపట్టడం వంటివి గుండెపోటు లక్షణాలన్నారు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాదరావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ సిటీ
బానుగుడి - కార్పొరేషన్ - కాకినాడ అర్బన్ - నాగమల్లితోట జంక్షన్ - సర్పవరం జంక్షన్ -కాకినాడ క్రైం
ఆంధ్రజ్యోతి 5
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

రవాణా శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

రవాణా శాఖ ఉద్యోగులు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రులు రామకృష్ణుడు, రాజప్ప, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, అధికారులు ఆవిష్కరించారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, కాకినాడ సిటీ యూనిట్ కోశాధికారి కేవీఎన్‌వీ ప్రసాద్(రవాణా శాఖ)లు పాల్గొన్నారు.
- కాకినాడ,డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి)

పిల్లల దంతాలపై శ్రద్ధ తీసుకోవాలి

కాకినాడ అర్బన్, డిసెంబరు 31: పిల్లల దంత సంరక్షణపై శ్రద్ధ తీసుకోవాలలి వైద్యురాలు డాక్టర్ పద్మావతి సూచించారు. రోటరీ స్మార్ట్‌సిటీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ క్రేంబిడ్జి పాఠశాలలో ఆదివారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లలకు దంత పరీక్షలు నిర్వహించి పేస్ట్‌లు బ్రష్‌లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండీ షబ్బీర్, హెచ్ఎం జాహ్నారా, కార్పొరేటర్ ఎస్.లక్ష్మీప్రసన్న, డాక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు దూరంగా విద్యార్థులు

● ఆ సొమ్ముతో అనాథాశ్రమానికి వాషింగ్‌మిషన్, హీటర్ బహూకరణ



అనాథ ఆశ్రమానికి వాషింగ్ మిషన్, గీజర్‌లను అందజేస్తున్న విద్యార్థులు

పోర్టుసీటీ,డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను చేసుకోకుండా అందుకు అయ్యే సొమ్ముతో ఆపన్నులను ఆదుకునేందుకు రవీంద్ర భారతి విద్యార్థులు ముందుకు వచ్చారు. వేడుకలను చేసే డబ్బుతో ఆనాథాశ్రమానికి అవసరమయ్యే వస్తువులను అందించి తమలో ఉన్న సేవా భావాన్ని ప్రకటించుకున్నారు. స్థానిక వెంకటనగర్ రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు మనస్ఫూర్తి అనాథాశ్రమానికి వాషింగ్ మిషన్, గీజర్‌లను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.శిరిష మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరిట ఆడంబరాలకు పోకుండా ఏదోక సేవా కార్యక్రమంతో అనాథలను ఆదుకోవాలని విద్యార్థులకిచ్చిన పిలుపు మేరకు వారు స్పందించారన్నారు. వచ్చిన సొమ్ముతో పాటు సిబ్బందికూడా కలసి రూ.35వేలతో ఆ యా వస్తువులను అందించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డీన్ ఊర్వశీ, జోనల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్, మేనేజర్ శ్రీనివాసులు సిబ్బంది అభినందించారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనం కొనుగోలుకు
రూ.30 లక్షల విరాళం

కాకినాడ అర్బన్, డిసెంబరు 31: గ్రామీణ ప్రాంతాల ప్రజలలో క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే పరీక్షల ద్వారా గుర్తించేందుకు అవసరమైన అధునాతన పరికరాలు గల వాహనం కొనుగోలుకు హైదరాబాద్‌కు చెందిన ఓ దాత రూ.30లక్షలు విరాళం అందజేశారు. ఈ విషయాన్ని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ పూర్వాధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు క్లబ్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విరాళానికి జతగా రోటరీ ఇంటర్నేషనల్ గ్రాంటు కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందుకు అవసరమైన గ్రాంటు త్వరలో విడుదల కానుందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి బారిన పడుతున్నారన్నారు. ఈ వ్యాధిని గుర్తించేందుకు అవసరమైన అధునాతన వాహనం సమకూరడం వల్ల ప్రజలలో అవగాహన కలిగించే వీలుకలుగుతుందన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ ఆసుపత్రిలో అతి తక్కువ ఫీజుతో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు డయాలసిస్ సేవలు కూడా అందిస్తున్నామన్నారు. రోటరీ బ్లడ్ బ్యాంకు ద్వారా సకాలంలో రోగులకు రక్తాన్ని అందిస్తూ ప్రాణపాయం నుంచి ఆదుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మంజులూరి విశ్వేశ్వరరావు, కోశాధికారి ఎస్.కృష్ణమోహన్, అజయ్‌రెడ్డి, వై?శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ధనమ్మ ఆలయం కిటకిట

కపిలేశ్వరపురం, డిసెంబరు 31: కేదార్లంక గ్రామపంచాయతీ శివారు వీధివారిలంకలోనున్న ధనమ్మతల్లి ఆలయం ఆదివారం కిటకిటలాడింది. ధనుర్మాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక భక్తులు తరలి వచ్చారు. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలతో ధనమ్మమర్రి కోలాహలంగా మారింది.





అర్తమూరులో ఎస్సీ కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

గ్రామాల అభివృద్ధికి

టీడీపీ అధిక ప్రాధాన్యం

కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట డిసెంబర్ 31: పల్లెసీమల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు కోరారు. ఆర్తమూరు పంచాయతీ పరిధిలోగల ఎస్సీకాలనీలో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల ఆదివారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ జిల్లా నల్లమిల్లి వీర్రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నియోజకవర్గం లో సమస్యలు లేకుండా చేయడంతో పాటు ప్రతిచోటా సీసీ రోడ్డులు వేస్తామన్నారు. 2వ తేదీ నుంచి నిర్వహించే జన్మభూమి మా ఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో జరిగిన కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పిల్లి మీనా, వైస్ ఎంపీపీ వైట్ల భాస్కరరావు, తాపేశ్వరం సహకార సంఘం అధ్యక్షుడు పడాల రామకృష్ణారెడ్డి, జిల్లా అత్మ కమిటీ డైరెక్టర్ పిల్లా తాతాలు, టీడీపీ నాయకులు కర్రి సత్యానా రాయణరెడ్డి, చిర్ల వెంకటరెడ్డి, చిర్ల రామన్నకాపు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చేకూరి రమేష్‌రాజు, తొర్లపాటి లాజర్, అడబాల బుల్లంబ్బు, ఎంపీటీసీ సభ్యులు పంచాయతీరాజ్ డీఇఇ రాంబాబు, ఏఇ మురళి, కాకర శ్రీను, పోలవరపు ఉమాదేవి, కర్రి కనకసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులకు నగదు అందజేస్తున్న దృశ్యం

పాడి రైతులకు నగదు పంపిణీ

కపిలేశ్వరపురం, డిసెంబరు 31: మండలంలోని అంగరలో విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో పాడిరైతులకు ఆదివారం నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డెయిరీ ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ పాడిరైతుల అభివృద్ధికి విశాఖ డెయిరీ కృషి చేస్తుందని అందులో భాగంగా రైతులకు సంక్రాంతి కానుకగా రూ.1.24 లక్షలను 189 మంది రైతులకు బోనస్‌గా నగదును పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం అధికంగా పాలుపోసిన పాడి రైతు అరవపల్లి లచ్చన్నను డెయిరీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సోము నాయుడు, డెయిరీ ఏజెంట్ గంగ్రోతుల భగవాన్, గ్రూపు లీడర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

మండపేట:

సత్యశ్రీ	జవాన్
రాజారత్న	10
రాజారత్న మినీ	హలో
అంబికా	ఎంసీఏ
సప్తగిరి	ఒక్క క్షణం
సప్తగిరి మినీ	మళ్లీ రావా
విజయమహల్	2 కంట్రీస్
కృష్ణామహల్	మామా ఓ చందమామ

కపిలేశ్వరపురం:

అంగర శ్రీభీమేశ్వర	మిడిల్ క్లాస్ అబ్బాయ్
శ్రీవెంకట మాణిక్యాంబ	2 కంట్రీస్

మహిళల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట డిసెంబర్ 31: మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వేగుళ్ల అన్నారు. పట్టణంలోని డొక్కా సీతమ్మ మహిళా శక్తి భవనంలో ఆదివారం 7, 8 వార్డుకు చెందిన 64 స్వయం సహాయక బృందాలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? వంటి వాటిపై ముఖాముఖి మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ కుటుంబం రూ..10 వేల వరకు ఆదాయం పొందేలా ప్రభుత్వం రూపకల్పన చేసిందని మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అన్నారు. పట్టణ సంఘాల పొదుపు సొమ్ము రూ.37 కోట్ల మేర బ్యాంక్‌ల్లో ఉందన్నారు. పట్టణంలో ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలని ఛైర్మన్ కోరారు. సమావేశంలో కౌన్సిలర్‌లు బండి గోవిందు, సిరంగి జ్యోతి, పాలచర్ల లక్ష్మణరావు, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి, మెప్మా ఆర్గనైజర్ ప్రసాద్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

రాయవరం, డిసెంబర్ 31: రాయవరంలో ఆదివారం రాత్రి పలు వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఎస్ఐ వెలుగుల సురేష్ ఆధ్వర్యంలో లోడులారీలు, ఆటోలు తదితర పలు వాహనాల రికార్డులను ఎస్ఐ తనిఖీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.

వృద్ధురాలి నేత్రదానం

రాయవరం, డిసెంబర్ 31: మాచవరం గ్రామానికి చెందిన మేడపాటి వీరయ్యమ్మ(68) ఆదివారం మృతి చెందారు. ఈ విషయాన్ని భర్త నారాయణరెడ్డి, కుమారులు గణపతిరెడ్డి, శేషారెడ్డి, శ్రీనివాసరెడ్డి బాదం బాలకృష్ణ ఐబ్యాంక్‌కు సమాచారం అందజేయడంతో ఐబ్యాంక్ ప్రతినిధులు మాచవరం చేరుకుని మృతురాలి కార్నియాను సేకరించి కాకినాడకు తీసుకువెళ్ళారు. మృతిరాలు కుటుంబ సభ్యులను సర్పంచ్ సబ్బెళ్ల సూర్యకుమారి, ఉపసర్పంచ్ కాశీఈశ్వరరెడ్డి, ఎంపీటీసీలు మేడపాటి లక్ష్మిప్రసాదరెడ్డి, సత్తి సత్యవతి పరామర్శించారు.





మార్కెట్‌లో కొత్త సంవత్సరం కోసం ముస్తాబు చేసిన పూలబొకేలు

మార్కెట్‌కు నూతన సంవత్సరశోభ

మండపేట, డిసెంబర్ 31: మార్కెట్‌కు నూతన సంవత్సరశోభ వచ్చేసింది. 2017కు వీడ్కోలు పలుకుతూ 2018కి స్వాగతం పలికేందుకు ప్రజానీకం వాటి ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. మార్కెట్‌లో స్వీట్స్, పూల బొకేలు విక్రయాలు జోరందుకున్నాయి. అర్ధ రాత్రి వరకు మద్యం విక్రయాలు సాగించవచ్చన్న ప్రభుత్వ ఆదేశాలతో మద్యం వ్యాపారులు, బార్ల నిర్వాహకులు ఊరట చెందారు. యువత పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికేవేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. పట్టణంలోని పలు బేకరీలు, స్వీట్స్ దుకాణాలు, పలు హోటల్స్ ఆదివారం కిటకిటలాడాయి. మొత్తం మీద పూలబొకేలు, యాపిల్‌పండ్ల ధరలు కాస్తంత అధికంగా ఉండటంతో కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. మొత్తం మీద న్యూ ఇయర్ సందడి మార్కెట్ లో పలుచోట్ల కనిపించింది.



పట్టణంలో 26, 27, వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ప్రకాష్

పట్టణంలో పరిశుభ్రతకు సహకరించండి

మండపేట డిసెంబర్ 31: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ కోరారు. పట్టణంలో ఆదివారం ఆయన వార్డు పర్యటనలో భాగంగా 26, 27 వార్డులో పర్యటించారు. ఆయా వార్డులలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. తడిపొడి చెత్త వేరు చేసే విధానాన్ని ఆయన అరా తీశారు. వార్డుల్లో వున్న ఖాళీ ప్రదేశాల యజమానులను గుర్తించి వారికి నోటీసులు జారీ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు వార్డు కౌన్సిలర్లు లంకలపల్లి రాంబాబు, బండి గోవిందు, కోఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, శానిటరీ అధికారి వెంకట్రామిరెడ్డి, ముత్యాల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

దళితపేట రోడ్డును పరిశీలించిన అధికారులు

రాయవరం, డిసెంబర్ 31: రాయవరం దళితపేట రోడ్డును ఆదివారం పంచాయతీరాజ్ డీఈఈ గుణ్ణం రాంబాబు పరిశీలించారు. దళితపేటలో సుమారు 50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం జరిపేందుకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరయ్యాయి. ఆదివారం రోడ్డును పరిశీలించిన డీఈఈ సీసీరోడ్డు నిర్మాణానికి ఇచ్చిన మార్కింగ్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలింగి చిన్నబాబు, ఉపసర్పంచ్ టి.గంగాధరరెడ్డి, మండల ఇంజనీరింగ్ అధికారి సంపత్ ఉన్నారు.



రాయవరంలో రోడ్డు కొలతను పరిశీలిస్తున్న డీఈఈ రాంబాబు

రేపటి నుంచి జన్మభూమి

ముమ్మిడివరం, డిసెంబరు 31: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో జనవరి 2నుంచి 11వరకు 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి, కమిషనర్ పి.రవివర్మలు పేర్కొన్నారు. 2వ తేదీన 1, 17, 18 వార్డుల్లోను, 3న 19, 20వార్డుల్లోను, 4న 4, 5, 6 వార్డుల్లోను, 5న 7వ వార్డులోను, 6న 8, 10 వార్డుల్లోను, 7వ తేదీన 5కె రన్, 8న 9వ వార్డులోను, 9న 11, 12, 13, 16 వార్డుల్లోను, 10న 14, 15 వార్డుల్లోను, 11వ తేదీన 2, 3 వార్డుల్లోను జన్మభూమి కార్యక్రమం జరుగుతుందన్నారు.

'జన్మభూమిని పండుగలా నిర్వహించాలి'

ఐ.పోలవరం, డిసెంబరు 31: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆదేశించారు. జన్మభూమి కార్యక్రమంపై ఆదివారం ఆయన స్వగృహంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు కొత్తగా రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు.









బీసీ హాస్టల్ భవనం ప్రారంభం

తాళ్లరేవు, డిసెంబరు 31: కమ్యూనిటీహెల్త్‌సెంటర్ పక్కన ప్రభుత్వ నిధులతో నిర్మించిన బీసీ హాస్టల్ భవనాన్ని ఎమ్మెల్యేదాట్ల సుబ్బరాజు ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేదాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనం ఖాళీగా ఉండటంతో తాత్కాలికంగా ఎన్టీఆర్ వైద్యసేవలు నిర్వహణకు కేటాయించామన్నారు. కమ్యూనిటీహెల్త్‌సెంటరులో నిర్మాణపనులు పూర్తికాగానే బీసీ హాస్టల్‌ని ఖాళీ చేయించి బీసీల సంక్షేమానికి వదిలేస్తామన్నారు. బీసీలకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదని అన్నివర్గాల ప్రజలు తనకు సమానమని ఎమ్మెల్యే దాట్ల అన్నారు.

'బీసీ సంక్షేమానికే భవనాన్ని కేటాయించాలి'

బీసీల సంక్షేమం కోసం నిర్మించిన భవనాన్ని బీసీల సంక్షేమానికే ఉంచాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు హాస్టల్ వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. హాస్టల్ ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే సుబ్బరాజుతో బీసీ నేతలు చొల్లంగి వేణుగోపాలరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, చీకట్ల లోవ చంద్రన్న చర్చించారు. బీసీ నాయకులు ఎమ్మెల్యే దాట్ల నుంచి స్పష్టమైన హామీ తీసుకున్నారు.






దైవదర్శనంతో మానసిక ప్రశాంతత

దేవాదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు

ఐ.పోలవరం, డిసెంబరు 31: ప్రతిఒక్కరూ దైవదర్శనం అలవరుచుకున్నపుడే మానసిక ప్రశాంతత పొందగలుగుతారని దేవాదాయశాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. కేశనకుర్రులో శ్రీఉమావ్యాసేశ్వరస్వామి ఆలయం వద్ద జరుగుతున్న శ్రీరుద్ర మహాయాగంలో ఆదివారం మంత్రి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయ పురోభివృద్ధికి కూడా ప్రణాళికలు సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నట్టు తెలిపారు. కేశనకుర్రులోని శ్రీఉమావ్యాసేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కూడా నిధులు కేటాయించాలని గ్రామస్థులు కోరడంతో మంత్రులు సానుకూలంగా స్పందించారు. శ్రీరుద్ర మహాయాగ మహోత్సవం ఆదివారం నాటికి పదోరోజుకు చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే బుచ్చిబాబు, బీజేపీ జిల్లా నాయకులు వేటుకూరి సూర్యనారాయణరాజు, చైర్మన్ జంపన బాబు, మురమళ్ల డీసీ సూరిబాబు, పిన్నమరాజు వర్మ, గాదిరాజు విశ్వనాధరాజు, పొత్తూరి సత్తిబాబురాజు పాల్గొన్నారు.





పెద్దాపురం
నియోజకవర్గం

వైభవంగా సత్తెమ్మతల్లి ఉయ్యాల తాళ్ల ఉత్సవం

పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: సత్తెమ్మతల్లి ఉయ్యాల తాళ్ల ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలు, గరగల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఉయ్యాల తాళ్ల ఉ త్సవాన్ని ప్రారంభించారు. ఆచారం ప్రకారం అమ్మవారికి పాన్పువేసి నివాళి ఇచ్చారు. వీధుల్లో గరగల నృత్యాలతో ప్రత్యేక ఊయల వేసేందకు తాటిచెట్టును రెండెడ్ల బండిపై ఊరేగించి ఊయల వేశారు. ఉయ్యాలతాళ్ల ఉత్సవాన్ని తిలకించేందుకు ప్రజలు బారులుతీరారు. అనంతరం అమ్మవారికి కుంభం వేశారు.



మార్కెట్‌కు నూతన సంవత్సర శోభ

పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: మార్కెట్ నూతన సంవత్సర శోభ సంతరించుకుంది. మెయిన్‌రోడ్డు పూలు, రంగులు, బొకేలు కొనుగోలు చేసేందుకు ప్రజలతో ఆదివారం రద్దీగా మారింది. నూతన సంవత్సరం సందర్భంగా దుస్తుల షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, చికెన్ సెంట ర్లు హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, దుకాణాలు బిజీగా మారాయి. హోటళ్ల యాజమాన్యం రకారకాల వంటకాలు, బిరియానీల ఆఫర్లతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశాయి. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగులతో ముగ్గులను తీర్చిదిద్దుకున్నారు.



శాంతివర్ధనలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: మండలంలోని పులిమేరు శాంతివర్ధన దివ్యాంగుల పాఠశాలలో జనసేన నాయకుడు తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ చిన్నారుల సమక్షంలో భారీ కేక్‌ను కట్‌చేశారు. రామస్వామి (బాబు) మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారుల పట్ల ప్రేమ, దయ కలిగి ఉండాలన్నారు. జిల్లా జనసేన మహిళా నాయకురాలు కడలి ఈశ్వరి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. అనంతరం పాఠశాలకు తమ ఆర్థిక సహాయంతోపాటు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మ ల సూర్యకృష్ణమూర్తి, అనుశ్రీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ, విజయగోపాల్, చింతపల్లి బన్ని, నాగు, బాబీ, వాసు, గణేష్, చిన్న, ప్ర సాద్, పెద్దాపురం జనసేన నాయకులు లక్ష్మణ్, దివాకర్, పోతుల మణికంఠ, నరేంద్ర, నెల్లిపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

మిగులు బడ్జెట్‌తో సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

సామర్లకోట, డిసెంబరు 31: సామర్లకోట మున్సిపల్ 2017 - 18కి రూ.6.54కోట్ల మిగులు బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. చైర్‌పర్సన్ మన్యం పద్మావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2018-19 అంచనాలతోపాటు 2017-18కి సవరణ బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలపై వైసీపీ సభ్యులు ఆవాల లక్ష్మీనారాయణ, ఊబా జాన్ మోజెస్, కాళ్ళ లక్ష్మీనారాయణ అనుమానం వ్యక్తం చేశారు.కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బడెట్‌లో పొందుపరచిన అంచనాలు రాబడి ఖర్చు ఊహాజనితంగా నిర్ధేశించినవన్నారు. తదుపరి నిధులు ఖర్చుచేసే విషయంలో ప్రతీ పనిపైనా కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందాల్సి ఉంటుందన్నారు. వీటిని ఆమోదిస్తున్న ట్టు కౌన్సిలర్ చుండ్రు బలరామ్ ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమో దించినట్టు చైర్‌పర్సన్ పద్మావతి ప్రకటించారు. సమావేశంలో మున్సిపల్ ఏఈలు ప్రభాకర్ రాజశేఖర్, టీపీఎస్ మంజుల, కౌన్సిలర్ బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్x

రాజేశ్వరరావు సేవలు ఉద్యోగులకు మార్గదర్శకం


రాజేశ్వర రావు దంపతులను సన్మానిస్తున్న చిత్రం

సామర్లకోట, డిసెంబరు 31: వేట్లపాలెం పంచాయతీ కార్యదర్శి పసుపులేటి రాజేశ్వరరావు సేవలు పలువురు ఉద్యోగులకు మార్గదర్శకమని రిటైర్డు డీపీవో ఎమ్.వెంకట్రావు, ఉపసర్పంచ్ వల్లూరి శ్రీనివాసరావు అన్నారు. వేట్లపాలెం పంచాయితీ కార్యదర్శిగా పనిచేసి ఆదివారం ఉద్యోగ విరమణ పురస్కరించుకుని అధికారులు, పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ జగ్గారావు, పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మళ్ల రాయన్న, మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి, మాజీ ఉపసర్పంచ్ గోలి వెంకట్రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలకుర్తి శ్రీనివాస్, సామర్లకోట ఏఎస్ఐ పసుపులేటి రాజు, భీమేశ్వరాలయ ఈవో పులి నారాయణమూర్తి తదితరులు వారిని అభినందించారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ్ నాయకులు

రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ క్యాలెండర్‌లు, డైరీల ఆవిష్కరణ

సామర్లకోట, డిసెంబరు 31: సామర్లకోట రైల్వే ఎంప్లాయీస్ సం ఘ్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌లు, డైరీలను ఆదివారం సంఘ రాష్ట్ర నాయకులు బి.రామకృష్ణ, కెవివిరావు విడుదల చేసినట్టు ప్రధాన కార్యదర్శి ఎమ్.రమేష్ తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి తుని వరకు రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘ్ 2017లో ఎంతగానో కృషి చేసిందని 2018లో కూడా ఇదే విధంగా పనిచేస్తామని సంఘ్ సలహాదారుడు కెవివి.రావు అన్నారు. సహచర కార్మికులకు సంఘం తరపున క్యాలెండర్‌లను, డైరీలను అందజేశారు. కార్యక్రమం లో సహాయ కార్యదర్శి ఎమ్.సత్యనారాయణ, వైస్‌చైర్మన్ కెవికె.గోపాల్‌రెడ్డి, బిఇసి సభ్యుడు డి.శ్రీధర్, పి.పాపారావు, నారాయణరావు పాల్గొన్నారు.

సూర్య బలిజల సంక్షేమానికి కట్టుబడ్డాం: రాజప్ప

పెద్దాపురం రూరల్, డిసెంబరు 31: సూర్యబలిజ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణంలోని పలు వార్డులో ఆదివారం నిర్వహించిన ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 28వ వార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యలిజలకు గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 లక్షలతో సామాజిక భవన నిర్మాణం చేపట్టనున్నట్టు చెప్పారు. సూర్యబలిజ పిల్లలకు విద్యాపరంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు మంత్రి అన్నారు. అనంతరం పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు మాట్లాడుతూ సూర్యబలిజలకు కమ్యూనిటీ భవనం నిర్మించడానికి అవసరమైన స్థలం అందుబాటులో లేక ఆలస్యమైనట్టు చెప్పారు. సూర్యబలిజల్లో పేదలకు 55 సంవత్సరాలకే పింఛన్లు మంజూరు చేయాలని ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రిని చైర్మన్ కోరారు. తమ సంఘానికి సామాజిక భవనం నిర్మాణం చేపట్టేందుకు హామీ ఇచ్చిన హోంమంత్రికి సంఘం అధ్యక్షుడు అన్నాబత్తుల అంజిబాబు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 4, 11, 12, 23, 24, 25 వార్డుల్లో తిరుగుతూ ప్రజ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మహిళలు పెద్దఎత్తున ఆయనకు హారతులిచ్చి ఆయనకు స్వాగతం పలికారు. పట్టణానికి కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి), టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంధి సత్యనారాయణ, తూతిక రాజు, ఆత్మా చైర్మన్ కలకపల్లి రాంబాబు (రాము), సూర్యబలిజ జిల్లా కార్యదర్శి రామ్మోహనరావు, యువజన అధ్యక్షుడు ధరణికోట యోహాన్, సత్తిబాబు, మాంతారపు సూరిబాబు, సాలూరి వెంకటేశ్వరరావు, కోటిపల్లి నారీమణి, ధరణికోట పెద్దిరాజు, మద్దుల వీరబాబు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.


దర్గాపేటలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో మాట్లాడుతున్న హోంమంత్రి చినరాజప్ప

ఇద్దరి తీవ్రగాయాలు

పి.గన్నవరం, డిసెంబరు 31: పి.గన్నవరం మండలం యర్రంశెట్టిపాలెం సమీపంలో రాజవరం-పొదలాడ రోడ్డుపై జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలుకాగా, మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ఊడుమూడికి చెందిన వీఆర్వో గిడ్డి వెంకటరమణ, కుమారుడు లితిన్‌తో కలిసి గన్నవరం నుంచి ఊడుమూడి వస్తుండగా మార్గమధ్యలో యర్రంశెట్టివారిపాలెం సమీపంలోకి వచ్చేసరికి బెల్లంపూడి నుంచి గన్నవరం వైపు బైక్‌పై వస్తున్న గణేష్, రవీంద్ర వీఆర్వో బైక్‌ను ఢీకొట్టారు. దీంతో వీఆర్వో వెంకటరమణ, కుమారుడు లితిన్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇరువురిని 108లో అమలాపురం కిమ్స్‌కు తరలించారు. వెంకటరమణ ప్రస్తుతం అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి వీఆర్వోగా పనిచేస్తున్నాడు.

ఫరూక్ హత్యకు తీవ్ర నిరసన

మామిడికుదురు, డిసెంబరు 31: రాజమహేంద్రవరంలోని లాలాచెరువులో మౌజన్ ఫరూక్ హత్యను నిరసిస్తూ ముస్లింలు, టీడీపీ మండల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తమ నిరసన తెలియజేస్తూ హత్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్‌చేయాలని డిమాండ్ చేశారు. హత్యతోపాటు ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రతులను దహనం చేయడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ముఖరం హుస్సేన్,ముజావర్ ఖిల్వీ అబ్బాస్, టీడీపీ నాయకులు జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు, సూదా బాబ్జి, ఆకుల కృష్ణమూర్తి, మద్దాల కృష్ణమూర్తి, కోలా సత్తిబాబు, జాలెం సుబ్బారావు, మెండా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

లైబ్రేరియన్‌కు ఘనసన్మానం



నాగేంద్రకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పి.గన్నవరం, డిసెంబరు 31: మానేపల్లి గ్రంథాలయంలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న జి.నాగేంద్రకుమార్‌కు గుంటూరు ఏపీ ఎన్‌జీవో కల్యాణమండపంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఆయన అభినందనలు తెలియజేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ గ్రంథాలయ పాలకుడిగా అవార్డు అందుకున్న నాగేంద్రకుమార్‌ను సన్మానించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమసంఘ అధ్యక్షుడు కె.దేవదాసు, పౌరగ్రంథాలయ డైరెక్టర్ టి.పార్వతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, జిల్లా ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు కె.వర్మ, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, ప్రాంతీయ కార్యదర్శి ఎం.శ్రీనివాస్, మానేపల్లి గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

స్టాలిన్ బాబు పరామర్శ

పి.గన్నవరం, డిసెంబరు 31: పి.గన్నవరం గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన వ్యాపారి అడ్డగళ్ల అచ్యుత సుభాష్‌చంద్రబోస్ కుటుంబాన్ని జిల్లా ఎస్సీఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యుడు స్టాలిన్‌బాబు పరామర్శించి సానుభూతిని వ్యక్తంచేశారు. యర్రంశెట్టివారిపాలెం గ్రామానికి చెందిన యర్రంశెట్టి సూర్యనారాయణ మృతిపై కుమారుడు రాజబాబును పరామర్శించారు. పరామర్శించినవారిలో ఇందుకూరి నరసింహరాజు, చింతా రతన్‌రాజు ఉన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:	
శ్రీనివాసా	**టైగర్ జిందా హై**
శ్రీలక్ష్మి	**ఎంసీఏ**
పద్మప్రియ	**పడిపోయానే నీ మాయలో**
వెంకటేశ్వర	**ఇఈ**
అన్నపూర్ణ	**హలో**
అంబాజీపేట:	
వీరభద్ర	**జూమాంజీ**

జన్మభూమిని విజయవంతంగా నిర్వహించాలి

జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు

మామిడికుదురు, డిసెంబరు 31: జనవరి 2వ తేదీనుంచి నిర్వహించే జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జడ్పీటీసీ విత్తనాల మాణిక్యాలరావు చెప్పారు. మామిడికుదురు ఎంపీడీవో కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్, ఎంపీటీసీలకు ఆదివారం నిర్వహించారు. జడ్పీటీసీ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జీవీ సత్యనారాయణ, మద్దాల కృష్ణమూర్తి, ఈలి శ్రీనివాస్, ఎంపీడీవో జి.రామశివాజీ పాల్గొన్నారు.

సాగునీటిపై హామీలే తప్ప ఆచరణ లేదు

▸▸ ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తిని నిలదీసిన రైతులు ▸▸ ఇసుకపూడిలో ఇంటింటికీ తెలుగుదేశం

అంబాజీపేట, డిసెంబర్ 31: ప్రభుత్వం సాగునీటి ఎద్దడి లేకుండా శివారు ప్రాంత పొలాలకు సాగు నీరందస్తామని హామీలు ఇస్తున్నారే తప్పా వాటిని ఆచరించడంలో మాత్రం విఫలం చెందుతున్నారని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తిని రైతులు నిలదీశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఇసుకపూడి గ్రామంలో ఆదివారం టీడీపీ మండలాధ్యక్షుడు గణపతి నాగసత్యనారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత గ్రామంలో పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రభుత్వం శివారు ప్రాంత భూములకు సాగు నీరందిస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు అధికారులు ఇవ్వలేమని చెప్పడంతో విషయాన్ని ఎమ్మెల్యే వివరించారు. దీంతో ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారితో ఫోన్‌లో మాట్లాడి రెండు రోజుల్లో పంటలకు సాగునీరందించాలని ఆదేశించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు జరిగేలా పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సత్యనారాయణ, జడ్పీటీసీ బొంతు పెదబాబు, ఆత్మా కమిటీ చైర్మన్ పబ్బినీడి రాంబాబు, మండల కార్యదర్శి గుడాల ఫణి, నాయకులు అరిగెల బలరామమూర్తి, గుమ్మడి నాగమణి, రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు, కోఆప్షన్ సభ్యురాలు సయ్యద్‌ఆలంబీబీ, కాసా నాగమల్లేశ్వరరావు, యర్రంశెట్టి బలరామమూర్తి పాల్గొన్నారు.



ఇసుకపూడిలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

గ్రామగ్రామాన న్యూఇయర్ సందడి



గన్నవరంలో పూలబొకేల దుకాణం

పి.గన్నవరం, డిసెంబరు 31: పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి..కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రతి గ్రామంలోను యువత పెద్ద ఎత్తున సందడి చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రధాన సెంటర్లలో బిర్యానీ దుకాణాలు సందడి చేశాయి. అలాగే పూలబొకేల దుకాణాలు, రంగుల దుకాణాలతో మండలంలోని ప్రధాన సెంటర్లు కళకళలాడాయి. యువత తమ అభిమాన నాయకులు, హీరోలకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు: ఎస్‌ఐ రాము

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ ఎస్.రాము హెచ్చరించారు. కొత్త సంవత్సరం వేడుకల్లో అల్లర్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంప్రదాయ బద్ధంగా నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలుపుకోవాలని యువతకు ఆయన సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా అశ్లీల నృత్యాలు, పేకాట, కోడిపందాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలకు జట్టు ఎంపిక

మామిడికుదురు, డిసెంబరు 31: డివిజన్‌స్థాయిలో రావులపాలెంలో జరగబోయే కబడ్డీ పోటీలకు మామిడికుదురు మండలానికి చెందిన జట్టును ఆదివారం ఎంపిక చేశారు. ఈ ఎంపికల్లో మండలం నుంచి 8 గ్రామాలకు చెందిన క్రీడాకారులు పోటీపడ్డారు. జనవరి 14,15, 16తేదీల్లో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని రావులపాలెంలో ఏసీఎం క్లబ్ ఆధ్వర్యంలో టోర్నమెంటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 16 మండలాలకు చెందిన కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని, మామిడికుదురు మండలానికి చెందిన 12మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు పీడీ అన్నంనీడి తిరుపతిరావు తెలిపారు. డివిజన్ స్థాయిలో గెలుపొందిన కబడ్డీ జట్టుకు మొదటి బహుమతిగా రూ.25వేలు, రెండో బహుమతిగా రూ.15వేలు, మూడో బహుమతిగా రూ.10వేలతోపాటు పోటీలో పాల్గొన్న వారికి క్రీడాదుస్తులు క్లబ్ వారు అందిస్తారని తెలిపారు. జట్టు ఎంపికలో పీఈటీలు వై.సతీష్, జయప్రకాష్ పాల్గొన్నారు.



మామిడికుదురులో కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

పేద కాపు విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు



విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్న తాతాజీ

మామిడికుదురు, డిసెంబరు 31: ప్రతిభ ఉండి ఆర్థికంగా వెనుకబడిన కాపు విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహ కార్యక్రమం కాపు ఉద్యోగ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఆదివారం పాశర్లపూడిలో జరిగింది. సంఘ అధ్యక్షుడు కొమ్ముల వీరరాఘవరావు అధ్యక్షతన పాశర్లపూడిలోని శ్రీపాశర్లపూడి సత్రంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అమలాపురం డివిజన్ కాపు జేఏసీ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ పాల్గొని మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కాపు విద్యార్థులకు చేయూతనివ్వడం ఆనందకరమని సంక్షేమసంఘ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా విద్యలో ప్రతిభ కనబర్చిన 106మంది విద్యార్థులకు రూ.2.12 లక్షలను ప్రోత్సాహకాలుగా అందించారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అవార్డులు పొందిన ప్రభుత్వ కాపు ఉద్యోగులకు, పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు అభినందన సత్కారం చేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు చిక్కం సత్యప్రసాద్, ఎంపీటీసీ యెరుబండి లక్ష్మయ్య, తోరం భాస్కరరావు, నక్కా త్రిలోచనరావు, డాక్టర్ కొమ్ముల ధన్వంతరీనాయుడు, గాలిదేవర సత్యనారాయణమూర్తి, పాలూరి రాంబాబు, సంఘసభ్యులు వలవల శ్రీబాలాజీ, గాలిదేవర శ్రీనివాసరావు, ఈలి మురళీకృష్ణ, యెరుబండి భీష్మశ్రీ పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో మంత్రి మాణిక్యాలరావు



మంత్రి మాణిక్యాలరావుకు స్వాగతం పలుకుతున్న

అయినవిల్లి, డిసెంబరు 31: నల్లచెరువులో భూసమేత పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. పండితులు మురళీకృష్ణమాచార్యులు, సుదర్శనం శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు. శేషవస్త్రంతో సత్కరించారు. వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాత గణేశుల వెంకటేశ్వరరావు, ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, గణేశుల రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, సలాది శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు రూ.4 కోట్ల పండుగ నగదు

అయినవిల్లి, డిసెంబరు 31: విశాఖ డెయిరీ పాల ఉత్పత్తిదారులకు సంక్రాంతి సందర్భంగా జిల్లాలో రూ.4 కోట్ల పండుగ నగదు పంపిణీ చేస్తున్నట్టు ఏరియా ఆఫీసర్ జి.సింహాద్రినాయుడు తెలిపారు. ఆదివారం కోనసీమలో బీఎంసీ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65వేల మంది రైతులకు రూ.4 కోట్ల పండుగ నగదు పంపిణీ చేస్తున్నామన్నారు. 1వ తేదీ నుంచి 13వ తేదీవరకు ఆయా కేంద్రాల వద్ద పంపిణీ జరుగుతుందన్నారు. ద్రాక్షారామ ఏరియా పరిధిలో 16వేల మంది రైతులకు రూ.1.30 కోట్లు సంక్రాంతి నగదు పంపిణీ చేస్తున్నామన్నారు. పాల ఉత్పత్తిదారులకు నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీచేశారు. సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ పి.లక్ష్మణరావు, ఎస్.రాము, సూపర్‌వైజర్ పి.హరిప్రసాద్, ఆపరేటర్ ధనుంజయ, వి.ముత్యాలనాయుడు, ఏజెంట్లు పాల్గొన్నారు.

న్యూయర్ వేడుకలకు సిద్ధం

ప్రత్తిపాడు,డిసెంబరు 31:నూతన సంవత్సరం వేడుకలకు మండలంలోని గ్రామాలు సన్నద్ధమయ్యాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు రంగుల పౌడర్ అమ్మకాలు ముమ్మరంగా సాగాయి.. పూవ్వుల దుకాణాల వద్ద సందడి నెలకొంది. మండలంలో పండుగ వాతావరణం నెలకొంది.







పొదురుపాకవద్ద దెబ్బతిన్న ఏలేరుకాలువ వంతెన,: పెద్దిపాలెం సమీపంలో దెబ్బతిన్న వంతెన రక్షణగోడలు

ఏలేరు కాలువపై వంతెనలు శిథిలం

ప్రత్తిపాడు: మండలంలో ఏలేరు కాలువపై వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం ఏలేరు కాలువపై నిర్మించిన వంతెనలు ప్రస్తుతం అధ్వాన్నంగా తయారయ్యాయి. ముఖ్యంగా పెదశంకర్లపూడి రౌతుపాలెం పెద్దిపాలెం, పొదురుపాక, గజ్జనపూడి శాంతి ఆశ్రమం,యూజేపురం, తోటపల్లి వద్ద ఉన్న వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ వంతెనల రక్షణ గోడలు అనేక చోట్ల కూలిపోయాయి.దీంతో ఈ వంతెనలపై రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. తరచూ శిథిలమైన వంతెన వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

జన్మభూమి
అధికారుల నియామకం

రౌతులపూడి, డిసెంబరు 31: ఈ నెల 2 నుంచి జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేని చోట ఇన్‌చార్జి అధికారులను నియమించినట్లు ఎంపీడీవో శ్రీను తెలిపారు. అధికారులు 2నుంచి 11 వరకు జరిగే జన్మభూమికి అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. దిగిశివాడ- యం.విజయకుమార్, గంగవరం- కేవీ సుబ్బారావు, రాజవరం- యం. శివబాబు, ఎం.కొత్తూరు-యం.గోవింద్ కుమార్, ములగపూడి గ్రామానికి వి.చక్రవర్తి, బలరామపురానికి కె.దేవత, ఎన్ఎన్‌పట్నం-ఎన్. జగపతిరావు, ఎల్ఆర్‌పాలెం- ఎం. సూరి బాబు, రాఘవ పట్నం- బి.పరమానందరావు, జల్దాం- జీవీ రమణ, గుమ్మరేగుల- పీవీ రమణ మూర్తి, ఎస్ పైడిపాల- టి.మణేశ్వరరావు, రౌతుల పూడి -ఎన్.రామచంద్రరావు, బంగార య్యపేట - ఎన్.నాగేశ్వరరావు,పి.చామవరం- ఆర్. మూర్తిని ఇన్‌చార్జి అధికారులుగా నియమించారు.

సమస్యలపై పోరాటం: వైసీపీ

ఏలేశ్వరం,డిసెంబరు 31: ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుదామని వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వైఎస్ జగన్ నవరత్న పథకాలను అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, శివగం వెంకటేశ్వరరావు, కాశపు సూకాపతిరావు, కొప్పల బాజ్జి, చిక్కాల లక్ష్మణరావు పాల్గొన్నారు.



ప్రజారోగ్యానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు

ప్రత్తిపాడు,డిసెంబరు 31: ప్రజారోగ్యానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ రాజా చెప్పారు. స్థానిక తోటవీధిలోని రాజా స్వగృహంలో ఆదివారం రోడ్డు ప్రమాద బాధితుడు కొండి గణేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. లక్షా 50వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల, చైర్మన్ రాజాలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారోగ్యంపట్ల టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని చెప్పారు. ఎన్టీఆర్ వైద్యసేవలు, 108,104,తల్లిబిడ్డ వాహనాల సేవలు, హెల్త్‌కార్డులు మంజూరు, కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తేవడం వంటి అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గొంతిన సురేష్ ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, బత్తుల నాగార్జున, పిల్లాపద్మరాజు, కొండి శ్రీను, బర్లశ్రీను, బెహరా బద్రరావు, ఇళ్ల అప్పారావు, అంబటి రాంబాబు, ఎంపీడీవోలు మల్లపురెడ్డిశ్రీను, ఎస్.వి.చలం,శంకవరం, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బద్ది రామారావు, ఉల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వరుపుల

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

ప్రత్తిపాడు,డిసెంబరు 31: యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని డీసీసీబీ మాజీ డైరక్టర్ ముదునూరి మురళీ కృష్ణంరాజు కోరారు. ధర్మవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను స్థానిక నాయకుడు, జడ్పీటీసీ ముదునూరి లోవలక్ష్మి భర్త మురళీకృష్ణంరాజు ఆదివారం ప్రారంభించారు. ప్యాకింగ్ కౌంటర్లను సర్పంచ్ మచ్చర్ల నాగలక్ష్మి, మత్సర్ల దాసు ప్రారంభించారు. కార్యక్రమంలో దెండుకూరి అచ్యుతరామరాజు,అడ్డా అచ్యుతరామరాజు, పుణ్యమంతుల కోటబాబు,జువ్వల సత్యన్నారాయణ,కోలాతాతాబాబు,సానానూకరాజు నాయుడు ముదునూరి సీతారామరాజు,చేపూరి ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.



ప్యాకింగ్ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆదర్శా విద్యాలయలో ముగ్గుల పోటీలు

ప్రత్తిపాడు,డిసెంబరు 31: మండలంలోని ధర్మవరం ఆదర్శా విద్యాలయ ప్రాంగణంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2018 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ముగ్గుల పోటీలు నిర్వహించారు విద్యార్థినులు , యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి మాగంటి శ్వేత, ద్వితీయ బహుమతి కొనమర్తి రమ్య, తృతీయ బహుమతి వానపల్లి అనంతలక్ష్మి పొందారు. జూనియర్స్ విభాగంలో నానిపల్లిరమ, విడుతూరి వీరలక్ష్మి, దాడి నాగతనస్యలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. సబ్ జూనియర్స్ విభాగంలో మట్టాలక్ష్మి, ఎస్‌వి ప్రసన్న, కందా అరవిందాలు విజేతలుగా నిలిచారు. విజేతలకు స్థానిక సర్పంచ్ మత్సర్ల నాగలక్ష్మి బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా దొడ్డిపట సోమన్నదొర, సంధ్యా, నాగలక్ష్మిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ అధినేతలు దాడి చిన్నారావు, దాడి వెంకటరమణ, నీటి సం ఘం అధ్యక్షుడు బొల్లి సీతారామరాజు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు



టీడీపీలో చేరుతున్న పెద్దనాపల్లి యువకులు

'టీడీపీలో యువత భాగస్వామ్యం పెంచుదాం'

ఏలేశ్వరం, డిసెంబరు 31: తెలుగుదేశం పార్టీలో యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి నేతృత్వంలో పెద్దనాపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. గొల్లపల్లి సురేష్, శెట్టి వెంకట అప్పారావు, కీర్తి రాజేష్, గొల్లపల్లి రాము, కర్రి బాబి, భీమన వీరబాబు, వెలుగుల దుర్గ తదితరులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వానికి, ప్రజలకు, పార్టీకు మధ్య కార్యకర్తలు వారధిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, కొప్పిశెట్టి సూరి బాబు, ఎంపీటీసీ సభ్యులు భీశెట్టి వెంకట రమణ, జువ్విన వీర్రాజు, కె.వీరం శెట్టి, సూరి శెట్టి సత్తిబాబు, గాది దొంగబాబు, గొల్లపల్లి అరవింద్, వీట్టికాయల అప్పారావు పాల్గొన్నారు.

'సమాజహిత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం'

ఏలేశ్వరం,డిసెంబరు31:పేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా సమాజహిత కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అడిషినల్ ట్రెజరల్ వెలగా వెంకట నగేష్, ఇంటర్నేషనల్ డైరక్టర్ కొత్త శ్రీకాంత్‌ అన్నారు. ఆదివారం వాసవీక్లబ్ ప్లాటినమ్ కపుల్స్ ఏలేశ్వరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ జిల్లా గవర్నర్, ఇన్‌ స్టాలేషన్‌ ఆఫీసర్ సీసీ.వీఎన్‌ మూర్తి, కేబినెట్ సెక్రటరీ సీహెచ్‌ వీ దుర్గ ప్రసాద్, రీజినల్ చైర్మన్‌ వీవీఎస్ ప్రేమకుమార్, జోన్‌ చైర్‌పర్సన్‌ బొండా చైతన్య తదితరులతో కలిసి వెంకట నగేష్, శ్రీకాంత్‌ మాట్లాడుతూ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలన్నారు. అనంతరం క్లబ్ నూతన అధ్యక్షుడు అత్తులూరి సతీష్‌కు మార్, కార్యదర్శి పాబోలు పృధ్వీనారాయణ, కోశాధికారి పిరాట్ల విశ్వనాద్, కో-ఆర్డినేటర్ ఏల్చూరి రాజేంద్ర, పీ.సురేష్, రాతికింది సతీష్ వెలంపల్లి మురళి, సీహెచ్‌ సాయి సత్యారాజ్, కాపుగంటి మోహన్‌ , ఎం.కిషోర్, ఉరనాని తెలనాకుల మోహన్‌ తదితర కార్యవర్గ ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించారు.



కొండయ్యను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కొండయ్య సేవలు అభినందనీయం

శంఖవరం, డిసెంబరు 31: కార్యాలయ అటెండెంట్‌గా పదవీ విరమణ చేసిన కొండయ్య సేవలు అభినందనీయమని జడ్పీటీసీ సభ్యులు బచ్చల గంగ అన్నారు. కొండయ్య పదవీ విరమణ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కొండయ్య సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వత రాజబాబు, సర్పంచ్ నక్కా అశ్విని, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వత సురేష్, బద్ది రామారావు, పగడాల బాబ్జీ, మేకల కృష్ణ, గుద్దాటి నాగేశ్వరరావు, బచ్చల రమణ, ఎంపీడీవో మల్లపురెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో

కత్తిపూడి:

సత్యనారాయణ	హలో

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	ఎంసీఏ

స్పీడు తగ్గిన గ్రీటింగ్‌ల వ్యాపారం

కొత్తపల్లి,డిసెంబరు31:ఈ యేడాది కొత్త సంవత్సరం ప్రారంభానికి గ్రీటింగ్ అమ్మకాల స్పీడు తగ్గింది. క్రిస్మస్ పండుగలో కూడా వ్యాపారాలు మందకొడిగా సాగాయి. కొత్త సంవత్సరం ఆరంభానికి మార్కెట్లో పలు రకాల గ్రీటింగ్‌లకు మంచి గిరాకీ ఉండేది. కానీ ఈ యేడాది గ్రీటింగ్‌లు, ముగ్గుల అమ్మకాలు మందకొడిగా సాగాయి. దీంతో వ్యాపారులు నిరాశ చెందుతున్నారు. ప్రజలకు ఉపాధి అంతగా లేకపోవడం వల్లే అన్ని వ్యాపారాలు డల్‌గా సాగుతున్నాయని పలువురు చెబుతున్నారు.

నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

గొల్లప్రోలు, డిసెంబరు 31: సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. పట్టణంలోని ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొండేటి వీరవెంకట సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం గొల్లప్రోలు పట్టణంలోని సురేష్ కల్యాణ మండపంలో వీడ్కోలు, సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. అనంతరం సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదేపల్లి వినీల్‌వర్మ, గొల్లప్రోలు నగరపంచాయతీ చైర్మన్ శీరం మాణిక్యం, వైస్‌చైర్మన్ పడాల రాంబాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతుల భీముడు, సర్వశిక్షాభియాన్ ఏఏఎమ్‌వో చామంతి నాగేశ్వరరావు, విశ్రాంత ఎంఈవో పాట్నీడి సత్యనారాయణ, సింగినీడి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎమ్ అజీరాబేగమ్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడు కొండేటి సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
పిఠాపురం ఎమ్మెల్యే వర్మ



పిఠాపురం, డిసెంబరు 31: ప్రజలంతా సుఖసంతోషాలతో నిత్యం నవ్వుతూ ఉండాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ఆయన ఆదివారం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏలేరు, పీబీసీ ఆయకట్టుకు గోదావరి జలాలును తరలించేందుకు ఉద్దేశించిన పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకం కార్యరూపం దాల్చడం, ఆ జలాలు పిఠాపురం నియోజకవర్గం చేరడం ఈ ఏడాది శుభపరిణామంగా అభివర్ణించారు. భవిష్యత్తులో రైతులు సార్వా, దాళ్వావరిసాగుతో పాటు వేసవి అపరాలు సాగు చేసుకుని లాభాల పంట పండించుకోవాలన్నది తన ఆశయమన్నారు. ఇది ఇప్పుడు నెరవేరుతున్నదని తెలిపారు. రైతులు ఎవరూ కొత్త సంవత్సరంలో సాగునీటి కోసం ఇబ్బంది పడకుండా చూస్తామని చెప్పారు. అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే అర్హత ఉన్నవారికి హౌసింగ్ ఫర్ ఆల్, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాల ద్వారా గృహాలు మంజూరు చేశామని చెప్పారు. ఇంకా మిగిలిన ఉన్న వారికి త్వరలోనే గృహాలు కేటాయింపు జరుగుతుందని తెలిపారు. నూతన ఏడాదిలో ఆర్‌ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణం, క్రీడల కోసం స్టేడియం నిర్మిస్తామని చెప్పారు.



ఘనంగా నూతన
సంవత్సర వేడుకలు

గొల్లప్రోలు, డిసెంబరు 31: పట్టణంలోని మాధురి విద్యాసంస్థల్లో ముందస్తుగా నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి. మాధురి విద్యాలయ, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి నిర్వహించిన వేడుకల్లో విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్యనాయుడు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ కుటుంబసభ్యులతో కలిసి అందరూ నూతన సంవత్సరాన్ని జరుపుకోవాలని సూచించారు. ఏకాగ్రత సడలనివ్వకుండా క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాధురి విద్యాలయ ప్రిన్సిపాల్ లూకోస్, జూనియర్ కళాశాల ఏవో సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్యపానంతో జీవితాలు చిన్నాభిన్నం

గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 31: మద్యపానం వలన సమాజంలో అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ బుర్రా అనుబాబు తెలిపారు. జనవిజ్ఞానవేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచారసమితిల ఆధ్వర్యంలో చేబ్రోలులోని ఆదర్శ్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకల్లో మద్యం వద్దు అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు అనుబాబు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో మద్యపానానికి చోటివ్వబోమని ప్రతిజ్ఞ చేయాలన్నారు. మద్యంతో జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని తెలిపారు. మద్యానికి దూరంగా ఉండటం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తవని చెప్పారు. వ్యాసరచన పోటీల్లో జి.అనంతలక్ష్మి, బి.దుర్గాభవానీ, బండి వినయ్, ఎస్.సాగర్‌లు వరుసగా మొదట నాలుగు స్థానాలు సాధించారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అనుబాబు

కార్యక్రమంలో ఆదర్శ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ధర్మరాజు, మద్యపాన వ్యతిరేక ప్రచారసమితి జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ, కన్వీనర్ ఏలేటి నానిబాబు, జేవీవీ పిఠాపురం పట్టణ శాఖ అధ్యక్షుడు కె.అప్పారావు, సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తుల ఘర్షణ
● ఒకరి మృతి

కొత్తపల్లి:మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన కొండెవరంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రమణయ్యబీడుకు చెందిన తోట ఏసుబాబు(28) అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న కమ్మర రమేష్‌తో పాటు మరి కొందరు కొండెవరంలో ఉన్న బ్రాందీ దుకాణంలో మద్యం సేవించారు. రమేష్ లారీ ఓనర్‌కాగా, ఏసుబాబు గతంలో రమేష్ లారీపై క్లీనర్‌గా పనిచేసేవాడు. దీంతో పాత కక్షలతో ఉన్న ఇద్దరు ఆదివారం మద్యం సేవిస్తూ ఒకరిపై ఒకరు గొడవకు దిగారు. దీనిలో భాగంగా బ్రాంది దుకాణంలో మందుతాగుతున్న ఏసుబాబు రమేష్‌కు మాంసం ముక్క తినమని పెట్టాడు. అందుకు నిరాకరించిన రమేష్ కోపంతో ఏసుబాబుపై చేయిచేసుకొన్నాడు. దుకాణం వద్ద గొడవ పెద్దదికాకుండా ఏసుబాబు బావమర్ది బుర్రే రాజా ఇంటికి తీసుకొచ్చాడు. ఇంటికి వచ్చిన కాసేపు విశ్రాంతి తీసుకొన్న ఏసుబాబు కోపంగా మళ్లీ రమేష్ వద్దకు వెళ్లి ఘర్షణకు దిగాడు. దీంతో రమేష్, ఏసుబాబు మధ్య మాటామాటా పెరగడంతో ఒకరినిఒకరు తోసుకోవడం, నుదిటిపై గాయం పడటంతో ఏసుబాబుకు స్పృహ తప్పింది. దీంతో అక్కడే ఉన్న కొంత



మంది గొడవ పెద్దదికాకుండా సర్దిచెప్పి ఏసుబాబును ఇంటికి చేర్చారు. గొడవతో ఇంటికి చేరిన ఏసుబాబు సరాసరి మంచంపై పడుకోపెట్టారు కుటుంబసభ్యులు. సాయంత్రం అయినా లేవకపోవడంతో కుటుంబసభ్యులు పరిశీలించే సరికి అప్పటికే ఏసుబాబు మృతిచెందినట్టు గుర్తించారు. రమేష్, ఏసబాబుల మధ్య జరిగిన ఘర్షణ విషయంపై కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీంతో ఎస్ఐ కేవీఎస్ సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, యేడాది కుమార్తె ఉన్నారు.

రేపటి నుంచి జన్మభూమి--మాఊరు

కొత్తపల్లి,డిసెంబరు31: కొత్తపల్లి మండలంలో జనవరి 2 నుంచి 10వరకు 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి చెప్పారు. గ్రామాల వారీగా జన్మభూమి-మాఊరు కార్యక్రమాల వివరాలను ఆయన విడుదల చేశారు. 2వ తేదీన రమణక్కపేట, నాగులాపల్లి, 3న శ్రీరాంపురం, అమరవల్లి, 4న ఇసుకపల్లి, వాకతిప్ప, 5నపొన్నాడ, మూలపేట, కొత్తమూలపేట, 6న అమీనబాద్, యండపల్లి, 8న గోర్స, ఉప్పాడ, 9న కొండెవరం, కుతుకుడువిల్లి, 10వతేదీన కొత్తపల్లి గ్రామాలో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించన్నుట్లు చెప్పారు. రెండు బృందాలుగా జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తారని, మొదటి బృందం ఉదయం 9గంటలకు రెండవ బృందం 11గంటలకు గ్రామసభలను నిర్వహిస్తారన్నారు. అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు
విరవాడ క్రీడాకారుల ఎంపిక



పిఠాపురం రూరల్, డిసెంబరు 31: జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు పిఠాపురం మండలం విరవాడకు చెందిన క్రీడాకారులు ఎంపికయ్యారు. ఢిల్లీలో జనవరి 3 నుంచి 9 వరకూ 63వ జాతీయ స్కూల్ గేమ్స్ జరగనున్నాయి. ఈ పోటీల్లో అండర్-19 రెజ్లింగ్ పోటీలకు ఎమ్.కల్యాణ్‌రావు, ఎమ్.దుర్గామహేష్‌లు అర్హత సాధించారు. క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ లక్ష్మణరావులను ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, విరవాడ సర్పంచ్ బోయి నాగేశ్వరరావు, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వై.తాతబ్బాయి, కోచ్ పి.వీరబాబు అభినందించారు.

ఉమర్‌ఆలీషా పీఠంలో
నేడు ఆధ్యాత్మిక సభ

పిఠాపురం, డిసెంబరు 31: పట్టణ శివారులో[illegible] విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం 9గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఆధ్యాత్మిక సభ జరుగుతుందని పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు తెలిపారు. పీఠాధిపతి డాక్టర్ ఉమర్‌ఆలీషా అధ్యక్షతన జరిగే ఈ సభలో నన్నయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఎమ్.ముత్యాలనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. భక్తులందరికి ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

పేకాట శిబిరంపై దాడి
ఎనిమిది మంది అరెస్టు

గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 31: మండంలోని దుర్గాడ-కత్తిపూడి రోడ్డులో గల మామిడితోటల్లో పేకాట శిబిరంపై ఆదివారం గొల్లప్రోలు ఎస్ఐ బి.శివకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి రూ.11,550లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు తాటిపర్తిలో లక్షబిల్వార్చన

గొల్లప్రోలు రూరల్: డిసెంబరు 31:

మండలంలోని తాటిపర్తి గ్రామంలో సోమవారం సాయంత్రం అయ్యప్పస్వామి లక్షబిల్వార్చన నిర్వహిస్తున్నట్లు శ్రీశరణం అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు సైల రాజా తెలిపారు. రౌతు గంగాధర్ గురుస్వామి 18వ శబరిమల యాత్రను పురస్కరించుకుని సందర్భంగా ఆయన ఇంటి వద్ద పడిపూజ జరుగుతుందని రాజా చెప్పారు. కార్యక్రమాల్లో అయ్యప్ప భక్తులు పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

తీరంలో ఈదురు గాలులు

ఉప్పాడ(కొత్తపల్లి)డిసెంబరు31: ఉప్పాడ తీరంలో ఆదివారం సాయంత్రం నుంచి ఈదురు గాలులు వీస్తున్నాయి. ఆకాశం మేఘావృతంగా ఉండటం, తీరంలో చల్లని ఈదురు గాలులు వీచడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాతావరణ హెచ్చరికలు లేకుండా ఉన్నట్టుండి సాయంత్రం ఈదురుగాలులు వీచడంతో ఆందోళన చెందుతున్నారు.

కూర్మావతారంలో దర్శనమిచ్చిన
వేణుగోపాల స్వామి

నాగమల్లితోట జంక్షన్ కాకినాడ దేవాలయ వీధిలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం స్వామి కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో అడబాల శ్రీనివాసరావు విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామచంద్రపురం

నియోజకవర్గం



ఆనంద లహరిలో భాగంగా సాహసోపేత నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

రేపటి నుంచి జన్మభూమి గ్రామసభలు

కాజులూరు, డిసెంబరు 31 : మండల గ్రామాల్లో జనవరి 2 నుంచి 9 వరకూ జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నారు. దీంట్లో భాగంగా 2న శలపాక, గొల్లపాలెం, పల్లిపాలెం, తర్లంపూడి గ్రామాల్లోను, 3వ తేదీన మంజేరు, జగన్నాథగిరి, తణుకువాడ, శీల గ్రామాల్లోను జన్మభూమి సమావేశాలు నిర్వహించనున్నారు. 4న ఒంటితాడి, చేదువాడ, నామవానిపాలెం, తనుమళ్లలోను, 5న పెనుమళ్ల దుగ్గుదూరు, అంద్రంగి, అయితపూడి గ్రామాల్లోను గ్రామసభలు నిర్వహించనున్నారు. 6న కాజులూరు, ఆర్యవటం, కోలంక, ఉప్పుమిల్లి గ్రామాల్లో సభలు చేపట్టనున్నారు. 8న కుయ్యేరు, తిప్పరాజుపాలెం, పెదలంక, బందనపూడి, 9న టి.మామిడాడ, మతుకుమిల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించనున్నారు.

జన్మభూమి షెడ్యూల్‌లో మార్పులు

కె.గంగవరం, డిసెంబరు 31: మండలంలో జనవరి 2 నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు ఎంపీడీవో డీవీఎల్ఎన్ శాస్త్రి తెలిపారు. 2న సుందరపల్లి, కూళ్ల, యండగండి, కోటిపల్లి, 3న పాణింగపల్లి, పామర్రు, తామరపల్లి, గంగవరం, 4న సత్యవాడ, కుందూరు, కోట, ఊడిమూడి, 5న దంగేరు, శివల, కుడుపూరు, యర్రపోతవరం, 6న భట్లపాలిక, మసకపల్లి, బాలాంత్రం గుడిగళ్లబాగ, 8న పేకేరు, తాళ్లపోడు, అముజూరు, అద్దంపల్లి, 9న బ్రహ్మపురి, శేరిలంక గ్రామాల్లో జన్మభూమి నిర్వహిస్తున్నామని మార్పులను గమనించాలని ఎంపీడీవో కోరారు. మారిన షెడ్యూల్ ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలిపారు.

యర్రపోతవరం

విద్యుత్ శాఖ లైన్‌మేన్ మృతి

కె.గంగవరం, డిసెంబరు 31 : యర్రపోతవరం, అద్దంపల్లి గ్రామాలకు విద్యుత్‌లైన్‌మేన్‌గా పనిచేస్తున్న ర్యాలి రామకృష్ణ(40) ఆదివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రామకృష్ణకు ఆదివారం గుండెపోటు రావడంతో ద్రాక్షారామంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ వెళ్లడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో మృతి చెందాడు. రామకృష్ణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రామకృష్ణ మృతికి యర్రపోతవరం సొసైటీ అధ్యక్షుడు సాపిరెడ్డి విశ్వనాథ బాలాజీ, వైఎస్ఎంపీపీ వాసంశెట్టి శ్రీనివాసు, మాజీ వైస్ సర్పంచ్ మేడిశెట్టి రాంబాబు, వాసంశెట్టి రఘు, కాళా శివకుమార్ తదితరులు తమ సంతాపాన్ని తెలియజేశారు.

మోడరన్ క్యాలెండర్ ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేఎం జయం

రామచంద్రపురం, డిసెంబరు 31 : ఏటా చిన్నారుల సృజనాత్మకతకు వేదికగా నిలుస్తున్న రైల్వే టైంటేబుల్, క్యాలెండర్, స్థానిక ఫోన్‌నెంబర్లు వంటి విభిన్న ప్రయోజనాత్మక అంశాలతో పాఠకుల ముందుకువచ్చే మోడరన్ నాలెడ్జ్ సిరీస్-30ను కాకినాడ సుధితా బుక్‌సెంటర్ సీఈవో కేఎం జయం ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక మోడరన్ విద్యాసంస్థలలో జరిగిన ఈకార్యక్రమంలో విద్యాసంస్థ అధినేత జీవీ రావు, ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సృష్టిలో సమయం అమూల్యమైన సంపదని కాలచక్రాన్ని సద్వినియోగం చేసుకొన్నవారే విజేతలని అన్నారు. మోడరన్ నాలెడ్జ్ బుక్ విద్యార్థులకే కాకుండా అన్నివర్గాల ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపకుడు కేవీవీ సత్యనారాయణను మోడరన్ ఫౌండేషన్ పేరిట గణిత మహర్షి పురస్కారంతో సత్కరించారు. విద్యాసంస్థ 40ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా 20ఏళ్లకు పైబడి పనిచేస్తున్న 10మందిని ఘనంగా సత్కరించారు.



వేదికపై చిందేస్తున్న కమిషనర్, కౌన్సిలర్లు



కమిషనర్ శ్రీరామశర్మను సన్మానిస్తున్న జీవీ రావు

విజయవంతంగా ఆనంద ఆదివారం

రామచంద్రపురం, డిసెంబరు 31: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆనంద ఆదివారం కార్యక్రమాన్ని మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం పురపాలకసంఘం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు భాగస్వాములై వేదికపై చిందేశారు. మోడరన్ విద్యార్థులు సినీ నృత్యాలతో వీక్షకులను కేరింతలు కొట్టించారు. అంతేకాకుండా గొబ్బిళ్లు వంటి సాంప్రదాయ నృత్యాలను, భరతనాట్యం, దేశ సంస్కృతిని ప్రతిబింబించే డాన్సులతో అలరించారు. సాహసోపేత నృత్యాలను వారు ప్రదర్శించారు. వారి నృత్యాలకు ఉత్తేజితులైన మున్సిపల్ కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ, మేనేజర్ జి.రాధాకృష్ణ, కౌన్సిలర్లు అల్లం శ్రీనివాస్, కొండపల్లి విశ్వతేజ, దంగేటి గౌరీ శంకర్, కోఆర్డినేటర్ బి.శివరామకృష్ణమూర్తి, మోడరన్ అధినేత జీవీ రావు, పలువురు ఉపాధ్యాయులు వేదికపై డాన్సుచేసి వేదికను మరింత రక్తికట్టించారు. అనంతరం విద్యాసంస్థ అధినేత జీవీ రావు కమిషనర్ శ్రీరామశర్మ, కౌన్సిలర్లను, ఉపాధ్యాయులను దుశ్శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. తొలుత ప్రారంభ సమావేశంలో కమిషనర్ శ్రీరామశర్మ మాట్లాడుతూ ఆనంద ఆదివారం కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థలు ప్రజల భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ వై.నాగేశ్వరరావు, మోడరన్ హెచ్ఎం చిట్టిబాబు, శానిటరీ ఇనస్పెక్టర్ చిట్టిబాబు, మున్సిపల్ పాఠశాలల యూఎల్‌బీ కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జీవీ రావు

విద్యార్థులకు ఎమ్మెల్యే గౌరవ వేతనం

రామచంద్రపురం, డిసెంబరు 31 : మున్సిపల్ కౌన్సిల్ ఎక్స్‌అఫీషియల్ సభ్యులుగా ఉన్న ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు తనకు పురపాలకసంఘం అందజేసే గౌరవ వేతనాన్ని సెలవుదినాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులకు ఖర్చుచేస్తున్నారు. ఆదివారం స్థానిక శ్రీరాజీవ్‌గాంధీ మున్సిపల్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన త్రిస్టార్ విద్యార్థులకు భోజనాలు, అల్పాహారాన్ని ఎమ్మెల్యే గౌరవ వేతనంతో ఏర్పాటుచేశారు. గత మూడు వారాలుగా ఆయన గౌరవ వేతనంతోనే విద్యార్థులకు ఈవిధమైన ఏర్పాట్లుచేస్తున్నారు. గత కౌన్సిల్ సమావేశంలో భోజనాలకు, అల్పాహారానికి లక్ష రూపాయలను కేటాయించాలని కమిషనర్ చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ తిరస్కరించింది. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే తన గౌరవ వేతనాన్ని ఇందుకు ఖర్చుచేయడం గమనార్హం. తోట బాబులు, తోట పృథ్వీరాజ్‌లు విద్యార్థులకు భోజనాలను వడ్డించి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక తరగతులలో విభాగ్యలక్ష్మి, జి.రాంబాబు, సీహెచ్ సత్యనారాయణమూర్తి, కె.రామకృష్ణమూర్తి, కె.లక్ష్మిలు విద్యార్థులకు బోధన చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విత్తనాల సుబ్బారావు, యూఎల్‌బీ కోఆర్డినేటర్ పీఎస్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనాలు పెడుతున్న తోట పృథ్వీరాజ్, బాబులు

సైన్స్ ఎగ్జిబిషన్‌కు కరప ప్రాజెక్ట్ ఎంపిక

కరప, డిసెంబర్ 31: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు కరప జడ్పీ హైస్కూల్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ ఎంపికైనట్లు హెచ్ఎం డీఎస్ రామకృష్ణ తెలిపారు. కాకినాడలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగంలో కరప హైస్కూల్ ప్రదర్శించిన వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ వాటర్ బాడీ కన్సర్వేషన్‌కు ప్రథమస్థానం లభించిందన్నారు. పాఠశాల విద్యార్థులు సీహెచ్.దొరబాబు, సీహెచ్ఎస్ఎస్ అభిరామ్‌లు కోడి ఈకల నుంచి బయోడీజిల్ తయారుచేయడం అనే అంశంపై గైడ్ టీచర్ కశిలింక సుబ్రహ్మణ్యం సూచనలతో ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన కరప విద్యార్థులు, గైడ్ టీచర్ సుబ్రహ్మణ్యంలను కాకినాడ మేయర్ సుంకర పావని, ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, డీవైఈవో ఎల్.గణేష్‌బాబులు అభినందించారు.

జన్మభూమి గ్రామసభల వివరాలు

రామచంద్రపురం, డిసెంబరు 31 : జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 2 నుంచి పురపాలకసంఘ పరిధిలో చేపడుతున్న గ్రామసభల వివరాలను మున్సిపల్ కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ వెల్లడించారు. 2వ తేదీ ఉదయం 1, 2వార్డులు మధ్యాహ్నం 3వ వార్డు, 3వ తేదీ ఉదయం 4, 5 వార్డులు, మధ్యాహ్నం 6వ వార్డు, 4వ తేదీ ఉదయం 7, 8 వార్డులు మధ్యాహ్నం 9వవార్డు, 5వ తేదీ ఉదయం 10,11 వార్డులు, మధ్యాహ్నం 12వ వార్డు, 6వ తేదీ ఉదయం 13,14 వార్డులు, మధ్యాహ్నం 15వ వార్డు, 7వ తేదీ ఉదయం 16,17 వార్డులు, మధ్యాహ్నం 18వ వార్డు, 8వ తేదీ ఉదయం 19,20 వార్డులు, మధ్యాహ్నం 21వ వార్డు, 9వ తేదీ ఉదయం 22,23 వార్డులు, మధ్యాహ్నం 24వ వార్డు, 10వ తేదీ ఉదయం 25,26 వార్డులు, 11వ తేదీ ఉదయం 27వ వార్డులోను గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వివరించారు. వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ఈ సభలలో పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.

క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాజులూరు, డిసెంబరు 31 : మండలానికి చెందిన అయితపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏడాది కాలంగా నిర్వహించిన కార్యక్రమాల ఫొటోలతో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించారు. ఈమేరకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా క్యాలెండర్‌ను పాఠశాలలో ఆవిష్కరించారు. గ్రామసర్పంచ్ రాయపురెడ్డి రామకృష్ణ, మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పెదిరెడ్డి శ్రీనుల చేతులమీదుగా పాఠశాల క్యాలెండర్‌ను ఆవిష్కరించి పంపిణీ చేశారు. అంతకు ముందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్‌ను కట్ చేశారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సత్తిరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

యండగండిలో లారీ బోల్తా



కె.గంగవరం, డిసెంబరు 31: మండల పరిధి యండగండి గ్రామంలో గుర్రపుడ్రెయిన్ వద్ద ఆదివారం ఇసుక రవాణా చేసే లారీ బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇసుక లోడు కోసం పామర్రు వైపు నుంచి టేకివైపుకు వెళుతున్న లారీ గుర్రపుడ్రైన్ వద్దకు వచ్చే సరికి అదుపు తప్పింది. మలుపు తిప్పడంలో డ్రైవరు విఫలం కావడంతో ఎదురుగా ఉన్న అరటితోటలోకి దూసుకుపోయి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎమీ కాలేదు. ఆ సమయంలో ఆరటితోటలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. గంగవరం-అంగర రహదారిని అభివృద్ధి చేసిన తరువాత వాహనాలు మితిమీరిన వేగంతో వెళుతూ ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. ముఖ్యంగా ఇసుకలారీలు వేగాన్ని నియత్రించే వారు లేకపోవడంతో ఇష్టం వచ్చిన రీతిలో వాహనాలు నడిపి తరచు ప్రమాదాలు చేస్తున్నారు. పోలీసు అధికారులు ఇసుక రవాణా లారీలపై నిఘా ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి

అమలాపురం(ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: నూతన సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలు నింపాలని అమలాపురం ఎంపీ డాక్టర్ పండుల రవీంద్రబాబు ఆకాంక్షించారు. పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో సాధించిన ఘనవిజయంగా కోనసీమ రైల్వేప్రాజెక్టు నిలుస్తుందని అన్నారు.





చిట్టిబాబాజీ దర్శనం చేసుకుని బయటకు వస్తున్న సినీ సంగీత దర్శకులు సిరివెన్నెల యోగేశ్వర శర్మ

వేడుకగా కొత్త సంవత్సరం జరుపుకోవాలి

▸▸ సినీ సంగీత దర్శకులు సిరివెన్నెల

సీతానగరం డిసెంబరు 31 : నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని సినీ సంగీత దర్శకులు సిరివెన్నెల యోగేశ్వరశర్మ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని రఘుదేవపురం శివారు శ్రీరామనగరం శ్రీ సద్గురు చిట్టిబాబాజీ సంస్థానంలో చిట్టిబాబాజీని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పెడ త్రోవ పడుతూ నూనత సంవత్సరం అంటే మందుతాగ డంగా భావిస్తున్నారు. కొత్త సంవత్సరం వచ్చే సరికి మద్యం మత్తులో ఉంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. సరదాగా నూతన సంవత్సరాన్ని ఆహ్వానించాలని ఆయన ఆకాంక్షించారు. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జగ్గబాబు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ ఆశ్రమానికి నిధుల కోసం పోరాటం చేస్తాం

▸▸ ఆలిండియా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ షేక్ మౌలాలి



కస్తూర్బాగాంధీ ఆశ్రమాన్ని సందర్శించిన హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర చైర్మన్ షేక్ మౌలాలి

సీతానగరం డిసెంబరు 31 : అనాథ మహిళలకు, విధి వంచితులకు ఆశ్రయం కల్పించి వారికి పలు రకాల శిక్షణలు ఇచ్చి వారిని ఆదుకుంటున్న చారిత్రాత్మక సంస్థకు నిధులు మంజూరు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆలిండియా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ షేక్ మౌలాలి విమర్శించారు. ఆదివారం ఆయన సీతానగరంలోని కస్తూర్బాగాంధీ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం తిండికూడా పెట్టలేని పరిస్థితి రావడం దౌర్భాగ్యమన్నారు. దాతలు ఇచ్చిన దాంతోనే పిల్లలు సరిపెట్టుకునే పరిస్థితి రావడం విచారకరమన్నారు. నిధులు మంజూరుకు పోరాట చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి సుశీల పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31 :స్థానిక వీఎల్‌పురానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళితే వీఎల్‌పురానికి చెందిన కే.సత్యనారాయణ, అతని భార్య దుర్గ గొడవపడ్డారు. అదికాస్త ముదరడంతో మనస్తాపం చెందిన సత్యనారాయణ ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సత్యనారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.


రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31:రాజమహేంద్రవరం దివాన్‌చెరువు సమీపంలోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రోడ్డు దాటుతున్న సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని వ్యక్తిని ఒక వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన అతనిని స్థానికులు 108వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం సాయంత్రం అతను మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన సంవత్సరానికి విద్యార్థుల వినూత్న స్వాగతం



స్వాగతం పలుకుతున్న భాష్యం విద్యార్థులు



న్యూ ఇయర్ అక్షరాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: నూతన సంవత్సరానికి రాజమహేంద్రవరం బొమ్మూరుశాఖ భాష్యం విద్యార్థులు వినూత్నంగా స్వాగతం పలికారు. 2018కి స్వాగతం పలుకుతూ ప్రిన్సిపల్ నందకిషోర్, విద్యార్థులచే కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో 2018 ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఆనందంగా గడిపారు.

మాస్టర్ మైండ్‌లో..

రాజమహేంద్రవరం మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ నూతన సంవత్సరానికి లెటరింగ్‌తో వినూత్న స్వాగతం పలికింది. విద్యాసంస్థలో న్యూ ఇయర్ వేడుకలను ఆదివారం నిర్వహించుకుని విద్యాసంస్థ ప్రాంగణంలో మొత్తం విద్యార్థులందరితోను హ్యాపీ న్యూఇయర్ 2018 లెటరింగ్‌తో వినూత్నంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ రవీంద్రప్రసాద్, అకాడమీ ప్రిన్సిపాల్ ప్రసన్నలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

లాలాచెరువు మసీదును పరిశీలించిన గుడా చైర్మన్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: లాలాచెరువులోని పరూఖ్ హత్య జరిగిన మసీదు ప్రాంగణాన్ని గుడా చైర్మన్ గన్ని కృష్ణ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. పరూఖ్ హత్య విషయం తెలుసుకున్న ఆయన అక్కడ నుంచే ఒక ప్రకటన ద్వారా తన సంతాపాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆదివారం రాజమహేంద్రవరం వచ్చాక కాకినాడ వెళ్ళి అక్కడ నుంచి సాయంత్రానికి లాలాచెరువు చేరుకుని మసీదును పరిశీలించారు. స్థానిక పోలీసులతో మాట్లాడారు. హత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఘటన దారుణమని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తుందని దోషులపై కఠిన చర్యలు ఉంటాయని, అర్బన్ పోలీసులు, ప్రత్యేక బృందాలు దర్యాప్తును వేగవంతం చేశాయని, ఖచ్చితంగా ముస్లిమ్ సోదరులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ వెంట దళిత రత్న కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకిరామయ్య, ఎం.తాతబ్బాయి, మహబూబ్ జానీ తదితరులు ఉన్నారు.



మసీదులో ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న గన్నికృష్ణ

వైభవంగా వెంకన్న కల్యాణం

ఆత్రేయపురం, డిసెంబరు 31 : కోనసీమ తిరుపతిగా ఖ్యాతినార్జిస్తున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తజనంతో కిటకిటలాడింది. వేకువజామునే స్వామికి గోదావరి జలాలతో అభిషేకం, ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామిని పుష్పాలతో అలంకరించారు. తిరుప్పావై సేవాకాలం నిర్వహించారు. ధనుర్మాసం పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి గోదాదేవికి ప్రత్యేకపూజలు చేశారు. ఏడు వారాల నోము ఆచరిస్తున్న భక్తులు అష్టోత్తర పూజలను నిర్వహించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారికి కల్యాణం రమణీయంగా నిర్వహించారు.

మెహ్రీన్ మ్యాజిక్

స్పీచ్ అదరహో



హీరోయిన్‌లు అంటే అందాల ఆరబోత..

నాలుగు స్టెప్పులు, మూడు డైలాగులే అని అందరూ అనుకుంటారు. కానీ వారిలోను అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుంది. ఎంతో కష్టపడి సినిమా రంగంలో రాణిస్తారు. రాజాదిగ్రేట్ ఫేం మెహ్రీన్‌కౌర్ కూడా అలా కష్టపడి ఎదిగిన అమ్మాయే.ఆమె మాటల్లో అది తెలుస్తుంది. అమలాపురంలో జరిగిన కిమ్స్ గ్రిట్జ్-2017 వేడుకల్లో పూర్తిగా తెలుగులో సాగిన ఆమె ప్రసంగం ఓ వ్యక్తిత్వ వికాస పాఠంలా సాగింది. విద్యార్థులను ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపజేసింది. జీవితంలో గెలుపోటములు.. కష్టసుఖాలు సహజమని లక్ష్యసాధన కోసం ముందడుగు వేస్తే విజయం ఖాయమని చెప్పారు. జీవితంలో ఎత్తుపల్లాలు ఎలా ఉంటాయో సినిమాల్లోను కూడా అలాగే ఉంటాయన్నారు. నష్టం వచ్చిందనో, పరాజయం పొందామనో ఆగిపోకూడదన్నారు. వైద్యవిద్యలో అమ్మాయిలు మాత్రమే ముందుంటే సరిపోదు.. అబ్బాయిలు పోటీపడి చదవాలని సూచించారు. కృష్ణగాడివీరప్రేమగాథ, రాజా ది గ్రేట్ సినిమాల్లో పలు డైలాగ్‌లు ఆమె చెప్పిన విధానం ఆకట్టుకుంది. వైద్యవిద్యార్థులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అయితే మెహ్రీన్‌కౌర్ ప్రసంగం మొత్తం తెలుగులోనే సాగడం ఆశ్చర్యం కలిగించింది.

తాతా సందీప్‌శర్మకు ఘంటావధాన ధురీణ

గోదావరిసిటీ, డిసెంబరు 31 :రాజమహేంద్రవరంలో స్థానిక ఎస్‌కేఆర్ మహిళ కళాశాలలో కళాదృష్టి సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అవధాని తాతా సందీప్‌శర్మను ఘంటావధాన ధురీణ అను బిరుదుతో సత్కరించారు. 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.



సందీప్‌శర్మను సత్కరించిన నిర్వాహకులు

కళాకారులకు సత్కారాలు

అమలాపురం టౌన్, డిసెంబరు 31: కళారంగంలో విశేష సేవలందించిన ప్రముఖులకు మానవతా స్వచ్ఛంద సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావు అధ్యక్షతన ఆదివారం అమలాపురం సూర్యనగర్‌లోని కార్యాలయం వద్ద వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కవితల పోటీల విజేతలను ప్రకటించారు. పినిపే సత్యనారాయణ(ప్రథమ), గంటి చంద్రశేఖర్(పొన్నమండ) ద్వితీయ, మోకా రత్నరాజు బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థి విభాగంలో యలమంచిలికి చెందిన పెద్దింటి త్రావ్య, సబ్బెళ్ల వెంకటమహాలక్ష్మి ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. కళారంగ నిపుణులు మహ్మద్ ఖాదర్‌వలీ, ఎం.రాంబాబు, వైఎస్‌రోకే నాగేశ్వరరావు, గుబ్బల గోవిందరావు, వియ్యూరి నాగసుబ్రహ్మణ్యం, మాడా రాము, రేలంగి నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, శీలం రాధాకృష్ణ, కడలి సత్యనారాయణతోపాటు వందమంది కళాకారులను సత్కరించారు.

రేపు కలెక్టర్ వద్దకు అఖిలపక్షం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం 44, 47 డివిజన్‌ల పరిధిలో ఇందిరా సత్యనగర్ పుంత రోడ్డులో నివాస స్థలాల తొలగింపు ప్రయత్నానికి నిరసనగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఈనెల 2వ తేదీన అఖిలపక్షం బాధితుల పక్షాన కలెక్టర్‌వద్దకు వెళతుందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కె.హారిక అన్నారు. ఇందిరా సత్యనగర్‌వాసులు చేపట్టిన రిలేదీక్షలు ఆది వారం 21వ రోజుకు చేరాయి. కలెక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకున్నామని, అఖిలపక్షం బృందం కన్వీనర్ ఎంపీ రాజగోపాల్ సారథ్యంలో కలెక్టర్‌ను కలుస్తామని చెప్పారు.

వెంకటేశ్వరరావు సేవలు ఆదర్శనీయం



కోరుకొండ, డిసెంబరు 31 : కోరుకొండ ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు ఆదర్శప్రాయమని అర్బన్‌జిల్లా ఎస్పీ రాజకుమారి ప్రసంసించారు. కోరుకొండ ఏఎస్ఐగా పని చేస్తూ ఎస్ఐగా పదోన్నతి పొంది ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐ ఆర్ వెంకటేశ్వరరావును ఎస్పీ రాజకుమారి, అడిషినల్ ఎస్పీ రజనీ కాంత్‌రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రవికుమార్, ఎస్సై మురళీమోహన్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

2018 నూతన సంవత్సరానికి స్వాగతం



రాజానగరంలో న్యూ ఇయర్‌కు వెలసిన స్వీట్ షాపులు



కోరుకొండలో కిటకిటలాడిన పూలు,పండ్ల దుకాణాలు



కోరుకొండలో మద్యం షాపుల వద్ద బారులు తీరిన మద్యం ప్రియులు



కోరుకొండలో బిర్యానీ దుఖాణాల్లో పోటెత్తిన జనం



రాజానగరంలో న్యూ ఇయర్‌కు వెలసిన రంగుల షాపులు

రాజానగరం, డిసెంబరు 31 : రాజానగరంలో న్యూ ఇయర్ సందడి దర్శనమిచ్చింది. డిసెంబరు 31న ఆదివారం రావడంతో మద్యం దుకాణాలు, బిర్యానీ పాయింట్‌లను రంగు రంగుల విద్దుద్దీపాలంకరణలు, ప్లెక్షీలతో ఆకర్శణీయంగా తీర్చిదిద్దారు. బిర్యానీ, మాంసం ప్రియుల కోసం ఆయా పాయింట్‌ల వద్ద గత వారం రోజులు ముందు నుంచి ఆఫర్లు కూడా ప్రకటించారు. గతంలో ఉన్న ధరలతో పోల్చుతూ, తగ్గింపు రేట్లు తెలియజేస్తూ మటన్, చికెన్, ఫ్రాన్సు తదితర ఘుమఘుమలాడే బిర్యానీలను తక్కువ ధరలకే విక్రయాలు సాగించారు. రూ. 500 వరకు బిర్యానీ కొనుగోలు చేస్తే 2.5 లీటర్లు థమ్సుఅప్ ఫ్రీ అంటూ బ్రోచర్లు పంపిణీ చేశారు. నిత్యం వ్యాపారాలు సాగించే హోటల్స్‌తో పాటు మరి కొంత మంది వ్యాపారులు న్యూఇయర్ పేరుతో బిర్యానీ పాయింట్ నెలకొల్పి విక్రయాలు సాగించారు. అలాగే సీట్స్, పండ్ల వ్యాపారులు ప్రత్యేకంగా టెంట్లు వేసి కొత్త కొత్త వెరైటీ స్వీట్లును తయారు చేసి అకర్శణీయంగా అలంకరించారు.

జోరుగా పూలు, పండ్లు అమ్మకాలు

కోరుకొండ, డిసెంబరు 31 : నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పూలు, పండ్లు దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరారు. పండ్లు, పూలు ధరలు ఆకాశాన్నంటుతున్నప్పటికీ కొత్త సంవత్సరం సందర్భంగా తమ ప్రేమానురాగాలను భక్తిప్రపత్తులను, గౌరవ మర్యాదలను వ్యక్త పరిచేందుకు నూతన ఆంగ్ల సంవత్సరం ఒక వేదికగా ఉపయోగపడుతుంది. దీనిలో భాగంగా పండ్లు, పూల దండలు రేట్లు అధికంగా ఉన్నప్పటికీ ప్రజలు వాటిన పెద్దఎత్తున కొనుగోలు చేసారు. ముఖ్యంగా కమలాలు, యాపిల్స్, పూల బుకేలు ఎక్కువగా అమ్ముడుపోయాయి.

జాతరను తలపించిన మద్యం షాపులు, బిర్యానీ సెంటర్లు

సాధారణంగా ఇయర్ ఎండింగ్ రోజున పార్టీలు, విందులు, వినోదాలు ప్రత్యేక బిర్యానీ దుఖాణాలు, ఏర్పాటు చేయడం జరుగుతూ ఉంటుంది. అయితే ఈ సంవత్సరం చివరిరోజు ఆదివారం రావడం తో చిన్న గ్రామం కోరుకొండలో 4 మద్యం షాపులు, 36 బిర్యానీ సెంటర్లు వెలిసాయంటే పాత సంవత్సరం చివరి రోజు సంభరాలు ఏ రేంజ్‌లో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాపవరం సెంటర్‌నుంచి గోనగూడెం సెంటర్ వరకుఆర్టీసీ బస్టాండ్‌నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రోడ్లన్నీ విపరీతమైన రద్దీతో నిండిపోయి ఉన్నాయి. బ్రాంధీ షాపుల వద్ద బిర్యానీ దుఖాణాల వద్ద కొనుగోలు చేస్తున్న జనం పెద్ద జాతరను తలిపించే విధంగా ఉన్నారు. ఆదివారం ఒక్కరోజు కోరుకొండలో 50లక్షలకుపైగా మద్యం అమ్మకాలు సాగినట్లు తెలియవచ్చింది.

గాయత్రీ విద్యా సంస్థల్లో న్యూ ఇయర్ సంబరాలు



న్యూఇయర్ కేక్‌ను పంచుతున్న కళాశాల కరస్పాండెంట్ మూర్తి



గాడాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సుబ్బారావు

రాజానగరం, డిసెంబరు 31 : మండలంలో కానవరంలోని గాయత్రీ విద్యాసంస్థల్లో నూతన సంవత్సర వేడులను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వివివిఎస్ఎన్ మూర్తి భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు. విద్యార్థులంతా ఉరకలేసే ఉత్సాహంతో కేరింతలు కొడుతూ ఆటపాటలతో సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ దేవి బంగారం విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గాడాలలో కొత్త సంవత్స క్యాలెండర్ ఆవిష్కరణ

కోరుకొండ, డిసెంబరు 31 : తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొర్రా సుబ్బారావు ఆధ్వర్యలో ఆదివారం గాడాలలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను శ్రీలతా ఆసుపత్రి వ్యవస్థాపకురాలు డాక్టర్ అనసూరి పద్మలత ఆవిష్కరించారు. అనంతరం సంఘ సభ్యులందరికీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొర్రా సుబ్బారావు, జిల్లా కార్యదర్శి డి.పద్మావతి, సంఘ పెద్దలు గోనే ఉదయ్‌కుమార్, బి.కుమారి, యాళ్ళ ఉమాదేవి, గొల్ల చలకమ్మ తదితరులు పాల్గొన్నారు.



దాతలు ఇచ్చిన బియ్య ఆశ్రమానికి చేరవేస్తున్న దృశ్యం

కస్తూర్బా గాంధీ ఆశ్రమానికి నగదు బియ్యం వితరణ

సీతానగరం, డిసెంబరు 31 : అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ ఆళ్ళ వెంకటరామారావు, రాజమండ్రికి చెందిన మద్దూరి శివకుమార్‌లు ఆదివారం కస్తూర్బాగాంధి ఆశ్రమాన్ని సందర్శించి 20 బస్తాల బియ్యం , 20 వేల నగదు ఆశ్రమ ప్రతినిధి సుశీలకు అందజేశారు.

కొత్త సంవత్సరానికి ముస్తాబైన ఆలయాలు

▸▸ కోదండరాముడికి ప్రత్యేక పూజలు



కోదండరాముడికి పూజలు చేస్తున్న దృశ్యం

కోరుకొండ, డిసెంబరు 31 : పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు మండలంలోని అన్ని దేవాలయాలు ముస్తాబైయ్యాయి. అదే విధంగా చర్చిలు, మసీదులు కూడా న్యూఇయర్ వేడుకలు జరిపుకునేందుకు సిద్ధమయ్యాయి. ఈ మేరకు దేవాలాయాలు, చర్చిలు, మసీదులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. బూరుగుపూడి ద్వారకాశిరిడీ సాయిబాబావారిని, కోరుకొండ శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వరస్వామివారిని, ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద వెంకటేశ్వరస్వామివారిని, లక్ష్మీనరసింహస్వామివారిని ,గాదరాడ ఓంశివశక్తిపీఠం నందు గల 56 దేవాలయాలు, 84 దేవతామూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. స్థానిక ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద సీతారాములను ప్రత్యేక పూలతోఅలంకరించారు. ఆలయప్రధానార్చకులు ఇరగవరపు కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, అర్చనలు జరిగాయి.

ఆంధ్రజ్యోతి 4
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గం

వీఆర్‌లోకి తూర్పు మండల డీఎస్పీ

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా పరిధిలోని తూర్పు మండల డీఎస్పీగా పనిచేస్తున్న రమేష్‌బాబును వీఆర్‌లో పెడుతూ డీజీపీ సాటంబశివరావు ఆదేశాలు జారీచేశారు. రమేష్‌బాబు స్థానంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పనిచేస్తున్న యు.నాగరాజును నియమిస్తు పోలీస్ ఉన్నతాధికారులనుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

వేడుకగా హ్యాపీ సండే

● హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత బాడీపెయింటింగ్స్

రాజమహేంద్రవరం అర్బన్: హ్యాపీ సండే కార్యక్రమం రాజమహేంద్రవరం సిటీలోని పుష్కరఘాట్‌లో వేడుకగా సాగింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, యువత, పాఠశాల విద్యార్థులు, వివిధ డ్యాన్సు అకాడమీలకు చెందిన యువత ప్రదర్శించిన గ్రూప్ డ్యాన్సులు, సినీ గీతాలకు స్టెప్పులు అలరించాయి. అలనాటి మధురగీతాలకు, జానపద గీతాలకు, భక్తిగీతాలకు మెడ్లీపాటలు ఆకట్టుకున్నాయి. ఈ 62వ ఆనంద ఆదివారంలో భాగంగా స్థానిక యువకుడు వినోద్ మెడ్లీ పాటలకు నృత్యాలతో అలరించాడు. స్టెప్పింగ్ డ్యాన్సు అకాడమీ విద్యార్థులు ఫిదా చిత్రంలోని వచ్చిందే పాటకు తమదైన నృత్యరీతులు ప్రదర్శించారు. స్టార్ వన్ బాయ్స్ ఒక మెడ్లీపాటకు డ్యాన్సులు చేశారు. భాష్యం స్కూల్ విద్యార్థినిలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నాట్యం ప్రదర్శించారు. యుఎల్‌సీఎం మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ముకుందా.. చిత్రంలోని గోపికమ్మా పాటతో అలరించారు. ఎస్‌కే డ్యాన్సు మధుగ్రూపునకు చెందిన విద్యార్థులు మంచి హిట్ పాటకు నృత్యాలు చేశారు. శ్యామలాంబ స్పెషల్ మున్సిపల్ ప్రాథమికపాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. శేఖర్ డ్యాన్సు గ్రూప్‌నకు చెందిన విద్యార్థులు మిక్స్‌డ్ పాటలకు నృత్యాలు చేశారు. ఇదే గ్రూప్‌నకు చెందిన మరికొందరు యువత హిందీలో పాపులర్ పాటలకు నృత్యాలు చేశారు. ఇక శారదా విద్యామందిర్ విద్యార్థులు వినాయక వక్రతుండ్యం... అనే శంకర మహదేవన్ పాడిన పాటకు నృత్యాలతో అలరించారు. కొర్లమ్మపేట మున్సిపల్ స్కూల్ విద్యార్థులు గోపికలు-కృష్ణుడు బృందావనాన్ని వర్ణిస్తూ చేసిన నృత్యం, బాలకృష్ణ నటించిన పాండురంగడు సినిమాలోని ఒక పాటకు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. తర్వాత పిన్నమ్మగట్టు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒక చక్కటి జానపద గీతానికి నృత్యాభినయం చేశారు. ఈ హ్యాపీ సండేలో భాగంగా నరసింహరావు అనే వ్యక్తి అతిపెద్ద రూ.100 నోటు, అరుదైన నాణాలు ప్రదర్శించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యువత తమ శరీరాలపై హ్యాపీ న్యూ ఇయర్ అంటూ బాడీ పెయింటింగ్స్ చేసుకుని సందడి చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గొర్రెల సురేష్, ఇన్నమూరి రాంబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అలరించిన చిన్నారుల నృత్యం

రాష్ట్రంలో ముస్లిమ్‌లకు రక్షణ కరువైంది

● కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ భాషా

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిమ్‌లకు రక్షణ కరువైందని కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ భాషా ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అటు జగిత్యాలలోను, ఇటు రాజమహేంద్రవరంలోను ఏకకాలంలో మసీదులపై దాడి జరిగిందని అక్క డ ఖురాన్‌ను తగులబెడితే ఇక్కడ రాజమహేంద్రవరంలో మసీదులో మౌజన్‌ను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిమ్‌ల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టారని ఇది దారుణమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం లో టీడీపీ ప్రభుత్వాలు ముస్లిమ్‌లు, దళితులపట్ల చిన్న చూపుతో ఉన్నా యని, ఈ నేపథ్యంలో ముస్లిమ్‌ల భవిష్యత్‌పై ఆందోళన కలుగుతుందన్నారు. పుష్కరాల్లో ముఖ్యమంత్రివల్ల తొక్కిసలాట జరిగి 29మంది చనిపోతే వాళ్లకు భారీగా నష్టపరిహారం ప్రకటించిన ప్రభుత్వం ముస్లిమ్‌ల విషయంలో చిన్న చూపు చూసిందనడానికి ఫరూఖ్‌కు ప్రకటించిన నష్టపరిహారమే తేటతెల్లం చేస్తుందన్నారు. ఫరూఖ్ హత్య ఘటనలో లో తైన దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అందుకోసం ప్రత్యేకంగా ఒక ఐపీఎస్‌తో సిట్టింగ్ కమిటీవేసి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడు తూ మసీదులో హత్య జరిగి ముస్లిమ్‌ల ఆత్మాభిమానం దెబ్బతిన్నా ఎక్కడా సంయమనం కోల్పోకుండా వ్యవహరించిన ముస్లిమ్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో వాస్తవాలను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గౌసుల్ అజం, జిల్లా మైనార్టీ సెల్ ఛైర్మన్ ఎస్‌ఏ కరీముల్లా, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ ఆరిఫ్, కడప మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌ఎండీ షఫీ, కార్యదర్శి బి.గౌస్ అహ్మద్‌ఖాన్, సిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖా దర్, రాజమహేంద్రవరం నాయకులు నయీం భాయ్, నగర అధ్యక్షుడు సయ్యద్ రబ్బానీ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి షర్మిలారెడ్డి, షేక్ సయ్యద్ గౌస్, జాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే అంజాద్ బాషా

ఈ జన్మభూమిలోనైనా సమస్యలను పరిష్కరించండి

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: ఈ జన్మభూమికైన తన డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం కోరారు. గతంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో దృష్టికి తీసుకువెళ్ళిన సమస్యలు పరిష్కారం కాలేదని, కొత్త రేషన్‌కార్డులు కొంతమందికే వచ్చాయంటున్నారని, అవీ లబ్ధిదారులకు అందలేదని ఆమె అన్నారు. తన డివిజన్‌కి సంబంధించిన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా అవి నేటికీ పరిష్కారానికి నోచుకోలేదని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా అర్హులు ఉన్నప్పటికీ వారికి మంజూరు కాలేదన్నారు.

సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖపట్నం	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖపట్నం	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖపట్నం	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

రైతు బజార్లలో కూరగాయల ధరలు

29-12-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	16-00
బెండకాయలు	32-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	28-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	36-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	5-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	10-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	48-00
అల్లం	34-00
క్యాప్సికమ్	46-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీర కట్ట	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

క్రిస్మస్ ఎంసీసీ టోర్నమెంట్ విజేతగా రాజా వారియర్స్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం 42వ డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీ గ్రౌండ్స్‌లో కార్పొరేటర్ మళ్ళా నాగలక్ష్మి, వెంకట్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాజా వారియర్స్ జట్టు నిలిచింది. 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో ఫైనల్స్‌కు వజ్రం వెలివేషన్, రాజా వారియర్స్ జట్టు చేరాయి. ఆదివారం ఈ రెండు జట్లు తలపడగా రాజా వారియర్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవసభను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, టీడీపీ యువ నాయకుడు ఆదిరెడ్డి వాసులు హాజరయ్యారు. విజేత జట్టుకు ఆదిరెడ్డి వాసు రూ.15వేల నగదు బహుమతిని అందించారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా రూ.8 వేలు, తృతీయ బహుమతిగా రూ.2,500లను మళ్ళా వెంకట్రాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణుగోపాలరాయుడు అందించారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రథమ బహుమతి రూ.15వేలను ఇటీవల మరణించిన క్రికెటర్ రాజా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు ఆ టీమ్ కెప్టెన్ కోటా సతీష్ బృందం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో బూసి వజ్రనాథ్, అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, కార్పొరేటర్ బొంతా శ్రీహరి, బాబా తాజుద్దీన్, స్థానికులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న గుడా చైర్మన్ గన్ని, ఆదిరెడ్డి వాసు

రేపు లేపాక్షి ఎగ్జిబిషన్ ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్: నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా జనవరి 2 నుంచి రాజమహేంద్రవరంలో లేపాక్షి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని లేపాక్షి రాజమహేంద్రవరం బ్రాంచి మేనేజర్ షేక్ సిరాజుద్దీన్ తెలిపారు. స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపంలో ఈ ఎగ్జిబిషన్ ఆరోజు ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్ ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారని, ఈనెల 2వ తేదీ నుంచి 13వరకూ ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో హస్తకళా వస్తువులు, చేనేతవస్త్రాలు ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రీనివాస శ్రీనరేష్ ఆదేశాలమేరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం

దేవీచౌక్, డిసెంబరు 31: పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ముఖ్యమని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్‌పీ.గంగిరెడ్డి అన్నారు. 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేటలో ఎన్‌ఎస్‌ఎస్‌వలంటీర్లతో కలిసి పలు వీధుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ గరించి ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ వాయుగొట్టాల ద్వారా దోమలు ఎక్కువగా ప్రబలుతాయని వాటికి నెట్‌లు కట్టాలన్నారు. చెత్తను కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు అందించాలని బహిరంగంగా పడేయరాదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మజ్జి మౌనికా సుధారాణి, మజ్జి రాంబాబు, కర్రి రాంబాబు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి జీ.నాగేశ్వరరావు, కార్పొరేషన్ స్కూల్స్ సూపర్‌వైజర్ పీ.దుర్గాప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ వటంటీర్లు పాల్గొన్నారు.

●నగరంలోని శివాలయాలలో వేకువ జామునుంచి మహాశివునికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు.
● ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్ నివాసాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తారు.
● నగరంలోని వృద్ధాశ్రమాలు, బదిరుల పాఠశాలలో ప్రముఖులు పండ్లు, పంపిణీ చేస్తారు.

రాజమహేంద్రవరం సిటీ

శ్యామలా సెంటర్, కోటిపల్లిబస్టాండ్, గోకవరం బస్టాండ్, పుష్కరాల రేవు, దేవీచౌక్, కంబాలచెరువు, రైల్వేస్టేషన్, వి.ఎల్.పురం, ఏవీ అప్పారావురోడ్డు, వైజంక్షన్, దానవాయిపేట, జెండాపంజారోడ్డు, సీటీఆర్ఐ

లాలాచెరువు మసీదును పరిశీలించిన గుడా చైర్మన్



మసీదులో ముస్లిం పెద్దలతో మాట్లాడుతున్న గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: లాలాచెరువులోని ఫరూఖ్ హత్య జరిగిన మసీదు ప్రాంగణాన్ని గుడా చైర్మన్ గన్ని కృష్ణ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఫరూఖ్ హత్య విషయం తెలుసుకున్న ఆయన అక్కడ నుంచే ఒక ప్రకటన ద్వారా తన సంతాపాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆదివారం రాజమహేంద్రవరం వచ్చాక కాకినాడ వెళ్ళి అక్కడ నుంచి సాయంత్రానికి లాలాచెరువు చేరుకుని మసీదును పరిశీలించారు. స్థానిక పోలీసులతో మాట్లాడారు. హత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘటన దారుణమని, దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తుందని దోషులపై కఠిన చర్యలు ఉంటాయని, అర్బన్ పోలీసులు, ప్రత్యేక బృందాలు దర్యాప్తును వేగవంతం చేశాయని, ఖచ్చితంగా ముస్లిమ్ సోదరులకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ వెంట దళిత రత్న కాశీ నవీన్‌కుమార్, కార్పొరేటర్ కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకీరామయ్య, ఎం.తాతబ్బాయి, మహబూబ్ జానీ తదితరులు ఉన్నారు.

తాతా సందీప్‌శర్మకు ఘంటావధాన ధురీణ

గోదావరిసిటీ, డిసెంబరు 31 :రాజమహేంద్రవరంలో స్థానిక ఎస్‌కేఆర్ మహిళ కళాశాలలో కళాదృష్టి సంస్థ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అవధాని తాతా సందీప్‌శర్మను ఘంటావధాన ధురీణ అను బిరుదుతో సత్కరించారు. 6వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.




సందీప్‌శర్మను సత్కరించిన నిర్వాహకులు

నూతన సంవత్సరానికి విద్యార్థుల వినూత్న స్వాగతం



స్వాగతం పలుకుతున్న భాష్యం విద్యార్థులు



న్యూ ఇయర్ అక్షరాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: నూతన సంవత్సరానికి రాజమహేంద్రవరం బొమ్మూరుశాఖ భాష్యం విద్యార్థులు వినూత్నంగా స్వాగతం పలికారు. 2018కి స్వాగతం పలుకుతూ ప్రిన్సిపల్ నందకిషోర్, విద్యార్థులచే కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో 2018 ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఆనందంగా గడిపారు.

మాస్టర్ మైండ్‌లో..

రాజమహేంద్రవరం మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ నూతన సంవత్సరానికి లెటరింగ్‌తో వినూత్న స్వాగతం పలికింది. విద్యాసంస్థలో న్యూ ఇయర్ వేడుకలను ఆదివారం నిర్వహించుకుని విద్యాసంస్థ ప్రాంగణంలో మొత్తం విద్యార్థులందరితోను హ్యాపీ న్యూఇయర్ 2018 లెటరింగ్‌తో వినూత్నంగా స్వాగతం పలికారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ రవీంద్రప్రసాద్, అకాడమీ ప్రిన్సిపాల్ ప్రసన్నలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31 :స్థానిక వీఎల్‌పురానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళితే వీఎల్‌పురానికి చెందిన కే.సత్యనారాయణ, అతని భార్య దుర్గా గొడవపడ్డారు. అదికాస్త ముదరడంతో మనస్తాపం చెందిన సత్యనారాయణ ఇంట్లో ఉన్న పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో కుటుంబ సభ్యులు అతనిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సత్యనారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31:రాజమహేంద్రవరం దివాన్‌చెరువు సమీపంలోని జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే రోడ్డు దాటుతున్న సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని వ్యక్తిని ఒక వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన అతనిని స్థానికులు 108వాహనంలో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరస్థితి విషమించడంతో ఆదివారం సాయంత్రం అతను మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

నా క్లయింటు మంగళవారపుపేట, రాజమహేంద్రవరం పెదిరెడ్ల సూర్యనారాయణ గారి కుమారుడు గోపి నాగేశ్వరరావు గారిచ్చిన సలహాయింపై ప్రకారం యావన్మందికి తెలియజేయునదేమనగా

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మా క్లయింటుకి విక్రయదస్తావేజు ది. 05-03-2001 (1073/2001) రీత్యా మహమ్మద్ జరీనా బేగం గారి వద్ద నుండి దాఖలుపడినది. సదరాస్తికి చెందిన లింకుకి లింకుకి లింకు దస్తావేజైన అత్తిలి లక్ష్మణరావు గారి పేర్న ఉన్న విక్రయ దస్తావేజు ది. 17-12-1965 (4766/2006) ఒరిజనల్ శ్యామల థియేటర్ వద్ద ది. 29-12-2017 ఉదయం 11 గం॥లకు రిజిస్టరు ఆఫీసుకి వెళ్ళుచుండగా పడిపోయినది. కావున ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటుకి అప్పగించవలసిందిగాను మరియు ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 5 రోజులలోగా వ్రాతపూర్వకంగా తెలియపర్చవలెను. దర్మిలా తెలియపర్చు అభ్యంతరములు స్వీకరించబడవు.

పి.వి.ఎస్.కె. శేఖరాధ శాస్త్రి
న్యాయవాది
తేది : 31-12-2017 రాజమహేంద్రవరం.

రేపు కలెక్టర్ వద్దకు అఖిలపక్షం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం 44, 47 డివిజన్‌ల పరిధిలో ఇందిరా సత్యనగర్ పుంత రోడ్డులో నివాస స్థలాల తొలగింపు ప్రయత్నానికి నిరసనగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఈనెల 2వ తేదీన అఖిల పక్షం బాధితుల పక్షాన కలెక్టర్‌వద్దకు వెళుతుందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కె.హారక అన్నారు. ఇందిరా సత్యనగర్‌వాసులు చేపట్టిన రిలేదీక్షలు ఆదివారం 21వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో ఆమె మాట్లాడారు. కలెక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకున్నామని, అఖిలపక్షం బృందం కన్వీనర్ లోక్‌సత్తా నాయకులు ఎంవీ రాజగోపాల్ సారధ్యంలో కలెక్టర్‌ను కలుస్తామని చెప్పారు. న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం దీక్షా శిబిరాన్ని ఐఎఫ్‌టీయు నాయకులు సీహెచ్ వెంకటేషం, రైతు కూలీ నాయకులు భీమశంకరం, నలబాటి శ్యామ్, లోక్‌సత్తా నాయకులు రాజగోపాల్, మైనార్టీ నాయకులు రజాక్, మహిళా సమాఖ్య నాయకురాలు యడ్ల లక్ష్మి, ఏఐకేఎంఎస్ నాయకులు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న హారిక, విప్లు నాయకులు వెంకటేశం

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31 :స్థానిక మోరంపూడి సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో నామవరం డి బ్లాక్‌కు చెందిన దొమ్మేటి నాగరాజు అనే వ్యక్తి తన బైక్‌పై ఆదివారం మోరంపూడి వస్తుండగా మార్గం మధ్యలో సంపత్‌నగర్‌కు చెందిన స్వామి అనే వ్యక్తి బైక్‌పై ఎదురుగా రావడంతో వీరిద్దరూ ఎదురెదురుగా ఢీకొట్టుకున్నారు. ఈ సంఘటనలో నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బొమ్మూరుపోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ సూపరింటెండెంటు వారి కార్యాలయము
జిల్లా ఆసుపత్రి, రాజమహేంద్రవరం

ప్రకటన

ఆర్.సి.నెం181/ఎన్.3/2013 తేది.30-12-2017

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పాడైపోయినటువంటి ఇనుప మంచములు మరియు ఇతర పరికరములను తరలించుటకు ది.11-01-2018 మధ్యాహ్నం 01.00 గం.లకు ఆసుపత్రి కార్యాలయములో టెండరును దాఖలు చేయగలరు మరియు బహిరంగ వేలము జరుపబడును. పూర్తి వివరముల కొరకు ఆసుపత్రి కార్యాలయపు పనిదినములలో సంప్రదించగలరు.

మెడికల్ సూపరింటెండెంటు
జిల్లా ఆసుపత్రి, రాజమహేంద్రవరం

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గం

వీఆర్‌లోకి తూర్పు మండల డీఎస్పీ

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా పరిధిలోని తూర్పు మండల డీఎస్పీగా పనిచేస్తున్న రమేష్‌బాబును వీఆర్‌లో పెడుతూ డీజీపీ సాంబశివరావు ఆదేశాలు జారీచేశారు. రమేష్‌బాబు స్థానంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పనిచేస్తున్న యు.నాగరాజును నియమిస్తు పోలీస్ ఉన్నతాధికారులనుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

వేడుకగా హ్యాపీ సండే

● హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత బాడీపెయింటింగ్స్

రాజమహేంద్రవరం అర్బన్: హ్యాపీ సండే కార్యక్రమం రాజమహేంద్రవరం సిటీలోని పుష్కరఘాట్‌లో వేడుకగా సాగింది. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో హ్యాపీ సండే ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు, యువత, పాఠశాల విద్యార్థులు, వివిధ డ్యాన్సు అకాడమీలకు చెందిన యువత ప్రదర్శించిన గ్రూప్ డ్యాన్సులు, సినీ గీతాలకు స్టెప్పులు అలరించాయి. అలనాటి మధురగీతాలకు, జానపద గీతాలకు, భక్తిగీతాలకు మెడ్లీపాటలు ఆకట్టుకున్నాయి. ఈ 62వ ఆనంద ఆదివారంలో భాగంగా స్థానిక యువకుడు వినోద్ మెడ్లీ పాటలకు నృత్యాలతో అలరించాడు. స్టెప్పింగ్ డ్యాన్సు అకాడమీ విద్యార్థులు ఫిదా చిత్రంలోని వచ్చిందే పాటకు తమదైన నృత్యరీతులు ప్రదర్శించారు. స్టార్ వన్ బాయ్స్ ఒక మెడ్లీపాటకు డ్యాన్సులు చేశారు. భాష్యం స్కూల్ విద్యార్థినిలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నాట్యం ప్రదర్శించారు. యుఎల్‌సీఎం మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ముకుందా.. చిత్రంలోని గోపికమ్మా పాటతో అలరించారు. ఎస్‌కే డ్యాన్సు మధుగ్రూపునకు చెందిన విద్యార్థులు మంచి హిట్ పాటకు నృత్యాలు చేశారు. శ్యామలాంబ స్పెషల్ మున్సిపల్ ప్రాథమికపాఠశాల విద్యార్థులు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. శేఖర్ డ్యాన్సు గ్రూప్‌నకు చెందిన విద్యార్థులు మిక్స్‌డ్ పాటలకు నృత్యాలు చేశారు. ఇదే గ్రూప్‌నకు చెందిన మరికొందరు యువత హిందీలో పాపులర్ పాటలకు నృత్యాలు చేశారు. ఇక శారదా విద్యామందిర్ విద్యార్థులు వినాయక వక్రతుండ్యం... అనే శంకర మహదేవన్ పాడిన పాటకు నృత్యాలతో అలరించారు. కొర్లమ్మపేట మున్సిపల్ స్కూల్ విద్యార్థులు గోపికలు-కృష్ణుడు బృందావనాన్ని వర్ణిస్తూ చేసిన నృత్యం, బాలకృష్ణ నటించిన పాండురంగడు సినిమాలోని ఒక పాటకు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. తర్వాత పిన్నమ్మగట్టు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఒక చక్కటి జానపద గీతానికి నృత్యాభినయం చేశారు. ఈ హ్యాపీ సండేలో భాగంగా నరసింహారావు అనే వ్యక్తి అతిపెద్ద రూ.100 నోటు, అరుదైన నాణాలు ప్రదర్శించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యువత తమ శరీరాలపై హ్యాపీ న్యూ ఇయర్ అంటూ బాడీ పెయింటింగ్స్ చేసుకుని సందడి చేశారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసరావు, కార్పొరేటర్లు గొర్రెల సురేష్, ఇన్నమూరి రాంబాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



అలరించిన చిన్నారుల నృత్యం

• సినిమా గైడ్

అశోక	ఎంసీఏ
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	జవాన్
శ్రీ శివజ్యోతి	2 కంట్రీస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యూమంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యూమంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	హలో

రైతు బజార్లలో కూరగాయల ధరలు

29-12-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	38-00
టమాట	10-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	36-00
పచ్చిమిర్చి	16-00
బెండకాయలు	32-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	28-00
కాలిఫ్లవర్	14-00
క్యాబేజీ	18-00
క్యారెట్	36-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	16-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయ	5-00
చిక్కుళ్లు	32-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	10-00
బీట్‌రూట్	28-00
కీర దోస	18-00
బీన్స్ కాయలు	40-00
బీన్స్ గింజలు	48-00
అల్లం	34-00
క్యాప్సికమ్	46-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీర కట్ట	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

రాష్ట్రంలో ముస్లిమ్‌లకు రక్షణ కరువైంది

● కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ భాషా

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిమ్‌లకు రక్షణ కరువైందని కడప వైసీపీ ఎమ్మెల్యే అంజాద్ భాషా ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అటు జగిత్యాలలోను, ఇటు రాజమహేంద్రవరంలోను ఏకకాలంలో మసీదులపై దాడి జరిగిందని అక్క డ ఖురాన్‌ను తగులబెడితే ఇక్కడ రాజమహేంద్రవరంలో మసీదులో మౌజన్‌ను హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిమ్‌ల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టారని ఇది దారుణమన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రం లో టీడీపీ ప్రభుత్వాలు ముస్లిమ్‌లు, దళితులపట్ల చిన్నచూపుతో ఉన్నా యని, ఈ నేపథ్యంలో ముస్లిమ్‌ల భవిష్యత్‌పై ఆందోళన కలుగుతుందన్నారు. పుష్కరాల్లో ముఖ్యమంత్రివల్ల తొక్కిసలాట జరిగి 29మంది చనిపోతే వాళ్లకు భారీగా నష్టపరిహారం ప్రకటించిన ప్రభుత్వం ముస్లిమ్‌ల విషయంలో చిన్నచూపు చూసిందనడానికి ఫరూఖ్‌కు ప్రకటించిన నష్టపరిహారమే తేటతెల్లం చేస్తుందన్నారు. ఫరూఖ్ హత్య ఘటనలో లో తైన దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అందుకోసం ప్రత్యేకంగా ఒక ఐపీఎస్‌తో సిట్టింగ్ కమిటీవేసి పరిశీలన చేయించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడు తూ మసీదులో హత్య జరిగి ముస్లిమ్‌ల ఆత్మాభిమానం దెబ్బతిన్నా ఎక్కడా సంయమనం కోల్పోకుండా వ్యవహరించిన ముస్లిమ్ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘటనలో వాస్తవాలను బయటకు తీయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గౌసుల్ అజం, జిల్లా మైనార్టీ సెల్ ఛైర్మన్ ఎస్ఏ కరీముల్లా, మైనార్టీ సెల్ నాయకులు ఎండీ ఆరిఫ్, కడప మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ఎండీ షఫీ, కార్యదర్శి బి.గౌస్ అహ్మద్‌ఖాన్, సిటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖా దర్, రాజమహేంద్రవరం నాయకులు నయీం భాయ్, నగర అధ్యక్షుడు సయ్యద్ రబ్బానీ, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి షర్మిలారెడ్డి, షేక్ సయ్యద్ గౌస్, జాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కడప ఎమ్మెల్యే అంజాద్ బాషా

ఈ జన్మభూమిలోనైనా సమస్యలను పరిష్కరించండి

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: ఈ జన్మభూమికైన తన డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం కోరారు. గతంలో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో దృష్టికి తీసుకువెళ్ళిన సమస్యలు పరిష్కారం కాలేదని, కొత్త రేషన్‌కార్డులు కొంతమందికే వచ్చాయంటున్నారని, అవీ లబ్ధిదారులకు అందలేదని ఆమె అన్నారు. తన డివిజన్‌కి సంబంధించిన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విన్నవించినా అవి నేటికీ పరిష్కారానికి నోచుకోలేదని చెప్పారు. పింఛన్ల విషయంలో కూడా అర్హులు ఉన్నప్పటికీ వారికి మంజూరు కాలేదన్నారు.

రైల్వే సమాచారం

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**



✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖపట్నం	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖపట్నం	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖపట్నం	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

క్రిస్మస్ ఎంసీసీ టోర్నమెంట్ విజేతగా రాజా వారియర్స్

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం 42వ డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీ గ్రౌండ్స్‌లో కార్పొరేటర్ మళ్ళా నాగలక్ష్మి, వెంకట్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ఎంసీసీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రాజా వారియర్స్ జట్టు నిలిచింది. 20 జట్లు పాల్గొన్న ఈ టోర్నమెంట్‌లో ఫైనల్స్‌కు వజ్రం వెలివేషన్, రాజా వారియర్స్ జట్టు చేరాయి. ఆదివారం ఈ రెండు జట్లు తలపడగా రాజా వారియర్స్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవసభను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, టీడీపీ యువ నాయకుడు ఆదిరెడ్డి వాసులు హాజరయ్యారు. విజేత జట్టుకు ఆదిరెడ్డి వాసు రూ.15వేల నగదు బహుమతిని అందించారు. అదేవిధంగా ద్వితీయ బహుమతిగా రూ.8 వేలు, తృతీయ బహుమతిగా రూ.2,500లను మళ్ళా వెంకట్రాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ యర్రా వేణుగోపాలరాయుడు అందించారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ ట్రోఫీని గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ప్రథమ బహుమతి రూ.15వేలను ఇటీవల మరణించిన క్రికెటర్ రాజా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్టు ఆ టీమ్ కెప్టెన్ కోటా సతీష్ బృందం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో బూసి వజ్రనాథ్, అరిగెల బాబూ నాగేంద్రప్రసాద్, కార్పొరేటర్ బొంతా శ్రీహరి, బాబా తాజుద్దీన్, స్థానికులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న గుడా చైర్మన్ గన్ని, ఆదిరెడ్డి వాసు

రేపు లేపాక్షి ఎగ్జిబిషన్ ప్రారంభం

రాజమహేంద్రవరం అర్బన్: నూతన సంవత్సవరం, సంక్రాంతి పండుగల సందర్భంగా జనవరి 2 నుంచి రాజమహేంద్రవరంలో లేపాక్షి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని లేపాక్షి రాజమహేంద్రవరం బ్రాంచి మేనేజర్ షేక్ సిరాజుద్దీన్ తెలిపారు. స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపంలో ఈ ఎగ్జిబిషన్ ఆరోజు ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాలి ప్రసాద్ ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారని, ఈనెల 2వ తేదీ నుంచి 13వరకూ ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో హస్తకళా వస్తువులు, చేనేతవస్త్రాలు ప్రదర్శన, అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రీనివాస శ్రీనరేష్ ఆదేశాలమేరకు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యం

దేవీచౌక్, డిసెంబరు 31: పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ముఖ్యమని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్‌పీ.గంగిరెడ్డి అన్నారు. 6వ డివిజన్ అన్నపూర్ణమ్మపేటలో ఎన్ఎస్ఎస్‌వలంటీర్లతో కలిసి పలు వీధుల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ గురించి ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ వాయుగొట్టాల ద్వారా దోమలు ఎక్కువగా ప్రబలుతాయని వాటికి నెట్‌లు కట్టాలన్నారు. చెత్తను కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు అందించాలని బహిరంగంగా పడేయరాదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మజ్జి మౌనికా సుధారాణి, మజ్జి రాంబాబు, కర్రి రాంబాబు, ఎన్ఎస్ఎస్ అధికారి జీ.నాగేశ్వరరావు, కార్పొరేషన్ స్కూల్స్ సూపర్‌వైజర్ పీ.దుర్గాప్రసాద్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

గోరంట్లను కలిసిన నాయకులు

రాజమహేంద్రవరంరూరల్, డిసెంబరు 31: ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిని రూరల్ మండలం శాటిలైట్ సిటీ వైఎస్సార్ సీపీ నాయకులు కలసి పరామర్శించారు.

పూల మార్కెట్‌కు కొత్త సంవత్సర శోభ

జోరుగా పుష్పగుచ్ఛాలు తయారీ

కడియం, డిసెంబరు 31: కడియపులంక పువ్వుల మార్కెట్‌కు కొత్త సంవత్సర శోభ కనిపిస్తోంది. కొత్త సంవత్సరం రాక, మరోవైపు నూతన సం వత్సరం పరమశివునికి ప్రీతికరమైన సోమవారం మొదలు కావడంతో అటు దేవాలయాలకు, ఇటు గృహాలంకరణలకు పూలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు. పూల ధరలు మా త్రం సాధారణంగానే ఉన్నాయని పూలవ్యాపారులు అంటు న్నారు. జిల్లా నలుమూలల నుంచి కడియపులంక మార్కెట్ నుంచి పూలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో పూల మార్కెట్‌లో సందడి నెలకొంది. కొత్త సంవత్సరం ప్రారంభం రోజు అధికారులకు, ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందజేయడం, యాపిల్ ఫలాలు అందజేసి హేపీ న్యూయర్ అంటూ ఆయా శాఖల బాస్‌లకు, ప్రజాప్రతినిధులకు పలు శాఖల అధికారులు, తోటి ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు చెప్పడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథంలో పుష్పగుచ్ఛాల తయారీలో పువ్వుల డెకరేటర్లు బిజీగా ఉన్నారు. రూ.100నుంచి రూ.వెయ్యి ఆపైబడి పుష్పగుచ్ఛాలను పువ్వుల డెకరేటర్లు తయారు చేస్తున్నారు.


రద్దీగా ఉన్న కడియపులంక పూల మార్కెట్

విజయదుర్గా నర్సరీలో విరివనాలతో కూర్పు

కడియపులంక విజయదుర్గా నర్సరీ రైతులు నూతన సంవత్సరం 2018ని స్వాగతిస్తూ మొక్కలతో నూతన సంవత్సరం కూర్పును చేశారు. వేలాది రకాల మొక్కలతో మొక్కలను పెంచుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఈ కూర్పును చేశారు. నర్సరీలను తిలకించడానికి వచ్చే సందర్శకుల కోసం ఈ విధంగా మొక్కలతో నూతన సంవత్సర కూర్పును తీర్చిదిద్దామని విజయదుర్గా నర్సరీరైతులు రావిపాటి ఆదినారాయణ, రావిపాటి రామకృష్ణ, రావిపాటి వెంకటేశ్వరరావులు తెలిపారు.

ఈ కూర్పు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. పలువురు సందర్శకులు ఈ కూర్పు వద్ద ఫోటోలకు ఫోజులిచ్చారు.

సత్యదేవ నర్సరీలో..

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం-2018ని స్వాగతిస్తూ కడియపులంక సత్యదేవనర్సరీలో విరివనాలతో నూతన సంవత్సర కూర్పులు చేశారు పర్యాటకుల కోసం ప్రతిఏటా నూతన సంవత్సరంలో కూర్పులు తీర్చిదిద్దుతామని సత్యదేవ నర్సరీ ఛైర్మన్ పుల్లా సత్యనారాయణ, పుల్లా ఆంజనేయులు, ఐఎన్‌ఏ ప్రధాన కార్యదర్శి పుల్లా వీరవెంకట్రావులు తెలిపారు.



పల్లవెంకన్న నర్సరీలో విరివనాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



విజయదుర్గా నర్సరీలో నూతన సంవత్సర స్వాగతం పలుకుతూ ..


సత్యదేవ నర్సరీలో..

కడియం పూలమార్కెట్ ధరలు

కిలో	రూపాయలు
చామంతి	80
కుంకుమ చామంతి	120
ఎల్లో క్రీం చామంతి	70
ఎల్లో చందమామ చామంతి	60
వైట్ చందమామ చామంతి	80
జూలు చామంతి	60
నీలం చామంతి	65
ఎల్లో బంతి	60
కలకత్తా బంతి	40
క్రిష్ణబంతి	50
జాజులు	600
కాగడాలు	1000
లిల్లీ	40
కనకంబరం(బారు-1)	150
దేశవాళీ గులాబీలు(100పూలు)	50
హైబ్రీడ్ గులాబీలు(20పూలు)	170
స్టార్ గులాబీలు(కిలో)	250

సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీవిజయాటాకీస్	ఒక్కక్షణం
శ్రీవెంకటసూర్య	ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయి
మురళీకృష్ణ	2కంట్రీస్

ముస్లింల నిరసన ర్యాలీ

ధవళేశ్వరం, డిసెంబరు 31 :రాజమహేంద్రవరంలోని మసీద్‌లో మౌజన్ ఫారూఖ్‌ను హత్యచేసి పవిత్ర మత గ్రంధం ఖురాన్‌ను దగ్ధం చేసినవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ముస్లీం మత పెద్దలు డిమాండ్ చేశారు. ఫారూఖ్ హత్యకు నిరసనగా గ్రామంలోని ముస్లీంలు ఆదివారం సాయంత్రం స్థానిక రజా మసీద్ వద్దనుంచి ప్రధాన రహదారిగుండా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మస్లి మత పెద్దలు మాట్లాడుతూ మత సామరశ్యానికి ప్రతీకగా ఉండే రాజమహేంద్రవరంలో ఇటివంటి సంఘటన చోటు చేసుకోవడంపై ఆంధోళన వ్యక్తం చేశారు. త్వరిత గతిన దోషులను పట్టుకుని శిక్షించాలని కోరిరు.


ర్యాలీ చేస్తున్న ముస్లింలు

న్యాయం కోసం అత్తారింటి ముందు బైఠాయింపు

రాజమహేంద్రవరంరూరల్, డిసెంబరు 31: తనకు న్యాయం చేయాలంటూ అత్త ఇంటిముందు కోడలు బైఠాయించింది. ఈ సంఘటన ఆదివారం రాజమహేంద్రవరం సమీపంలోని కొంతమూరు ఎంప్లాయిీస్ కాలనీలో జరిగింది. హైదరాబాద్ మియాపూర్‌కు చెందిన శ్రీలలితకు రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు గ్రామానికి చెందిన రవీంద్రకు 2016 ఆగస్టు 21న వివాహమైంది. 18 నెలల కాలంలో 3 రోజు లే అన్యోన్యంగా ఉన్నట్టు బాధితురాలు శ్రీలలిత తెలిపింది. ఆ తర్వాత ఒకరోజు రవీంద్ర ఫోన్ ఇంటి దగ్గర మర్చిపోయి వెళ్లి పోయాడు. దానికి వాట్సప్ మెసేజ్‌లు వస్తుండగా చూడడంతో రవీంద్రకు వేరే ఆమెతో వివాహేతర పరిచయం ఉన్నట్టు గుర్తించింది. నిలదీయగా ఆమెపై దురుసుగా ప్రవర్తించి ఫోన్ నేలకేసి కొట్టాడని, ఆపై పెద్దలు బాధపడతారని 45 రోజులు కలిసి ఉన్నామని, తర్వాత తనను హైదరాబాద్‌లో తన పుట్టిం టి దగ్గర వదిలేసి కొంతమూరు వచ్చేశారని బాధితురాలు ఆ వేదన వ్యక్తం చేసింది. ఈ విషయం ఇరువురి పెద్దలకు తెలిసి చక్కదిద్దుదామని ప్రయత్నించినా పరిస్థితిలో మార్పు లేదు. అప్పటి నుంచి తనను కాపురానికి తీసుకురాలేదని లలిత తెలిపింది. దీంతో గత్యంతర లేని పరిస్థితుల్లో తనకు న్యాయం చేయాలని అత్తగారి ఇంటి ముందు తల్లిదండ్రులతో కలిసి బైఠాయించినట్టు ఆమె తెలిపారు. తనను వదిలించుకునేందు కు ప్రయత్నం చేస్తున్నారని, తన కుమారుడికి ఇష్టం లేదు. ను వ్వు వెళ్లిపో అని అత్తగారు వేధిస్తున్నారని ఆమె కన్నీటి పర్యం తమైంది. తనకు న్యాయం చేయాలని కోరుతోంది. ప్రస్తుతం ఆమె అత్తగారి ఇంటి ముందు బైఠాయింపు కొనసాగిస్తోంది.


అత్త ఇంటి ముందు బైఠాయించిన శ్రీలలిత


రడీగా ఉన్న పూలబొకేలు

రైల్వే సమాచారం



● రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **వీక్లీ స్పెషల్స్..**

✓ విశాఖపట్నం వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: వీక్లీ

రైలునెంబరు	నుంచి-వరకు	ఏవారం	వెళ్లేసమయం
22613	చెన్నై-హల్దియా	శుక్ర	00.13
12375	చెన్నై-అసొంసోల్	ఆది	00.13
22852	మంగుళూరు-శాంత్రాగచీ	సోమ	00.13
12846	యశ్వంత్‌పూర్-భువనేశ్వర్	బుధ	00.13
12836	యశ్వంత్‌పూర్-హటియా	గురు,శని	00.13
12890	యశ్వంత్‌పూర్-టాటానగర్	మంగళ	00.13
17480	తిరుపతి-పూరీ	ఆది,మంగళ,బుధ,గురు,శని	00.25
17482	తిరుపతి-బిలాస్‌పూర్	సోమ,శుక్ర	00.25
22860	చెన్నై-పూరీ	మంగళ	02.03
22826	చెన్నై-షాలీమార్	శుక్ర	02.03
22604	విల్లుపురం-ఖరగ్‌పూర్	బుధ,గురు	02.03
22606	విల్లుపురం-పురులియా	ఆది	02.03
12253	యశ్వంత్‌పూర్-భాగల్‌పూర్	ఆది	05.13
22856	తిరుపతి-శాంత్రాగచ్చి	మంగళ	05.13
18048	వాస్కోడిగామా-హౌరా (అమరావతి)	సోమ,బుధ,శుక్ర,శని	05.13
18510	నాందేడ్-విశాఖ	సోమ,గురు,శుక్ర	06.17
18310	నిజామాబాద్-సంబల్‌పూర్ (నాగావళి)	ఆది,బుధ	06.17
22870	చెన్నై-విశాఖ	మంగళ	06.32
12829	చెన్నై-భువనేశ్వరం	శని	06.32
12666	కన్యాకుమారి-హౌరా	ఆది	07.53
15929	చెన్నై-దిబ్రుగర్	శుక్ర,మంగళ	07.53
12664	తిరుచనాపల్లి-హౌరా	బుధ,శని	07.53
15629	చెన్నై-గౌహతి	మంగళ	07.53
12897	పాండిచ్చేరి-భువనేశ్వర్	గురు	07.53
18502	గాంధీధామ్-విశాఖ	మంగళ	10.25
12774	సికింద్రాబాద్-షాలీమార్	మంగళ	13.38
22850	సికింద్రాబాద్-షాలీమార్	శుక్ర	13.38
12804	నిజాముద్దీన్-విశాఖ	సోమ, గురు	13.38
22643	ఎర్నాకుళం-పాట్నా	మంగళ, బుధ	15.29
12515	త్రివేండ్రం-గౌహతి	సోమ	15.29
12509	బెంగుళూరు-గౌహతి	గురు,శుక్ర,శని	15.29
18638	యశ్వంత్‌పూర్-హటియా	మంగళ	16.44
22884	యశ్వంత్‌పూర్-పూరీ(గరీభ్‌ధర్)	ఆది	17.42
18504	షిరిడీ-విశాఖ	శని	17.47
17205	మన్మాడ్-కాకినాడ(షిరిడీ)	సోమ, శుక్ర	17.47
12659	నాగర్‌కోయిల్-షాలీమార్ (గురుదేవ్)	సోమ	18.45
15905	కన్యాకుమారి-దిబ్రూగర్	ఆది	18.40
22818	మైసూర్-హౌరా	సోమ	19.12
15901	బెంగళూరు-దిబ్రూగర్	మంగళ	19.12
15227	యశ్వంత్‌పూర్-ముజఫర్‌పూర్	గురు	19.12
22641	త్రివేంద్రమ్-షాలీమార్	ఆది, శుక్ర	19.12
12507	యర్నాకులం-గౌహతి	బుధ	19.12
17203	భావనగర్-కాకినాడ	ఆది	19.42
22880	తిరుపతి-భువనేశ్వర్	ఆది	21.36
18568	కొల్లామ్-విశాఖ	శని	21.36
22872	తిరుపతి-భువనేశ్వర్	సోమ	21.38
18402	ఓఖా-పూరీ(ద్వారక)	గురు	21.33

కోదండరాముడికి ప్రత్యేక పూజలు

కోరుకొండ, డిసెంబరు 31 : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని అన్ని దేవాలయాలు ముస్తాబయ్యాయి. కోరుకొండ శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వరస్వామివారిని, ఆర్యవైశ్య కోదండరామాలయం వద్ద వెంకటేశ్వరస్వామివారిని పూలతో అలంకరించారు.

రాజమహేంద్రవరం రూరల్

మోరంపూడి సెంటర్, శాటిలైట్‌సిటీ, బొమ్మూరు, కొండగుంటూరు, రాజవోలు, వేమగిరి, ధవళేశ్వరం, కడియం

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

గుర్తుతెలియని మృత దేహం లభ్యం



దేవిచౌక్ రాజమహేంద్రవరం డిసెంబరు 31: రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైనట్లు ప్రభుత్వ రైల్వేపోలీసులు తెలిపారు. వయసు సుమారు 40-45 మధ్య ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్‌పీ ఎస్సై మావుళ్ళు తెలిపారు. సమాచారం తెలిసిన వారు 7989181318 నెంబరుకు అందజేయాలన్నారు.

ఊహల పల్లకిలో ఊరేగిన ఆధునిక కవులు

గోదావరిసిటీ, డిసెంబరు 31: రాజమహేంద్రవరం స్థానిక సరస్వతీ హాల్‌లో ఆదివారం సాయంత్రం ప్రసంగతరంగిణి ఆధ్వర్యంలో సాహిత్య ప్రసంగం జరిగింది. ఈ సభకు వాస్తుజ్యోతిషప్రవీణ డాక్టర్ ప్రభలను బ్రహ్మణ్యశర్మ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన మధురకవి, సాహితీకళాభిజ్ఞ రసరాజు ఊహలపల్లకిలో ఊరేగిన ఆధునిక కవులు అనే విషయంపై అలనాటి నాటి మేటి కవుల ఊహ చమత్కారాలు, కవితలను వివరించి శ్రోతలను అలరించారు. నవయుగ కవిచక్రవర్తి, కవికోకిల, గుర్రం జాషువా అని కీర్తించి ఆయన కవితలను వినిపించారు. విశ్వనాథ సత్యనారాయణ తిరుపతి వెంకట కవుల కవితలను వినిపించి అనర్గళం ప్రసంగించారు. నిర్వాహకులు ప్రధానవక్త రసరాజును సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు కాల్దాదభట్ల సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన



అవగాహన సదస్సులో రైతులతో మాట్లాడుతున్న

రాజమహేంద్రవరంసిటీ, డిసెంబరు 31: సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా మంచి పోషక విలువలతో కూడిన ఆహారఉత్పత్తులు పండించేందుకు అవకాశం ఉంటుందని మున్సిపల్ ఇంజనీర్ సత్యకుమారి అన్నారు. స్థానిక సెంట్రల్‌జైల్ సమీపంలోని గార్డెన్‌లో ఆదివారం ఇంజనీరింగ్ విభాగం, ప్రజారోగ్య విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సత్యకుమారి మాట్లాడుతూ గృహ, వ్యాపార సంస్థల నుంచి సేకరిస్తున్న తడి చెత్త ద్వారా యాంత్రిక విధానంలో సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామని, దీనిని వ్యవసాయానికి, నర్సరీలకు ఉపయోగిస్తే మంచి ఉత్పత్తి వస్తుందన్నారు. ఈసందర్భంగా కడియం, రాజమహేంద్రవరం రూరల్ మండలాలకు చెందిన రైతులకు 2 టన్నుల సేంద్రియ ఎరువులను విక్రయించారు. కార్యక్రమంలో డీఈ ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: స్థానిక 37వ డివిజన్‌లో వీరభద్రపురం పాఠశాల, కంటిపూడి రామారావు హైస్కూల్ విద్యార్థులు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ పెనుగొండ విజయభారతి మాట్లాడుతూ డివిజన్‌లో తడి, పొడి చెత్త వేర్వేరుగా నిల్వ చేసి ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికుడికి అందించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను రోడ్లపై వేయకుండా చూసుకోవాలని, డివిజన్ శుభ్రంగా ఉంటే, ఈడివిజన్‌ను ఆదర్శంగా తీసుకుని మిగిలిన డివిజన్లు పరిశుభ్రతను పాటిస్తాయని, తద్వారా స్వచ్ఛమైన రాజమహేంద్రవరాన్ని సాధించవచ్చని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంక్‌ను కూడా కైవసం చేసుకోవచ్చన్నారు ర్యాలీలో హెచ్ఎం భాస్కరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ, వెంకటరత్నం, 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హ్యాండ్ టు హ్యాండ్ సేవలు అభినందనీయం



విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం సిటీ, డిసెంబరు 31: హ్యాండ్ టు హ్యాండ్ సంస్థ సభ్యులు సామాజిక సేవా దృక్పథంతో చేస్తున్న సేవలు అభినందనీయమని టీడీపీ యువ నాయకుడు ఆదిరెడ్డి వాసు, తెలుగు యువత నగర అధ్యక్షుడు నక్కా దేవీ వరప్రసాద్ అన్నారు. కేవలం ఐదుగురు సభ్యులతో ఏర్పాటుచేసిన హ్యాండ్ టు హ్యాండ్ సంస్థ ఆదివారం స్థానిక జియోన్ అంధుల పాఠశాల బాల బాలికలకు అల్పాహారం, బిస్కెట్లు, పాలు అందజేశారు. దీనికి ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుణ్యక్షేత్రానికి చెందిన వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి గణేష్ పుట్టినరోజు పురస్కరించుకుని సంస్థ సభ్యులు విద్యార్థులకు అల్పాహారం అందించారు. కేవలం 30రోజుల్లో మూడు సార్లు సేవా కార్యక్రమాలు నిర్వహించిన హ్యాండ్ టు హ్యాండ్ సభ్యులను వాసు అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు వి.సాయి, చంద్రమౌళి, చక్రధర్, సాయిరామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ వెంకటేశ్వరరావు సేవలు ఆదర్శప్రాయం

ఎస్పీ రాజకుమారి

కోరుకొండ, డిసెంబరు 31 : కోరుకొండ ఎస్సై వెంకటేశ్వరరావు సేవలు ఆదర్శప్రాయమని అర్బన్‌జిల్లా ఎస్పీ రాజకుమారి ప్రశంసించారు. కోరుకొండ ఏఎస్సైగా పని చేస్తూ ఎస్సైగా ప్రమోషన్ పొంది ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన ఎస్సై ఆర్ వెంకటేశ్వరరావును ఎస్పీ రాజకుమారి, అడిషన్ ఎస్పీ రజనీకాంత్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రవికుమార్, ఎస్సై మురళీమోహన్ ఘనంగా సత్కరించారు. పలువురుపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణారావు

ధవళేశ్వరం, డిసెంబరు 31:ధవళేశ్వరం యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో ఆదివారం సర్కిల్ ఎస్ఈ వి.కృష్ణారావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులందరూ కలిసిమెలిసి పనిచేసి జలవనరుల శాఖకు మంచిపేరు తేవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు, కార్యదర్శి బి.లక్ష్మణుడు, సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాజబాబు, సహాధ్యక్షుడు ఎస్.సత్తిరాజు, ఉపాధ్యక్షులు పీఎస్.శేషుకుమార్, ఎం.ధర్మేంద్ర, ఎన్‌వి.రావు, కేవీఎస్ గౌరీశంకర్, ప్రదీప్‌కుమార్, వాసుదేవి పాల్గొన్నారు.

జన్మభూమి-మా ఊరు విజయవంతం చేయాలి



పంచాయతీ అధికారులతో జన్మభూమి కార్యక్రమంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాజమహేంద్రవరం రూరల్, డిసెంబరు 31: జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ మండలానికి సంబంధించి ఇన్‌చార్జి ఎంపీడీవో సుబ్బారావు, గ్రామ కార్యదర్శులతో ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం మెరుగుదల, వీధి లైట్లు పూర్తి స్థాయిలో వెలిగేలా, మంచినీటి సమస్య లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులకు సంబంధించి సిమెంట్ సమస్యను గోరంట్లకు పంచాయతీ కార్యదర్శులు తెలపగా, సిమెంటు విషయమై చర్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు శ్యామ్‌సుందర్, శ్రీరామ్, స్టీఫెన్, ఆదిత్య, రాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా పూలు, పండ్లు అమ్మకాలు

కోరుకొండ, డిసెంబరు 31 :నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పూలు, పండ్లు దుకాణాల వద్ద ప్రజలు క్యూ కట్టారు. పండ్లు, పూల దండలు రేట్లు అధికంగా ఉన్నప్పటికీ ప్రజలు వాటిని పెద్దఎత్తున కొనుగోలు చేశారు. ముఖ్యంగా కమలాలు, యాపిల్స్, పూల బుకేలు ఎక్కువగా అమ్ముడుపోయాయి. గౌరవ మర్యాదలను వ్యక్త పరిచేందుకు నూతనఆంగ్లసంవత్సరం ఒకవేదికగా ఉపయోగపడుతుంది.

గుడా చైర్మన్‌కు ఘన స్వాగతం

రాజమహేంద్రవరం సిటీ: అమెరికా పర్యటన ముగించుకుని ఆదివారం మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న గుడా చైర్మన్ గన్ని కృష్ణకు తెలుగు తమ్ముళ్లు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాశీ నవీన్‌కుమార్, నాయకులు చిట్టూరి ప్రవీణ్‌చౌదరి, నిమ్మలపూడి గోవింద్, ఉప్పులూరి జానకీరామయ్య, జాలా మదన్, కంటిపూడి శ్రీనివాస్, ఏ.సైదుబాబు, కోడూరి సంజీవ్, పరిటాల కిషోర్, కరుటూరి అబేషేక్, అనిల్ చౌదరి, కవులూరి వెంకట్రావు, కంచిపాటి గోవింద్, మళ్ళ వెంకట్రాజు, మహబూబ్ జానీ, దొనెపూడి సుమన్, వంకా శ్రీనివాస చౌదరి, వారాది హనుమంతరావు, పుట్టా దొరబాబు, శనివాడ అర్జున్, కడియం నాయకులు కొత్తూరి బాల నాగేశ్వరరావు, గుడా ప్లానింగ్ ఆఫీసర్ సంజయ్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సత్యమూర్తి, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రసదరావులు గన్ని కృష్ణకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాశీనవీన్ ఆయనకు మొక్కను బహూకరించారు. అనంతరం గన్ని కృష్ణ అక్కడ నుంచి నేరుగా కాకినాడ వెళ్లారు.

రాజోలు

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

అంబాజీపేట, డిసెంబర్31: మాచవరంలో రహస్యంగా పేకాటాడుతున్న 6 వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ పి.వీరబాబు తెలిపారు. మాచవరంలోని ఓ కొబ్బరితోటలో పేకాటాడుతున్నారని సమాచారం రావడంతో ఎస్.ఐ వీరబాబు ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై దాడి చేసి 6 వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి రూ.1,320 నగదు స్వాదీనం చేసుకొన్నట్లు ఎస్.ఐ తెలిపారు. సోమవారం వీరిని కోర్డులో హాజరుపరుస్తామని వివరించారు.

అంతర్వేది ఆలయాన్ని దర్శించుకున్న

ఆర్ఎస్ఎస్ క్షేత్ర ప్రచారక్ శ్యాంకుమార్



శ్యాంకుమార్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకస్వాములు, అధికారులు

అంతర్వేది, డిసెంబరు 31: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కర్ణాటక, ఉభయరాష్ట్రాల ఆర్ఎస్ఎస్ క్షేత్రప్రచారక్ ఆలే శ్యామ్‌కుమార్ విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకస్వాములు, అధికారులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి దర్శనం నిర్వహించి వేద పండితులతో మహాదాశీర్వచనం నిర్వహించారు. అదేవిధంగా ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాలే శ్రీనివాసనగేష్, ధర్మకర్తల మండలి సభ్యులు జి.నాయుడు, కె.మునేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నసమారాధనలు



అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

అంతర్వేది, డిసెంబరు 31: అంతర్వేది తీరప్రాంతంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా ఆలయాల వద్ద అన్నసమారాధనలు నిర్వహించారు. అంతర్వేది దారికొండపలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బెల్లంకొండ శ్రీను దంపతులు అన్నసమారాధన నిర్వహించారు.

'జన్మభూమి - మా ఊరు'ను జయప్రదం చేయాలి

రాజోలు, డిసెంబరు 31: జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎల్‌వీ ప్రసాద్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమాజ, కుటుంబ వికాసం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలపై జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో చర్చించాలన్నారు. కొత్తగా మంజూరైన పెన్షన్లు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, లబ్ధిదారులకు చంద్రన్న బీమా అందజేస్తామని తెలిపారు. గ్రామాలలో లక్ష్యాలు సాధించిన వారిని ఘనంగా సన్మానిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందించడానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జనవరి 2నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమానికి రెండు టీమ్‌ల సభ్యులు ఆయా గ్రామపంచాయతీల వద్ద నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమానికి హాజరుకానున్నారని తెలిపారు. జన్మభూమి కార్యక్రమానికి గ్రామ, మండల అధికారులందరూ హాజరుకావాలని కోరారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ అడబాల జగన్నాధరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు అయినవిల్లి విజయలక్ష్మి, కుంపట్ల మంజులతాదేవి, రాయుడు భాగ్యలక్ష్మి, అనచూరి పురుషోత్తం, పొలమూరి శ్యాంబాబు, ఎంపీటీసీలు ముస్కూడి రాజ్యలక్ష్మి, రేవు జ్యోతి, ఈవోపీఆర్‌డీ సోమయాజులు, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సత్యనారాయణ, టీడీపీ మండలాధ్యక్షుడు కోళ్లవెంకన్న, నీటి సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



రాజోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రసాద్

జన్మభూమి గ్రామసభల షెడ్యూల్

జనవరి 2వ తేదీన తాటిపాక, కడలి, 3న పాలగుమ్మి, వేగివారిపాలెం, బి.సావరం, చెన్నడం, 5న పొన్నమండ, రాజోలు, కాత్రేనిపాడు, పొదలాడ, 6న మెరకపాలెం, చింతలపల్లి, ములికిపల్లి, కూనవరం, 8న సోంపల్లి, శివకోడు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు సందేశం, 5కే రన్ నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

నూతన సంవత్సర సందడి



కొనుగోలుదారులతో మలికిపురం సెంటర్ బిజీబిజీ

మలికిపురం, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పలువురు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు ఇంటి వద్ద నూతన సంవత్సరం సందర్భంగా ఆయన అభిమానులు నియోజకవర్గస్థాయిలో ఏర్పాట్లు చేశారు. మలికిపురం సెంటర్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతోంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు ఆదివారమే కొనుగోలు మొదలుపెట్టారు. పూల వ్యాపారులు, పండ్ల దుకాణాలు ఆదివారం ఉదయం నుంచే బోకేలు కట్టడంలో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో పలుచోట్ల రంగుల దుకాణాలు వెలిశాయి. ఆదివారం సెలవు దినం కావడంతో రోజంతా మలికిపురం సెంటర్ కొనుగోలుదారులతో హడావుడి సంతరించుకుంది.

విద్యార్థుల ముందస్తు వేడుకలు

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విశ్వేశ్వరాయపురం వివేకానంద పాఠశాలలో విద్యార్థులు ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు, చేనేత విషయాలను ప్రభావించే వివిధ వేషధారణలలో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో పీవీ ప్రసాద్, ఎన్.సంగీతరావు, ఎన్.రమేష్‌బాబు పాల్గొన్నారు.

సుఖసంతోషాలతో జీవించాలి: ఎమ్మెల్యే గొల్లపల్లి

నూతన సంవత్సరంలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మలికిపురంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది నియోజకవర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేశామని, రాబోయే ఈ ఏడాది మరింత ప్రగతిపథంలో ముందుకు వెళతామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను పరిష్కరించామని, శంకరగుప్తం మేజర్ డ్రైన్‌పై నాలుగు వంతెనలను మంజూరుచేశామని, తీరప్రాంత ప్రజలకు రూ.30 కోట్లతో ఎత్తిపోతల పథకం పూర్తిచేశామని అన్నారు. నియోజకవర్గంలో 592 రోడ్లపనులు జరుగుతున్నాయని, కాల్వలు కట్టిన వెంటనే మరిన్ని పనులు చేపడతామన్నారు. ఈ ఏడాది రాజోలు నియోజకవర్గప్రజలు అన్నిరంగాల్లోను ముందుకువెళ్లాలని ఆయన కోరారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



తుని
నియోజకవర్గం
ఆంధ్రజ్యోతి 4
తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

ముస్తాబైన కల్యాణ వేంకటేశ్వరుని ఆలయం



తొండంగి రూరల్, డిసెంబరు 31: ఏవీ నగరంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వరుని ఆలయం జనవరి 1కి ముస్తాబయ్యింది. జిల్లా నలుమూలల నుంచి స్వామి దర్శనానికి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉండడంతో ఆలయాన్ని శోభాయమానంగా వివిధ పుష్పమాలికలతో తీర్చిదిద్దారు. మంత్రి యనమల రామకృష్ణుడు సోమవారం ఉదయం కల్యాణ వేంకటేశ్వరుని దర్శించి తుని వెళ్లనున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

రేపటి నుంచి ‘ జన్మభూమి’

తుని, డిసెంబరు 31: ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో చేపట్టిన జన్మ భూమి- మాఊరు 5వ విడత కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు తెలిపారు. 2 ఉదయం 1వ వార్డు డ్రైవర్స్ కాలనీ 2,3,4 వార్డు లకు కొండవారిపేట కమ్యూనిటీ హాలులో జరుగుతుందన్నారు. 3న ఉదయం 5,6,10 వార్డులకు సీతారామపురం, రామాల యం వద్ద మధ్యాహ్నం 7,8,9 వార్డులకు అమ్మా జీపేట ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో నిర్వహిస్తా రన్నారు. 4వతేది ఉదయం 11,12,13 వార్డులకు గాంధీ సత్రం మధ్యాహ్నం 16,26,27 వార్డులకు బత్తాయితోట వీధిలో . 5వ తేదిన ఉదయం 14,15 వార్డులకు గుర్రాలశాల తోట ఉర్దూస్కూల్ వద్ద మధ్యాహ్నం 17,18,24 వార్డులకు గైరమ్మగుడివద్ద, 6న 19,20,22 వార్డులకు పాతబజారువీధి వేంకటేశ్వరస్వామి గుడివద్ద మధ్యాహ్నం 21,23 వార్డులకు నూకాలమ్మ గుడి వద్ద. 8వ తేదిన ఉదయం 28,29,30 వార్డులకు సాయినగర్ రిజర్వాయర్ వద్ద మధ్యాహ్నం 25వ వార్డుకు వీరవరపుపేట రామాలయం వద్ద జన్మభూమి సభలు నిర్వహిస్తారన్నారు. ఆయ వార్డుల ప్రజలు సంబంధిత తేదిల్లో జన్మభూమి కార్యక్రమానికి విచ్చేసి అర్జీలు పెట్టుకోవచ్చన్నారు.

నేటినుంచి ఫింఛన్లు పంపిణీ

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సోమవారం నుంచి పంపిణీ చేస్తారని మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకట్రావు తెలిపారు.

• కూరగాయల ధరలు

ఉల్లి	30-40
అల్లం	45
బంగాళాదుంప	15
వంకాయలు	24
బెండకాయ	40
బీరకాయ	40
దొండకాయ	30
కాకరకాయ	40
చిక్కుళ్లు	40
బొబ్బర్లు	40
గోరుచిక్కుళ్లు	60
దోస	20
క్యారెట్	60
బీట్‌రూట్	60
కంద	30
చేమ	40
క్యాబేజి	40
టమాటా	30
అనబ (ఒకటి)	20
అరటి (ఒకటి)	5
మిర్చి	32
క్యాప్సికమ్	80

• సినిమా గైడ్

తుని:

శ్రీరామ	---
వీర్రాజు	2కంట్రీస్
శ్రీనివాస	ఎంసీఏ

పాయకరావుపేట:

గౌతమ్	2కంట్రీస్
చిత్రమందిర్	
సాయిమహల్	హలో
సూర్యమహల్	ఒక్కక్షణం
శ్రీ శ్రీలక్ష్మి	ఎంసీఏ

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు

తుని, డిసెంబరు 31: నూతన సంవత్సరం వేడుకలకు ఆర్థికమంత్రియనమల రామకృష్ణుడు హాజరవుతున్న సందర్భంగా ఆయనిని కలుసుకునేందుకు వచ్చే అభిమా నులకు కార్యకర్తలకు, అధిక సంఖ్యలో వచ్చే తరుణంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ సీఐ వి. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఏరియాసుపత్రి పరిసరాలు, యనమల యనమల వీధిని పరిశీ లించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట ణంలో రోడ్డు విస్తరణలో భాగంగా కొన్ని రోడ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. దీంతో ప్రధాన రహదారి ఆయన ఎస్‌ఏ రోడ్డులో ట్రాఫిక్ రద్దీ పెరిగిందన్నారు. అయితే నూతన సంవత్సర వేడుకలకు మంత్రి యనమల రావడంతో నియోజకవర్గం అభిమానులు, జిల్లా నుంచి విచ్చేసే ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఆయన్ని కలిసేందుకు వస్తారన్నారు. దీంతో



ఎస్‌ఏ రోడ్డు పరిసరాలను పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్

ఈరోడ్డులో మరింత ట్రాఫిక్ పెరుగుతోం దన్నారు. అందుకోసం సిబ్బంది జాగ్రత్తలు తీసు కుని ట్రాఫిక్ నియంత్రించేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించడంతో వాటిని రాజాగ్రౌండ్స్‌లోపార్కింగ్‌చేయించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట పట్టణ ఎస్ఐ బి. జగన్మోహన్‌రావు, సిబ్బంది ఉన్నారు.

2నుంచి 9వరకు జన్మభూమి

కోటనందూరు, డిసెంబరు 31: మండలంలో జన్మభూమి కార్యక్రమం 2నుంచి 9 వరకు నిర్వహిస్తున్నామని మండలాభివృద్ధి అధికారి మధుసూదన్ తెలిపారు. 2న సూరపు రాజుపేట, ఇండుగపల్లి, భీమవరపుకోట, బిళ్లనం దూరు, 3వ కోటనందూరు, అల్లిపూడి, టీజే న గరం, బొద్దవరం, 4న జగన్నాథపురం, కేవో అగ్ర హారం, 5న కేఏ మల్లవరం, పి.కొట్టాం, 8న కె. కొట్టాం, ఎల్‌డీ పేట, 9న కేఈ చిన్నయ్య పాలెం, కాకరాపల్లి నిర్వహిస్తున్నామన్నారు. సభలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజావాణి రద్దు

కాకినాడ, (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదివారం తెలిపారు. జనవరి 2 నుంచి 11వరకు జరగనున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమైనందున ఈ నిర్ణయం తీసుకున్నా మని ఆయన వెల్లడించారు.

ఏవీ నగరంలో గ్రంథాలయాన్ని పరిశీలించిన మంత్రి యనమల

తొండంగి రూరల్, డిసెంబరు 31: ఏవీ నగరం గ్రామంలో యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి యనమల రామకృష్ణుడు ఆదివారం సాయంత్రం పరిశీలించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పుస్తకాలను పరిశీలించారు. పాఠకులతో మాట్లాడారు. గ్రంధాలయానికి వస్తున్న పేపర్లు, మేగ్‌జైన్లు పోటీ పరీక్షల మెగ్‌జైన్ల గురించి లైబ్రేరియన్‌ను ప్రశ్నించారు. గ్రంథాలయానికి హాజరైన యువకులతో ఆయన మాట్లాడారు. గ్రంథాలయం ఏర్పాటు వలన తమకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని వారు మంత్రికి తెలిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రంథాలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. అందరికీ అవసరమైన పుస్తకాలు సమకూర్చి మండల యువతకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటికే అనేక పుస్తకాలు, పోటీ పరీక్షల మేగ్‌జైన్లు అందుబాటులో ఉంచామన్నారు. తమకు అవసరమైన పుస్తకాల వివరాలు తెలిపితే వాటిని కూడా సమకూర్చే ప్రయత్నం చేస్తామన్నారు.



ఏవీ నగరంలో గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

అందుబాటులో ఉన్న విజ్ఞానన సర్వస్వాన్ని వినియోగించుకుని పోటీ పరీక్షల్లో రాణించాలని మంత్రిసూచించారు. ఆయన వెంట యనమల కృష్ణుడు, యనమల నాగేశ్వరరావు, బాబురావు, అప్పారావు తదితరులున్నారు.

‘జన్మభూమిని విజయవంతం చేయండి’



కోటనందూరు, డిసెంబరు 31: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్మభూమి కార్యక్రమంను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు గాడి రాజబాబు అన్నారు. ఆదివారం కోటనందూరులో కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమంను దృష్టిలో ఉంచుకొని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు అనేక సంక్షేమ కార్యకర్తలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం జన్మభూమిలో పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు వంటివి అందిస్తున్న దృష్ట్యా జాగ్రత్తగా అందరికి అందేలాగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లగుడు శివకుమారి, పెంటకోట భాస్కర సత్యనారాయణ, పెనుముచ్చు నాగేశ్వరరావు, అంకంరెడ్డి రమేష్, తెలుగు యువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు, పైల సూరిబాబు, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు పోతల సూరిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, షేక్ జానీ, వేగి గోపి, గెడ్డం కొండయ్యనాయుడు, సామినీడు కృష్ణార్జున, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతకాయల రవికుమార్, పల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘సమకాలీన పరిస్థితులను అధ్యయనం చేయాలి’

కాకినాడ అర్బన్, డిసెంబరు 31: ఉపాధ్యాయులు సమకాలీన పరిస్థితులను అధ్య యనం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్య క్షుడు కేఎస్‌ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థాని క యూటీఎఫ్ హోంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్టడీ సర్కిల్ నిర్వాహకుల, టీచర్ల వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌నకు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ప్రి న్సిపాల్‌గా వ్యవహరించారు. సమావేశంలో జి ల్లా ఆఫీసు బేరర్స్ జోగా అప్పారావు, ఎం.విజ యగౌరి, టీవీసీసీఆర్‌ఆర్ చక్రవర్తి, పెంకే వెంక టేశ్వరరావు, ఎంఆర్‌ఎల్ మోహ¯X , ఎ.షరీఫ్, టీ జీ వాషింగ్ట¯X , ఎస్‌ఎస్‌వీ చలపతి, జీవి రమణ, కేవీవీ నాగేశ్వరరావు, ఎంవీ సాయిరామ్, ఎస్.వీ రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తుని, డిసెంబరు 31: స్థానిక వివేక జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ గరగ సుబ్బారావు నేతృత్వంలో ఏర్పాటు



ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కృష్ణార్జున్‌ని సన్మానిస్తున్న దృశ్యం

చేసిన ఈ వేడుకల్లో స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేవవరపు కృష్ణార్జునరావుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులంత శక్తివంతులుగా ఉన్నపుపడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో విలేఖర్లు కాతా సత్యనారాయణ, పసగడుగుల రాంబాబు, ప్రభాకర్, కెళ్ళ శివాజీ, నానాజీ, కొండబాబు, సూర్య, పసుపులేటి శ్రీధర్, కంకిపాటి నానాజీ, సురేష్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు, డిసెంబరు 31: మండలంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో యువతీ యువకులు కేరింతల మధ్య వేడుకలలో పాల్గొన్నారు. మండలంలోని కేప మల్లవరం గ్రామంలో టీడీపీ



కేఏ మల్లవరంలో వేడుకల్లో పాల్గొన్న గాడి రాజబాబు

మండల అధ్యక్షుడు గాడి రాజబాబు, సర్పంచ్ గాడి శైలజ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. మండలంలోని కోటనందూరు, జగన్నాథపురం, భీమవ రపుకోట, ఎల్‌డీ పేట, కాకరాపల్లి, ఎస్‌ఆర్.పేట, బిళ్ళనందూరు, బొద్దవరం, తాటిపాక, కేఈ చిన్నయ్యపాలెం, పాతకొట్టాం, కె. కొట్టాం, అల్లిపూడి తదితర గ్రామాల్లో ఈవేడుకలు నిర్వహించారు.

ఘనంగా రుక్మిణీ శ్రీకృష్ణ కల్యాణం

తుని,డిసెంబరు 31: స్థానిక శ్రీతాండవ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణాలయంలో ఆదివారం రుక్మిణి శ్రీకృష్ణకల్యాణం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసోత్సవం పురస్కరించుకుని 108 కలశములతో ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. స్వామివారికి రోహిణి నక్షత్రం సందర్భంగా అభిషేకాలు చేశారు. ఉదయం 10.30 గంటలకు రుక్మిణి శ్రీకృష్ణ కల్యాణం ప్రారంభించారు.



తమలపాకుల తోటలకు శీతలగాలుల దెబ్బ

- ఎండుతున్న తోటలు
- తొలగించుకుంటున్న రైతులు



ఎండుతున్న తోటలను తొలగించడానికి సిద్ధం చేసిన రైతులు

తొండంగి అర్బన్,డిసెంబరు31: తుని తమలపాకు తోటలకు శీతల గాలుల తీవ్రత అధికంగా ఉంది. వారం రోజుల నుంచి రాత్రి పూట అతిశీతల గాలులు వీస్తుండడంతో తోటలకు ముప్పు వాటిల్లుతోంది వాటిని .ఎదుర్కొనేందుకు రైతులు తోటల చుట్టూ కడుతున్న బరకాలు, ఇతర రక్షణ కవచాలేవీ చలిగాలుల నుంచి తమలపాకు తోటలను కాపాడ లేకపోతున్నాయి. సాధారణ రోజుల్లో తమలపాకు తోటలకు నీటి అవసరమెంతుంటుందో అదేకాస్త చలి ఎక్కువైతే ప్రతికూలంగా పరిణమిస్తుంది. నెలరోజుల క్రితమే శీతాకాలం ప్రవేశించినా ఇప్పటివరకు వీచిన చలిగాలులకు తోటలు బాగానే తట్టుకుని నిలబడ గలిగాయి. అయితే వారం రోజుల నుంచి వాతావరణంలో పూర్తిగా మార్పులు సంభవించి చలిగాలుల తీవ్రత మరీ ఎక్కువయ్యింది. దీంతో క్రమేపీ తోటలు ఎండిపోవడం, ఆకులు కుళ్లిపోవడంతోపాటు తెగుళ్ల తీవ్రత రెట్టింపయ్యింది. వారం రోజులుగా తీవ్ర నష్టం సంభవిస్తున్నదని రైతులు వాపోతున్నారు. దీంతో తీగలు అతి శీతల గాలులకు ఎండిపోతున్నాయి. చాలామంది రైతులు అలవాటుగా ఉన్న ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు ముందుగానే పాలిథిన్ సంచులను బరకాలుగా తయారు చేసి తోటల చుట్టూ కట్టారు. అలాగే తోటల చుట్టూ అవిశ వాసాలను కూడా నిలబెట్టి పెట్టుబడి అధికమైనా తోటల రక్షణకు నానాపాట్లు పడుతున్నారు. అయినప్పటికీ తోటలు ఎండిపోతుండడంతో రైతులు ఎండిన తోటలను పూర్తిగా తొలగిస్తున్నారు. కొత్తతోటలను నాటేందుకు రైతులు సన్నాహాలు చేసుకుంటున్నారు. మరో వారం రోజులు ఈపరిస్థితిని ఎదుర్కోక తప్పదని వాపోతున్నారు.

‘కష్టపడి పని చేసేవారికి పార్టీలో తగిన గుర్తింపు’



పార్టీ కండువాగప్పి ఆహ్వానిస్తున్న పోల్నాటి శేషగిరిరావు

తునిరూరల్, డిసెంబరు31: కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం ఉంటుందని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు పోల్నాటి శేషగిరిరావు అన్నారు. మండలంలో కొలిమేరు గ్రామానికి చెందిన 50మంది వైసీపీ కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి పోల్నాటి శేషగిరిరావు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పోల్నాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మరింత పటిష్ఠపరిచేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులై ప్రజల ఆధరాభిమానాలు పొందేలా కార్యకర్తలు పనిచేయాలన్నారు. పార్టీలో చేరినవారిలో కలిగట్ల లాలాకృష్ణ, కడియం బ్రహ్మాజీ, కడియం ఆచారి, కడియం వెంకటరమణ ఉన్నారు. కార్యక్రమంలో రేఖవానిపాలెం మాజీ సర్పంచ్ నడిగట్ల సూరిబాబు, నియోజకవర్గ సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు చింతంనీడి నాగసోమరాజు, గాది వరహాలబాబు, పెంటాపాటి రఘు, పెంటాసాటి బాబులు, వెలగా శ్రీనివాస్, ఉండా రాము గందం బాబ్జి, జక్కాన రామునాయుడు తదితరులున్నారు.

‘ఉత్తమ సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపే’



చినమంగారావును సత్కరిస్తున్న ఈరంకి జగన్నాథరావు

అన్నవరం, డిసెంబరు 31: ఉత్తమ సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నవరం దేవస్థానం సహాయ కమిషనర్ ఈరంకిజగన్నాథరావు పేర్కొన్నారు. ఆదివారం వ్రతపురోహిత సూపర్‌వైజర్‌గా సేవలందించిన పేర్యాల చినమంగారావు పదవీ విరమణ వేడుక సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా వ్రత పురోహిత సంఘ అధ్యక్షులు చామర్తి కన్నబాబు మాట్లాడుతూ సుమారు 3దశాబ్దాలుపైగా ఎటువంటి మచ్చలేకుండా పనిచేసిన వ్రత పురోహితునిగా పేర్వేల చినమంగారావు ఖ్యాతి నార్జించారన్నారు. కార్యక్రమంలో ఏఈవో వైఎస్సార్ మూర్తి, వ్రతపురోహిత ముఖ్యులు నాగాభట్ల కామేశ్వరశర్మ, వ్రత విభాగ ఏఈవో సీహెచ్ రామ్మోహనరావు పాల్గొన్నారు

లోవరాజు ఇంట ఆత్మీయ విందు వేడుక



కార్యక్రమంలో పాల్గొన్న యనమల కృష్ణుడు తదితరులు

తునిరూరల్, డిసెంబరు31: టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు ఇంట నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వి.కొత్తూరు గ్రామంలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు వేడుక నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి యనమల కృష్ణుడుతో పాటుగా పోల్నాటి శేషగిరిరావు మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తులస్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా హాజరైన వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో గడచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలతో పాటు ఆయువు ఆరోగ్యాలనిస్తూ ఆనందాన్ని పంచాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి యనమల శివరామకృష్ణన్, వి.కొత్తూరు సర్పంచ్ తమరాన వరలక్ష్మి రామకృష్ణ, కోడా వెంకటరమణ, కిల్లి శ్రీనివాసు, చిటికెల శ్రీనివాసారావు, మెరపల నారాయణరావు, తమరాన సత్యనారాయణ తదితరులున్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక



ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ

అన్నవరం, డిసెంబరు 31: భారత విద్యార్థి ఫెడరేషన్ శంఖవరం మండల కమిటీ ఎన్నిక ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. గంగాసూరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షునిగా హేమంతX కార్యదర్శిగా బి. శ్రీనివాస్, ఎంపికయ్యారు. మొత్తం 10మందితో కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికయినవారు మండలంలో విద్యార్థుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుని డివిజన్ కార్యదర్శి జి.రాము, కె. మణికంఠరాజు తదితరులు పాల్గొన్నారు.

‘వీహెచ్‌పీ కార్యకర్తలు జాతీయ భావం అలవర్చుకోవాలి’



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కన్నా భాస్కర్

అన్నవరం, డిసెంబరు 31: విశ్వహిందూ పరిషతX కార్యకర్తలు జాతీయ భావం అలవర్చుకోవాలని క్షేత్రసామాజిక సమరసత ప్రముఖ్ కన్నాభాస్కర్ అన్నారు. ఆదివారం వీహెచ్‌పీ కార్యకర్తల ముగింపు సమావేశం జరిగింది. హిందూత్వం అంటే జీవన విధానం, కులరహితమేనన్నారు. సిద్ధాంత, హిందూగృహం, ఆచార సంహిత తదితర అంశాలు జీవనంలో అమలు చేయడం ద్వారా హిందూభావన మన పిల్లలకు అందించగలమన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం విభాగ కార్యదర్శి అప్పాజీ, చిక్కం సత్యనారాయణ, దేవస్థానం ట్రస్టీ సింగిలిదేవి సత్తిరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వణికిస్తున్న చలిపులి



జగన్నాథపురంలో చలి మంటలు వేస్తున్న ప్రజలు

కోటనందూరు, డిసెంబరు 31: రోజు రోజుకు పెరుగుతున్న చలితో ప్రజలు వణుకుపోతున్నారు. గత వారం రోజుల నుంచి చలి ప్రభావం తీవ్రంగా ఉంటుంది. దీంతో ప్రజలు, చిన్నారులు, రోగులు అల్లాడిపో తున్నారు. ఉదయం 10 గంటల వరకు మంచు ప్రభావం తీవ్రంగా ఉంటుంది. రోడ్లు కనబడక ప్రయాణికులు వాహనాలు లైట్లువేసుకొని ప్రయాణం చేస్తున్నారు. మధ్యాహ్నం 3గంటలకు చలి ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. దీంతో వారం రోజులనుంచి చలికి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వృద్దులు, రోగుల పరిస్థితి దారుణంగా ఉంది. ఇంకా ఎన్నాళ్ళు ఉంటుందోనని ప్రజలం టున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే చాలామంది చినిపోయే అవకాశం ఉంది. ప్రజలు చలిపట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు అంటున్నారు.





గోదావరి సిటీ

ఆంధ్రజ్యోతి 6

తూర్పుగోదావరి • సోమవారం
1 జనవరి 2018

www.andhrajyothy.com

కొత్త ఏడాది.. కోటి ఆశల

- కళకళలాడిన మార్కెట్లు
- నూతన సంవత్సరం వేడుకల్లో వీటికి విపరీత డిమాండ్..

కోటికాంతులు, కొంగొత్త వెలుగులు, మధుర జ్ఞాపకాలు, మరెన్నో మలుపులు, మరపురాని స్మృతులను నూతన సంవత్సరం ఆరంభం నుంచి లిఖించుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2017 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి కొత్త ఆశలతో 2018లోకి అడుగుపెడుతున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి వేడుకలు ఆరంభమయ్యాయి. చీకటిపడిన దగ్గర నుంచి ప్రారంభమై జిల్లాలోని మార్కెట్లలో, పలు ప్రధాన రహదారుల్లో సందడి వాతావరణం నెలకొంది. కల్చరల్ కొత్త పోకడలను అందుకొంది. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పూలు, పండ్లు, చికెన్ , బిర్యానీ, మద్యం, రంగులు వంటి వాటికి మంచి డిమాండ్ ఏర్పడింది. నాన్ విజటేరియన్ వంటకాలు రుచి చూడడానికి జనం ఆసక్తి కనబరిచారు.















● బిర్యానీ.. భలే పసంద్

బిర్యానీ.. వేడి వేడి బిర్యానీ.. గుమగుమలాడే రుచి.. మైమరిపించే సువాసన. న్యూఇయర్ వేడుకల్లో ఎక్కువగా స్వీకరించే ఆహారపదార్థం ఇది. శాఖాహారులకు విజిటేరియన్, మంసాహారులకు వివిధ రకాల రెసిపీలతో కూడిన బిర్యానీలు పెద్దఎత్తున సిద్ధం చేసి అమ్మకాలు చేశారు. రెస్టారెంట్‌లతోపాటు రోడ్డుసైడ్ బిర్యానీ సెంటర్ల వరకు జోరుగా అమ్మకాలు చేశారు. 1 ప్లస్ 1 ఆఫర్లతో ఊదరగొట్టేశారు. సామన్య, మధ్య తరగతి ప్రజలు న్యూఇయర్ రోజు బిర్యానీ కొనుగోలు ఎక్కువ చేస్తారు.


● కోకో.. కోడి బాగుంది..

నూతన సంవత్సరం పాపం కోళ్లకు పెద్ద చిక్కే తెచ్చిపెట్టింది. ఆదివారం చికెన్ షాపులన్నీ హోటళ్ల నిర్వాహకులు, మాంసప్రియులతో నిండిపోయాయి. కొన్నిచోట్ల నో స్టాకు బోర్డులు కూడా పెట్టేశారంటే కోళ్లకు ఎంత డిమాండ్ ఏర్పడిందో తెలుస్తోంది. న్యూఇయర్ తాకిడికి కోళ్లన్నీ చికెన్ బిర్యానీల్లోకి, దమ్ బిర్యానీల్లోకి, చికెన్ కబాబ్‌లు, చికెన్ -65లు వంటి రెస్పీలు, చికెన్ కర్రీలుగా మారిపోయాయి.











● హాట్ కేక్‌లు.. నోరూరించే స్వీట్లు..

నలుగురితో ఆనందాన్ని పంచుకునేటప్పుడు అందరికీ గుర్తుకువచ్చేవి స్వీట్లు. జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం సహా ఇతర ప్రాంతల్లో న్యూఇయర్ వేడుకల్లో స్వీట్లు, కేక్‌లు ముఖ్య భూమిక పోషించాయి. రకరకాల కేకులు వివిధ డిజైన్లలో బేకరీ నిర్వాహకులు తయారు చేశారు. రాజమహేంద్రవరంలో ఒక్క ఆదివారమే లక్షకు పైబడి కేక్‌లు అమ్మకాలు జరిగాయి. నగరంలో 200 రకాల స్వీట్లు మాధుర్యాన్ని పంచుతున్నాయి. నగరంలోని అన్ని స్వీట్ల దుకాణాల్లో న్యూఇయర్ సందడి కనిపించింది. వివిధ రకాల స్వీట్లు అమ్మకాలు జోరందుకున్నాయి. అదే స్థాయిలో పండ్లు పూల బోకేల అమ్మకాలు జరిగాయి.

● కుర్రకారు బైక్‌ల హల్‌చల్...

నూతన సంతవ్సరం యువతకు నూతనోత్తేజం కలిగించింది. నగరాలు, గ్రామాల్లో కూడా కొత్త సంవత్సరం వేడుకల్లో కుర్రకారు బైక్‌లదే హడావుడి. యువకులు బైక్‌లపై తిరుగుతూ కికీక్.. మని హారన్లు వాయిస్తూ హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి వరకు కేరింతలు కొడుతూ రోడ్లపై తిరుగుతూ కనిపించారు.

● బొకేలు.. గ్రీటింగ్‌లతో విషెస్..

హ్యాపీ న్యూఇయర్.. ఇలా విష్ చేయడం మామూలే.. ఓ గ్రీటింగ్, ఓ బొకే ఇవ్వడం.. స్పెషల్. అవును. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా చాలా మంది పూల బొకేలు, గ్రీటింగ్స్ కొనడానికి మక్కువ చూపారు. తమకు కావాల్సినవారికి, తమకు స్పెషల్ అనిపించేవారికి వీటి ఇవ్వడానికి కొనుగోలు చేశారు.

● ..మాకు మేమే మహారాజులం..

కొత్త ఏడాది మందుబాబులకు భలేగా కుదిరింది. అసలే మద్యం ప్రియులు ఏ సందర్భం దొరుకుతుందా.. పార్టీ చేసుకుందామా అని చూస్తుంటారు. ఇంకేముంది న్యూఇయర్ రానేవచ్చింది. వారికి సందర్భం కుదిరేసింది. 31రాత్రి మద్యం ప్రియులంతా.. మందుబాబులం మేము.. మందుబాబులం.. మందు కొడితె మాకు మేమే మహారాజులం.. అంటూ పార్టీ చేసుకున్నారు. జిల్లాలో ఏ బ్రాందీషాపు చూసినా జనంతో కళకళలాడింది.

● కలర్ ఫుల్ ఇయర్..

రంగులు జీవితంలో ఎప్పుడూ ప్రత్యేకమే. జీవితం రంగులమయం కావాలని అందరూ కోరుకుంటారు. కంటికి ఇంపుగా.. చూడ్డానికి ఆనందం కలిగించేవి ఇవే. ఇలాంటి రంగులు రంగువలుల్లో మరింత అందంగా కనిపిస్తాయి. జిల్లాలో మహిళలు ఈ రంగులు కొనుగోలుకు ఆసక్తి కనబరిచారు.

-సామర్లకోట/రాజమహేంద్రవరం సిటీ





పోర్టు సిటీ

కోటికాంతులు, కొంగొత్త వెలుగులు, మధుర జ్ఞాపకాలు, మరెన్నో మలుపులు, మరపురాని స్మృతులను నూతన సంవత్సరం ఆరంభం నుంచి లిఖించుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2017 సంవత్సరానికి గుడ్‌బై చెప్పి కొత్త ఆశలతో 2018లోకి అడుగుపెడుతున్నారు. ఆదివారం సాయంత్రం నుంచి వేడుకలు ఆరంభమయ్యాయి. చీకటిపడిన దగ్గర నుంచి ప్రారంభమై జిల్లాలోని మార్కెట్లలో, పలు ప్రధాన రహదారుల్లో సందడి వాతావరణం నెలకొంది. కల్చరల్ కొత్త పోకడలను అందుకొంది. నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పూలు, పండ్లు, చికెన్ , బిర్యానీ, మద్యం, రంగులు వంటి వాటికి మంచి డిమాండ్ ఏర్పడింది. నాన్ విజటేరియన్ వంటకాలు రుచి చూడడానికి జనం ఆసక్తి కనబరిచారు.















కోటి ఆశల కొత్త ఏడాది..

- కళకళలాడిన మార్కెట్లు
- నూతన సంవత్సరం వేడుకల్లో వీటికి విపరీత డిమాండ్..

● బిర్యానీ.. భలే పసంద్

బిర్యానీ.. వేడి వేడి బిర్యానీ.. గుమగుమలాడే రుచి.. మైమరిపించే సువాసన. న్యూఇయర్ వేడుకల్లో ఎక్కువగా స్వీకరించే ఆహారపదార్థం ఇది. శాఖాహారులకు విజిటేరియన్, మంసాహారులకు వివిధ రకాల రెసిపీలతో కూడిన బిర్యానీలు పెద్దఎత్తున సిద్ధం చేసి అమ్మకాలు చేశారు. రెస్టారెంట్‌లతోపాటు రోడ్డుసైడ్ బిర్యానీ సెంటర్ల వరకు జోరుగా అమ్మకాలు చేశారు. 1 ప్లస్ 1 ఆఫర్లతో ఊదరగొట్టేశారు. సామన్య, మధ్య తరగతి ప్రజలు న్యూఇయర్ రోజు బిర్యానీ కొనుగోలు ఎక్కువ చేస్తారు.

● కోకో.. కోడి బాగుంది..

నూతన సంవత్సరం పాపం కోళ్లకు పెద్ద చిక్కే తెచ్చిపెట్టింది. ఆదివారం చికెన్ షాపులన్నీ హోటళ్ల నిర్వాహకులు, మాంసప్రియులతో నిండిపోయాయి. కొన్నిచోట్ల నో స్టాకు బోర్డులు కూడా పెట్టేశారంటే కోళ్లకు ఎంత డిమాండ్ ఏర్పడిందో తెలుస్తోంది. న్యూఇయర్ తాకిడికి కోళ్లన్నీ చికెన్ బిర్యానీల్లోకి, దమ్ బిర్యానీల్లోకి, చికెన్ కబాబ్‌లు, చికెన్ -65లు వంటి రెస్పీలు, చికెన్ కర్రీలుగా మారిపోయాయి.











● హాట్ కేక్‌లు.. నోరూరించే స్వీట్లు..

నలుగురితో ఆనందాన్ని పంచుకునేటప్పుడు అందరికీ గుర్తుకువచ్చేవి స్వీట్లు. జిల్లాలోని కాకినాడ, రాజమహేంద్రవరం సహా ఇతర ప్రాంతల్లో న్యూఇయర్ వేడుకల్లో స్వీట్లు, కేక్‌లు ముఖ్య భూమిక పోషించాయి. రకరకాల కేకులు వివిధ డిజైన్లలో బేకరీ నిర్వాహకులు తయారు చేశారు. రాజమహేంద్రవరంలో ఒక్క ఆదివారమే లక్షకు పైబడి కేక్‌లు అమ్మకాలు జరిగాయి. నగరంలో 200 రకాల స్వీట్లు మాధుర్యాన్ని పంచుతున్నాయి. నగరంలోని అన్ని స్వీట్ల దుకాణాల్లో న్యూఇయర్ సందడి కనిపించింది. వివిధ రకాల స్వీట్లు అమ్మకాలు జోరందుకున్నాయి. అదే స్థాయిలో పండ్లు పూల బోకేల అమ్మకాలు జరిగాయి.

● కుర్రకారు బైక్‌ల హల్‌చల్...

నూతన సంతవ్సరం యువతకు నూతనోత్తేజం కలిగించింది. నగరాలు, గ్రామాల్లో కూడా కొత్త సంవత్సరం వేడుకల్లో కుర్రకారు బైక్‌లదే హడావుడి. యువకులు బైక్‌లపై తిరుగుతూ కికీక్.. మని హారన్లు వాయిస్తూ హల్‌చల్ చేశారు. అర్ధరాత్రి వరకు కేరింతలు కొడుతూ రోడ్లపై తిరుగుతూ కనిపించారు.

● బొకేలు.. గ్రీటింగ్‌లతో విషెస్..

హ్యాపీ న్యూఇయర్.. ఇలా విష్ చేయడం మామూలే.. ఓ గ్రీటింగ్, ఓ బొకే ఇవ్వడం.. స్పెషల్. అవును. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా చాలా మంది పూల బొకేలు, గ్రీటింగ్స్ కొనడానికి మక్కువ చూపారు. తమకు కావాల్సినవారికి, తమకు స్పెషల్ అనిపించేవారికి వీటి ఇవ్వడానికి కొనుగోలు చేశారు.

● ..మాకు మేమే మహారాజులం..

కొత్త ఏడాది మందుబాబులకు భలేగా కుదిరింది. అసలే మద్యం ప్రియులు ఏ సందర్భం దొరుకుతుందా.. పార్టీ చేసుకుందామా అని చూస్తుంటారు. ఇంకేముంది న్యూఇయర్ రానేవచ్చింది. వారికి సందర్భం కుదిరేసింది. 31రాత్రి మద్యం ప్రియులంతా.. మందుబాబులం మేము.. మందుబాబులం.. మందు కొడితె మాకు మేమే మహారాజులం.. అంటూ పార్టీ చేసుకున్నారు. జిల్లాలో ఏ బ్రాందీషాపు చూసినా జనంతో కళకళలాడింది.

● కలర్ ఫుల్ ఇయర్..

రంగులు జీవితంలో ఎప్పుడూ ప్రత్యేకమే. జీవితం రంగులమయం కావాలని అందరూ కోరుకుంటారు. కంటికి ఇంపుగా.. చూడ్డానికి ఆనందం కలిగించేవి ఇవే. ఇలాంటి రంగులు రంగువలుల్లో మరింత అందంగా కనిపిస్తాయి. జిల్లాలో మహిళలు ఈ రంగులు కొనుగోలుకు ఆసక్తి కనబరిచారు.

-సామర్లకోట/రాజమహేంద్రవరం సిటీ